RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973
SRAVANTHI Enterprises
OFFSET PRINTERS



We undertake Printing of Daily News Papers

హైదరాబాద్ | 02 సెప్టెంబర్ 2025 మంగళవారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:21 | సంచిక:78

## అనుమతుల పేరుతో వేధింపులు తగదు...

**జారీలో అలసత్వంపై సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం...**

**ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ అనుమతులు ఇవ్వాలని ఆదేశం**



హైదరాబాద్: బహుళ అంతస్తుల భవనాలు, ఇతర నిర్మాణాలకు సంబంధించి అనుమతుల జారీ విషయంలో జాప్యంపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. హెచ్ఎండీఏ పరిధిలో బిల్డ్ నౌ కింద పనుల అనుమతుల విషయంపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సోమవారం సాయంత్రం సమీక్షించారు. బహుళ అంతస్తుల భవనాలు, గేటెడ్ కమ్యూనిటీల నిర్మాణం, ఇతర అనుమతుల విషయంలో ఉద్దేశపూర్వకంగా కొందరు అధికారులు అలసత్వం చూపుతున్నారని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి మండిపడ్డారు. అనుమతుల జాప్యంలో ఆలస్యానికి కారకులను గుర్తించి వారిని సరెండర్ చేయాలని హెచ్ఎండీఏ కార్యదర్శి ఇలంబర్తిని సీఎం ఆదేశించారు. ముఖ్యంగా నీటి పారుదల శాఖ విభాగం అధికారులపై పలు ఆరోపణలు వస్తున్నాయని... వాటిని ఎంతమాత్రం సహించేది లేదని సీఎం హెచ్చరించారు. హెచ్ఎండీఏ పరిధిలోని చెరువులు, నాలాల, ఇతర నీటి వనరులకు సంబంధించి లైడార్ సర్వేను తక్షణమే చేపట్టాలని సీఎం ఆదేశించారు. సమగ్రమైన వివరాలున్నప్పుడు మాత్రమే ఎటువంటి వివాదాలకు తావుండదని సీఎం అన్నారు. ఈ విషయంలో జీహెచ్ఎంసీ, హైడ్రా, ఇరిగేషన్ అధికారులతో ఎప్పటికప్పుడు సమావేశాలు నిర్వహిస్తూ త్వరగా అనుమతులు మంజూరు చేయాలని సీఎం హెచ్ఎండీఏ సెక్రటరీని ఆదేశించారు. సమీక్షలో హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి.కర్ణన్, హైడ్రా కమిషనర్ రంగనాథ్ తదితరులు పాల్గొన్నారు

## కాళేశ్వరంపై సిబిఐ విచారణ తెలంగాణ ప్రయోజనాలు,తెలంగాణ అస్తిత్వంపై దాడి - బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**సిబిఐ విచారణ పేరుతో కాళేశ్వరం ప్రాజెక్టును ఎండబెట్టే కుతంత్రం**

**గోదావరి జలాలను మొత్తంగా ఆంధ్రకు తరలించుకునేందుకు**

**బాబు , మోడీలతో కలిసి రేవంత్ కుట్ర**

**కేంద్ర దర్యాప్తు సంస్థల పై కాంగ్రెస్ అగ్రనాయకత్వంది ఒక తీరు- ఆ పార్టీ సిఎంది మరొక తీరు**



రేవంత్ మీద ఈగవాలకుండా బీజేపీ ప్రభుత్వం కాపాడుతుంది. కిషన్ రెడ్డి, బండి సంజయ్ అడగ్గానే సిబిఐ విచారణకు రేవంత్ ఒప్పుకున్నాడు

కాళేశ్వరం విచారణ సాకుతో తెలంగాణ అస్తిత్వంపై చంద్రబాబు,మోడీలతో కలిసి రేవంత్ రెడ్డి భారీ కుట్ర పన్నుతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే. తారక రామారావు ఆరోపించారు. సిబిఐ విచారణ పేరుతో కేవలం కేసీఆర్, బీఆర్ఎస్ మీదనే దాడి జరగడం లేదన్న కేటీఆర్, తెలంగాణ వరప్రదాయిని కాళేశ్వరం ప్రాజెక్టును శాశ్వతంగా మూసేసి మన గోదావరి జలాలను ఆంధ్రకు తరలించే కుతంత్రాలకు ఆ ముగ్గురు తెరతీశారని విమర్శించారు. తెలంగాణ గొంతుకగా ఉన్న కేసీఆర్, బీఆర్ఎస్ లను లేకుండా చేసి తెలంగాణపై తిరిగి తమ ఆధిపత్యాన్ని నిలబెట్టుకునేందుకు ప్రయత్నిస్తున్నారని చెప్పారు. మోడీ, చంద్రబాబు ఎజెండా మేరకు బనకచర్ల ప్రాజెక్టుకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన రేవంత్ రెడ్డి, తెలంగాణ ప్రయోజనాలను పణంగా పెట్టి ఇక్కడి రైతుల నోట్లో మట్టి కొట్టారని కేటీఆర్ మండిపడ్డారు.

కాళేశ్వరం విచారణను సీబీఐకి అప్పగించడం అంటే ప్రాజెక్టును పూర్తిగా ఎండబెట్టడమే అన్న కేటీఆర్, సీబీఐ, ఈడీ, ఐటీ సంస్థలను మోదీ జేబు సంస్థలుగా విమర్శించిన రేవంత్ 48 గంటల్లోనే ఎందుకు మాట మార్చారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఓ వైపు కాంగ్రెస్ అగ్రనాయకత్వం అంతా కేంద్ర దర్యాప్తు సంస్థలను బీజేపీ దుర్వినియోగం చేస్తోందని ఆందోళన వ్యక్తం చేస్తుంటే రేవంత్ మాత్రం మోడీ ప్రాపకం కోసం వాటిని ఉపయోగించుకుంటున్నారని విమర్శించారు. రాహుల్ గాంధీకి చేదుగా అనిపించిన సిబిఐ, రేవంత్ కు మాత్రం ముద్దొస్తుందా అని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టు అంశాన్ని సిబిఐకి అప్పగించాలని కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ కోరగానే సిబిఐకి అప్ప చెప్పడం ఆ రెండు పార్టీల అక్రమ సంబంధానికి సాక్ష్యం అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధకుడిగా, బంగారు తెలంగాణ నిర్మాతగా చరిత్ర సృష్టించిన కేసీఆర్ మీద విష ప్రచారం చేయాలన్న దుర్మార్గ, రాక్షస ఆలోచనతో రేవంత్ ఉన్నాడని కేటీఆర్ విరుచుకుపడ్డారు. గతంలో ఎస్.ఎల్.బీ.సీ టన్నెల్ కుప్పకూలినప్పుడు, సుంకిశాలలో సైడ్ వాల్ కూలితే, వట్టెం పంప్ హౌజ్ కూలిపోయినా, పెద్దవాగు రెండుసార్లు కొట్టుకుపోయినా కేంద్ర ప్రభుత్వం కనీసం స్పందించలేదని కేటీఆర్ గుర్తుచేశారు. అప్పుడు రాని జాతీయ డ్యామ్ భద్రతా అథారిటీ (%చీణూూ%) , మేడిగడ్డ రెండు పిల్లర్లు కుంగితే మాత్రం ఆగమేఘాల మీద వచ్చి తలాతోకలోని రిపోర్ట్ ఇచ్చిందని విమర్శించారు.రేవంత్ రెడ్డి మీద ఈగ కూడా వాలకుండా ప్రధాని మోదీ కాపాడుతున్న సంగతిని తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారన్నారు. పద్నాలుగేళ్ల ఉద్యమంలో, పదేళ్ల ప్రగతి ప్రస్థానంలో, రెండేళ్లుగా ప్రధాన ప్రతిపక్షంగా తెలంగాణ ఏకైక గొంతుకగా నిలుస్తున్న కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీని అణచివేసే కుట్రలను తెలంగాణ సమాజం తిప్పికొడుతుందన్నారు కేటీఆర్. సీబీఐ కే కాదు, ఏ ఏజెన్సీకి కాళేశ్వరం విచారణ అప్పచెప్పినా బీఆర్ఎస్ పార్టీ భయపడదన్నారు. బీజేపీతో కలిసి కాంగ్రెస్ చేస్తున్న ఈ కుట్రలను ధైర్యంగా ఎదుర్కొంటామన్నారు. న్యాయస్థానాల పైన తమకు సంపూర్ణ నమ్మకం ఉందన్న కేటీఆర్, అక్కడ పోరాటాన్ని కొనసాగిస్తామన్నారు. బెదిరింపులు, కేసులు తమకు కొత్త కాదన్న కేటీఆర్, తెలంగాణ ప్రయోజనాల కోసం ఎన్ని పోరాటాలకైనా, ఎలాంటి త్యాగాలకైనా సిద్ధమే అని స్పష్టం చేశారు

## రెవెన్యూ, స్టాంప్స్& రిజిస్ట్రేషన్, సర్వే విభాగాలను అనుసంధానం చేసేలా ఒకే సాఫ్ట్‌వేర్

### త్వరలో 408 నక్షా గ్రామాల్లో రీసర్వే మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి




**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి** హైదరాబాద్ :- ప్రజలకు మరింత మెరుగైన పారదర్శక సేవలు అందించడానికి వీలుగా అవినాభావ సంబంధమున్న రెవెన్యూ, స్టాంప్స్ %డ% రిజిస్ట్రేషన్, సర్వే విభాగాలను అనుసంధానం చేసేలా సాఫ్ట్ వేర్‌ను రూపొందిస్తున్నామని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. రిజిస్ట్రేషన్లకు సర్వే మ్యాప్ ను జతచేయాలని భూభారతి చట్టంలో పేర్కొనడం జరిగింది. దీనిని దృష్టిలో పెట్టుకొని భూభారతి పోర్టల్ సర్వే మ్యాప్ లింక్ చేసేలా భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకొని సాఫ్ట్ వేర్‌ను అభివృద్ధి పరుస్తున్నామని తెలిపారు.

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలోని తన కార్యాలయంలో సోమవారం ఈ అంశంపై రెవెన్యూ, స్టాంప్స్ %డ% రిజిస్ట్రేషన్, సర్వే విభాగం, ఎన్ఐసి అధికారులతో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ భూ భారతి పోర్టల్‌లో ఎలాంటి సాంకేతిక సమస్యలు రాకుండా పోర్టల్ నిర్వహణ మరింత సులభతరంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఎన్ఐసి అధికారులకు సూచించారు. కొత్తగా అభివృద్ధి చేసే సాఫ్ట్‌వేర్‌లో కోర్టు కేసుల మానిటరింగ్ సిస్టమ్ ఉండేలా చూడాలన్నారు. నక్షా లేని ఐదు గ్రామాలలో రీసర్వే కొలిక్కివచ్చిన నేపథ్యంలో మిగిలిన 408 గ్రామాల్లో మరి కొద్ది రోజుల్లోనే రీసర్వేను ప్రారంభించబోతున్నామని తెలిపారు. భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్రంలో భూవివాదాల పరిష్కారానికి ఈ సర్వే మార్గదర్శకంగా ఉంటుందన్నారు. ఈ సమావేశంలో రెవెన్యూ కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్, స్టాంప్స్ & రిజిస్ట్రేషన్ ఐ.జీ. రాజీవ్ గాంధీ హనుమంతు, సిసిఎల్ఎ కార్యదర్శి మంధా మకరంద్. ఎన్.ఐ.సి. ఎస్.ఐ.ఓ ప్రసాద్, విజయ్‌మోహన్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రం నిధుల పై సీఎం ఆరా



**ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా సెప్టెంబర్1:**గత ఏడాది భారీ వర్షాలకు జరిగిన నష్టానికి కేంద్రం నుంచి నిధులు రాకపోవడం పైన ఆరా తీసిన సీఎం.భారీ వర్షాలకు జరిగిన నష్టాన్ని తక్షణమే కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లాలని అధికారులను ఆదేశించించిన ముఖ్యమంత్రి..

భారీ వర్షాల సమయం లో చెరువులకు నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు.రాష్ట్రం లో చెరువుల పరిస్థితి పైన సమగ్ర అధ్యయనం చేయాలని సూచించారు. ఇప్పటి వరకు విపత్తు నిర్వహణ నిధుల కింద చేపట్టిన పనుల వివరాలతో కలెక్టర్లు నివేదిక సమర్పించాలని ఆదేశించారు . వర్షాలు,వరదల కారణం గా జరిగిన పంట నష్టం అంచనా వేసి తక్షణమే నివేదిక పంపడంతోపాటు, గత సంవత్సరం ఏర్పాటు చేసిన ఎస్డి ఆర్ ఎఫ్ వరదల సమయంలో బాగా పనిచేసిందని, ఎన్డీ ఆర్ ఎఫ్ తో పని లేకుండా ఎస్డీఆర్ ఎఫ్ సిబ్బందిలో నైపుణ్యాలు పెంచాలని తెలిపారు. రాష్ట్రం లో వర్షాల కారణంగా 1052 చోట్ల 1023 కిలోమీటర్ల మేర కు రోడ్లు దెబ్బతిన్నాయని సీఎం దృష్టి కి అధికారులు తేగా, రోడ్ల డ్యామేజ్ పైన సమగ్ర నివేదిక తయారు చేయాలని సూచించారు.



హెచ్ఎం డీ ఏ పరిధిలో చెరువుల నోటిపై వెంటనే జరగాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

వరదలలో చనిపోయిన వారి కుటుంబాలకు 5 లక్షల రూపాయల పరిహారం అందించాలని, చనిపోయిన జంతువుల కు కూడా పరిహారం ఇవ్వాలని సూచించారు. కలెక్టర్లు క్షేత్రస్థాయిలో పర్యటించాల్సిందేనని, కింద స్థాయి అధికారులు కూడా నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. అందరు కలెక్టర్లు,ఎస్పీ లు జిల్లాలోనే ఉండి నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, మరి కొన్ని రోజులు వర్షాలు పడే అవకాశం ఉన్నందున డిజాస్టర్ మేనేజ్మెంట్ పైన సమగ్ర నివేదిక తయారు చేసి కేంద్రానికి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్సులో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నుండి కలెక్టర్ మను చౌదరి, మేడ్చల్ డిసిపి కోటిరెడ్డి, మల్కాజిగిరి డిసిపి పద్మజ, అదనపు కలెక్టర్లు రాధికగుప్తా, విజయేందర్ రెడ్డి, డిఆర్ఓ హరిప్రియ, ఆర్డిఓలు ఉపేందర్ రెడ్డి, శ్యాంప్రకాష్, వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ కమీషనర్లు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణను మత్స్య రంగంలో అగ్రగామిగా మార్చడమే ప్రభుత్వం లక్ష్యం మంత్రి వాకిటి శ్రీహరి





**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి** తెలంగాణను మత్స్య రంగంలో అగ్రగామిగా మార్చడమే ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని మత్స్య శాఖ, పశుసంవర్ధక, స్పోర్ట్స్ శాఖల మంత్రి వాకిటి శ్రీహరి పేర్కొన్నారు.

సోమవారం ప్రజాభవన్ లో తెలంగాణా ఫిషరీస్ సంస్థ ఛైర్మెన్ మెట్టు సాయి,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు తో కలిసి మంత్రి వాకిటి శ్రీహరి మొబైల్ ఫిష్ అవుట్‌లెట్‌లను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రా ష్ట్ర వ్యా ప్తం గా 46,000 చెరువులలో చేపల ఉత్పత్తిని చేపడుతున్నారు, తద్వారా గ్రామీణ వర్గాలకు స్థిరమైన ఆదాయ అవకాశాలు లభిస్తాయని, రాబోయే రోజుల్లో రాష్ట్రం చేపల ఎగుమతుల్లో ముందంజలో ఉంటుందని తెలిపారు.

దీంతో ఆర్థిక వ్యవస్థ , ఉపాధి కల్పన రెండింటికీ గణనీయంగా దోహదపడుతుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

చేపల ఉత్పత్తిని పెంచడానికి , ఆ రంగాన్ని మరింత బలోపేతం చేయడానికి కేంద్రీకృత ప్రణాళికతో ప్రభుత్వం ఈ ఏడాది మత్స్య శాఖకు రూ. 122 కోట్లు మంజూరు చేసిందని మంత్రి తెలియజేశారు. సంక్షేమ కార్యక్రమాల ద్వారా కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా మారడానికి సాధికారత కల్పించాలనే దార్శనికతకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన తెలిపారు. SERP ద్వారా పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక జరుగుతుందని మంత్రి తెలిపారు

# ప్రజాబలం

02 సెప్టెంబర్ 2025 మంగళవారం


## గాడి తప్పుతున్న భావితరం

వారం రోజుల క్రితం జరిగిన కూకట్‌పల్లి మైనర్ బాలిక సహస్ర హత్య కేసు దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. పోలీసుల విచారణలో ఈ హత్య కేసుకు సంబంధించిన కొన్ని నివ్వెరపోయే నిజాలు వెలుగులోకి వచ్చాయి. 14 ఏళ్ల బాలుడు క్రికెట్ బ్యాట్ కోసం సహస్రను హత్య చేసినట్లు పోలీసులు నిర్ధారించారు. పదవ తరగతి కూడా పూర్తికాని 14 ఏళ్ల బాలుడు 11 ఏళ్ళ అమ్మాయిని అతి కిరాతకంగా హత్య చేయడం ఏంటి? ఇంతటి దారుణానికి ఒడిగట్టడానికి గల కారణాలేంటనే ప్రశ్నలు అందరి మదిలో తలెత్తుతున్నాయి. అంత చిన్న వయసులో హత్య చేయాలనే ఆలోచన ఎలా వచ్చింది? అంత ధైర్యం ఎలా వచ్చింది? ఈ ప్రశ్నలకు అనేక కారణాలు ఉన్నాయి. అందులో మొదటగా యూట్యూబ్‌లో క్రైమ్ సంబంధిత వీడియోలు పిల్లలకు కూడా సులభంగా అందుబాటులో ఉండడం, ఇంటర్నెట్ వాడకం విషయంలో పిల్లలపై తల్లిదండ్రుల పర్యవేక్షణ లేకపోవడం వలన పిల్లలు అతిగా మొబైల్ వినియోగించడంతో వారు ఇలాంటి హింసాత్మక విషయాలపట్ల ఆకర్షితులై అమానుషమైన సంఘటనలకు పాల్పడేందుకు దారితీస్తున్నాయి.బాలుడు క్రికెట్ బ్యాట్ దొంగతనం కోసం పక్కా ప్రణాళికతో అవసరమైతే హత్య చేయడానికైనా వెనకాడకూడదన్న ఉద్దేశంతో ముందుగానే తన ప్రణాళికను స్క్రిప్ట్ రూపంలో రాసుకుని దొంగతనానికి పాల్పడిన సంఘటన ప్రతి ఒక్కరికీ ఆశ్చర్యం కలిగించేలా చేసింది. 14 ఏళ్ళ బాలుడికి స్క్రిప్ట్ రాసుకుని దొంగతనం చేయాలనే ఆలోచన ఎక్కడి నుండి వచ్చింది అంటే ఇది క్రైమ్ సంబంధిత వీడియోల ప్రభావమే అని చెప్పాలి. అంతే తప్ప ఏ తల్లిదండ్రులు ఇలాంటి దారుణాలు చేయమని తమ పిల్లలకు చెప్పరు. మరి క్రైమ్ సంబంధించిన వీడియోలు యూట్యూబ్ లో లభ్యమవుతున్నాయంటే తప్పు ఎవరిది అనే విషయంపై కూడా చర్చించాల్సిన అవసరం ఉంది. పోలీసులు నిర్ధారించిన తర్వాత ఈ విషయంపై అన్ని న్యూస్ చానల్స్ జరిగిన సంఘటన గురించి సవివరంగా చెప్తున్నారు. కానీ నిందితుడి పేరు, ఫోటో, ఎలాంటి ఆధారాలు చూపించడం లేదు. దానికి వారు చెప్పే సమాధానం చట్టం ప్రకారం మైనర్ నిందితుడి వివరాలు, ఫోటో వెల్లడించకూడదని. చట్టం ప్రకారం నిందితుడిని చూపించకూడదన్న విషయం నికార్సయిన నిజం అయినప్పటికీ, మైనర్ నిందితుడు హత్య చేసిన సంఘటన సవివరంగా న్యూస్ చానెల్స్‌లో వెల్లడించడం కూడా ప్రమాదమే. వారు చెప్పిన ప్రతి విషయాన్నీ మరో పిల్లాడు చూసి నేర్చుకునే అవకాశం ఉంది. కాబట్టి ఇలాంటి నేరాలు సోషల్ మీడియాలో, యూట్యూబ్‌లో, న్యూస్ ఛానెల్స్‌లో కట్టడి చేయడానికి తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. హత్య చేసిన బాలుడిని శిక్షించడం సరైనదే. కానీ ఆ బాలుడు హత్య చేయడానికి ప్రధాన కారణం క్రైమ్ వీడియోస్ అన్న విషయాన్ని విస్మరించకూడదు.

ఈ సంఘటనకు కారణమైన ఆ క్రైమ్ వీడియోస్ వెబ్‌సైట్ దారుడిని కూడా న్యాయస్థానం శిక్షిస్తుందా అనే ప్రశ్నకు సమాధానం కోసం వేచిచూడాల్సిందే. ఏమీ తెలియని పిల్లాడికి ఆ వెబ్‌సైట్ ద్వారా హత్య చేయాలనే ఆలోచన రావడం, అందువల్ల అతని జీవితంతో పాటు సహస్ర లాంటి వారెందరి జీవితాలు నాశనం అవుతున్నాయి. ఇలాంటి సంఘటనలు రాబోవు కాలంలో పునరావృతం కాకుండా ఉండాలంటే సోషల్ మీడియా, న్యూస్ ఛానెల్స్‌ను కట్టడి చేయాల్సిన అవసరం ఉంది. అంతేకాకుండా ఒకప్పుడు గంజాయి, మాదక ద్రవ్యాలు సినిమా రంగం వరకే వ్యాపించింది. కానీ నేడు అది పాఠశాలల వరకు విస్తరించింది. వాటికి అలవాటు పడుతున్న పిల్లలు దారుణంగా ప్రవర్తిస్తూ హింసాత్మక చర్యలకు పాల్పడుతున్నారు. మరికొందరు తల్లిదండ్రులు చిన్న వయసులోనే తమ బిడ్డలకు కార్లు, బైకులు అప్పగిస్తున్నారు. గంజాయి మత్తుకు బానిసలై బైక్‌లపై విచ్చలవిడిగా తిరుగుతూ వారు ఎదుటివారి ఉసురు తీస్తున్నారు. కొంతమంది పిల్లలు జులాయిగా తిరుగుతూ మహిళలను వేధిస్తున్నారు. గంజాయి, మాదక ద్రవ్యాలు పాఠశాలలకు వ్యాప్తి చెందకుండా కట్టడి చేయాల్సిన అవసరం ఉంది.గతంలో క్రైమ్‌కి సంబంధించిన సినిమాలు కట్టడి చేయాలని విమర్శలు వెల్లువెత్తాయి. కానీ అందుకు సెన్సార్ బోర్డు చర్యలను సమర్థించుకుంటూ మానవ సమాజంలో నేరాలపై అవగాహన తీసుకురావడానికి మాత్రమే ఇలాంటి చిత్రాలు తయారు చేస్తున్నామని సమాధానమిచ్చారు. అంతేకాకుండా మంచి సినిమాలతోపాటు, క్రైమ్ సంబంధిత సినిమాలు కూడా చేస్తుంటే మరి మంచి సినిమాల ద్వారా ఎందుకు ప్రభావితం కావడం లేదన్న విషయాన్ని కూడా వారు ప్రస్తావించారు. ఏదిఏమైనా క్రైమ్ సంబంధిత వీడియోలు కట్టడి చేయడం ద్వారానే ఇలాంటి దుశ్చర్యల కట్టడి సాధ్యమనేది ముమ్మాటికీ నిజం. మొబైల్ ఫోన్ ఇప్పటి పిల్లల జీవితంలో భాగం అయిపోయింది. పెద్దలకు మాత్రమే కాకుండా పిల్లలు కూడా మొబైల్ ఫోన్‌కి వ్యసనపరులుగా మారుతున్నారు. ప్రస్తుతం భార్యాభర్తలిద్దరూ పని చేయనిదే ఇల్లు గడవని పరిస్థితి. ఈ హడావుడి బతుకుల్లో పిల్లలు ఏం చేస్తున్నారో పట్టించుకునే తీరిక, ఓపిక తల్లిదండ్రులకు ఉండట్లేదు.మరికొందరి తల్లిదండ్రులు తమ పిల్లలకు స్మార్ట్‌ఫోన్లు మొదలు అడిగిందల్లా కొనిచ్చి అతి గారాబం చేస్తున్నారు. స్కూల్‌లో టీచర్ కొడుతుందన్న భయం లేకపోవడం ముఖ్యకారణం. ఒకప్పుడు పిల్లలపై తల్లిదండ్రుల పర్యవేక్షణతోపాటు టీచర్ల పర్యవేక్షణ ఉండేది. కానీ ఇప్పుడు టీచర్స్ కొట్టాలంటేనే భయపడుతున్నారు. తల్లిదండ్రులు ఏమంటారో అని. అలాంటి చిన్నారులు సామాజిక మాధ్యమాలు, ఆన్‌లైన్ గేములు, ఒటిటిల్లో హింసాత్మక చిత్రాలకు అలవాటు పడుతూ తీవ్ర మానసిక, శారీరక సమస్యలకు గురవుతున్నారు.

కొందరు దారుణ నేరాలకు పాల్పడుతూ జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. క్రికెట్ బ్యాట్‌ను దొంగిలించడానికెళ్లి బాలికను దారుణంగా హత్య చేసిన వార్త విన్న వారందరినీ దిగ్భ్రాంతికి గురిచేసింది. దొంగతనం ఎలా చేయాలనే దానిపై నెట్‌లో వెతికిన ఆ కుర్రాడు ఇంట్లోకి వెళ్లాలి, గ్యాస్ లీక్ చేయాలి%ొ% అంటూ కాగితంపై రాసి పెట్టుకున్న పథకం ఒక క్రైమ్ సినిమాను తలపిస్తోంది. గత సంవత్సరం నంద్యాల జిల్లాలో తొమ్మిదేళ్ల బాలికపై ముగ్గురు అబ్బాయిలు అత్యాచారం చేసి, ఆపై ఆమెను హత్య చేశారు. ఇంటర్నెట్‌లో అశ్లీల వీడియోలు చూసే ఉత్సాహంలో తాము ఈ నేరానికి పాల్పడ్డామని వారు చెప్పారు. ఆడుతూ పాడుతూ చదువుకోవాల్సిన పిల్లల్లో దుష్ట ప్రవృత్తి ప్రబలంగా ఉందనేది అక్షర సత్యం. కానీ ఆ పాపం ఎవరిది తల్లిదండ్రులదే కదా? పిల్లలపై పర్యవేక్షణ లేకపోవడమే కదా దీనికంతటికి కారణం. రేపటి పౌరులుగా ఎదగాల్సిన పిల్లల జీవితాలు ఎందుకు ప్రశ్నార్థకంగా మారుతున్నాయి? దేశం సరైన మార్గంలో నడవాలంటే, అది చదువుకున్న పిల్లలతోనే సాధ్యమవుతుంది. మరి పిల్లలే తప్పుడు మార్గంలో నడుస్తుంటే దేశ భవిష్యత్తు ఏం కావాలి?. ఎన్‌సిఆర్‌బి లెక్కల ప్రకారం 2016 లో దేశవ్యాప్తంగా ఆయా నేరాల్లో పట్టుబడిన మైనర్లు 32.5% మంది ఉండగా, 2022 నాటికి పట్టుబడిన మైనర్ల సంఖ్య దాదాపు యాభై శాతానికి పెరిగింది. ఒక్క ఢిల్లీలోనే హత్యలతో ప్రమేయమున్న మైనర్ల సంఖ్య 2014– 24 మధ్య 8. 7% నుంచి 26. 78 శాతానికి పెరిగిందంటే రాబోవురోజుల్లో దేశభవిష్యత్తు ఎలా ఉంటుందో అని ఆందోళన చెందాల్సిన పరిస్థితి. పైన చెప్పబడిన అంశాలపై విస్తృత చర్చ జరిగితేనే మార్పు కొంతమేరకు సాధ్యం అనే విషయాన్ని పాలకులు, తల్లిదండ్రులు, సభ్యసమాజం గమనించి అందుకు అవసరమైన చర్యలు చేపట్టేందుకు ఉపక్రమించాలి.

## కూడళ్ల అభివృద్ధి,సుందీరకరణ పనులను ప్రారంభించిన జీహెచ్ఎంసీ మేయర్ విజయలక్ష్మి






**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి**హైదరాబాద్, సెప్టెంబర్ 1, 2025: నగర సుందరీకరణలో భాగంగాఖైరతాబాద్ జోన్‌లో కూడళ్ల అభివృద్ధి పనులను జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి జోనల్ కమిషనర్ అనురాగ్ జయంతి, కార్పొరేటర్ సురేఖలతో కలిసి సోమవారం సాయంత్రం ప్రారంభించారు.

మొదట అబిడ్స్ GPO జంక్షన్‌లో ?49 లక్షలతో చేపట్టిన సివిల్ మరమ్మతులు, గోడలపై థీమ్ పెయింటింగ్, రంగుల పనులు మేయర్ ప్రారంభించారు.

ఈ ప్రాజెక్టు ద్వారా ట్రాఫిక్ నిర్వహణ మెరుగుపడటంతో పాటు ప్రాంతం సుందరంగా మారనుంది.

ఆ వెంటనే గన్ పార్క్ జంక్షన్ వద్ద డిజిటల్ వాటర్ ఫౌంటెన్‌ను మేయర్ ప్రారంభించారు. చారిత్రక ప్రాధాన్యత కలిగిన ఈ ప్రాంతానికి ఆధునికతను జోడిస్తూ, పౌరులకు ఆకర్షణీయమైన దృశ్యానుభూతిని అందించేందుకు ఈ ఫౌంటెన్ ఏర్పాటు చేశారు.

BRK భవన్ సమీపంలోని గన్ ఫౌండ్రీ ఐలాండ్‌ను ?50 లక్షల వ్యయంతో ల్యాండ్‌స్కేపింగ్, సివిల్ పనులతో అభివృద్ధి చేశారు. వీటిని మేయర్ ప్రారంభించారు. దీని వల్ల పచ్చదనం పెరిగి, పాదచారులకు సౌకర్యవంతమైన వాతావరణం ఏర్పడనుంది.

చివరగా మేయర్

KBR పార్క్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన అర్బన్ వాటర్‌ఫాల్‌ను ప్రారంభించారు. పర్యావరణ అనుకూలంగా, పౌరుల వినోదాన్ని పెంచేలా ఈ ఫీచర్‌ను జీహెచ్ఎంసీ రూపొందించింది.


ఈ సందర్భంగా మేయర్ గద్వాల విజయలక్ష్మి మాట్లాడుతూ, "హైదరాబాద్ నగరాన్ని పౌర అనుకూల, పర్యావరణ స్నేహపూర్వకంగా తీర్చిదిద్దేందుకు జీహెచ్ఎంసీ కృషి చేస్తుందన్నారు.

ఈ ప్రాజెక్టులు నగర సౌందర్యాన్ని పెంచడమే కాక, ప్రజల జీవన నాణ్యతను మెరుగుపరచడంలో కీలకంగా ఉంటాయనీ ఆమె పేర్కొన్నారు.

## నగరంలో యుద్ధ ప్రాతిపదికన రోడ్ సేఫ్టీ డ్రైవ్

### డ్రైవ్ లో భాగంగా నేటి వరకూ 10,962 గుంతలను పూడ్చివేత

### ఎప్పటికప్పుడు మానిటర్ చేస్తున్న కమిషనర్ ఆర్ వి కర్ణన్





**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి**హైదరాబాద్, సెప్టెంబర్ 01: గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో రోడ్డు భద్రత చర్యలలో భాగంగా గుంతల పూడ్చివేత పనులు, క్యాచ్ పిట్ రిపేర్‌లు, కవర్ రీప్లేస్‌మెంట్‌లు, సెంట్రల్ మీడియన్ మరమ్మతులు నిరంతరంగా కొనసాగుతున్నాయి.

సోమవారం కృష్ణా నగర్, నాంపల్లి బంజారాహిల్స్, ఎర్రమంజిల్, జూబ్లీహిల్స్, మచ్చ బొల్లారం, లకిడికపూల్, జవహర్నగర లలో డ్రైవ్ చేపట్టారు. కొత్త సీసీ రోడ్ల నిర్మాణం తో పాటు గుంతల పూడ్చివేత క్యాచ్ పిట్ లకు రిపేర్ చేశారు.

సెప్టెంబర్ 1 నాటికీ నగరంలో మొత్తం 13,616 గుంతలు గుర్తించడం జరిగింది. వాటిలో 10,962 గుంతలకు మరమ్మతులు చేయడం జరిగింది. నిన్నటి వరకు 10,854 గుంతలను పూడ్చివేయగా, ఇవాళ ఒక్కరోజే 108 గుంతలకు మరమ్మతులు చేయడం జరిగింది. ఇప్పటి వరకు 544 క్యాచ్ పిట్స్ రిపేర్‌లు, 311 కవర్ రీప్లేస్‌మెంట్‌లు, 12 సెంట్రల్ మీడియన్ మరమ్మతులు పూర్తి అయ్యాయి.

జోన్ల వారీగా వివరాలు:

ఎల్.బి.నగర్ జోన్‌లో 2,934 గుంతలు గుర్తించగా, 2,455 గుంతలకు మరమ్మతులు చేయడం జరిగింది.

చార్మినార్ జోన్‌లో 2,289 గుంతలు గుర్తించగా, 1,890 గుంతలను పూడ్చడం జరిగింది.

ఖైరతాబాద్ జోన్‌లో 1,802 గుంతలు గుర్తించగా, 1,424 గుంతలను పూడ్చడం జరిగింది.

శేరిలింగంపల్లి జోన్‌లో 1,938 గుంతలు గుర్తించగా, 1,302 గుంతలకు మరమ్మతులు చేయడం జరిగింది.

కూకట్‌పల్లి జోన్‌లో 1,972 గుంతలు గుర్తించగా, 1,737 గుంతలకు మరమ్మతులు చేయడం జరిగింది.సికింద్రాబాద్ జోన్‌లో 2,681 గుంతలను గుర్తించగా, 2,154 గుంతలను పూడ్చడం జరిగింది. జీహెచ్ఎంసీ అధికారులు ప్రజలకు ఇబ్బందులు లేకుండా రోడ్డు మరమ్మత్తు పనులు వేగంగా పూర్తిచేయాలని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్ ఆదేశించారు.

## జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో రూ.4.60 కోట్లతో సీసీ రోడ్లు, మౌలిక సదుపాయాలు

### శంకుస్థాపన చేసిన మంత్రి గడ్డం వివేక్, జిహెచ్ఎంసి మేయర్ గద్వాల విజయలక్ష్మి

### నగరంలో ప్రతి వాడా, బస్తీ సర్వతోముఖాభివృద్ధికి ప్రభుత్వం





**హైదరాబాద్, సెప్టెంబర్ 01, 2025:**జూబ్లీహిల్స్ నియోజకవర్గం రహమత్ నగర్ డివిజన్‌లో రూ.4.60 కోట్ల వ్యయంతో చేపట్టబోయే సీసీ రోడ్లు, మౌలిక సదుపాయాల పనులకు సోమవారం మంత్రి గడ్డం వివేక్ , జిహెచ్ఎంసి మేయర్ గద్వాల్ విజయలక్ష్మి , రాజ్యసభ ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ లు శంకుస్థాపన చేశారు.ప్రజలకు హామీ ఇస్తూ, ప్రతి వాడా, బస్తీ అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుందని ఈ సందర్భంగా మంత్రి , మేయర్ పేర్కొన్నారు.కార్యక్రమంలో కార్పొరేషన్ చైర్మన్ లు మల్ రెడ్డి రాంరెడ్డి , పటేల్ రమేష్ రెడ్డి , అజారుద్దీన్ , నవీన్ యాదవ్, భవాని శంకర్ , పెద్ద ఎత్తున నాయకులు పాల్గొన్నారు.

పెండింగ్ పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి:మేయర్ గద్వాల విజయలక్ష్మిఅనంతరం మేయర్ గద్వాల్ విజయలక్ష్మి క్యాంప్ కార్యాలయం లో జిహెచ్ఎంసి, వాటర్ వర్క్స్, ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ అధికారులతో బంజారాహిల్స్ డివిజన్ లో పెండింగ్ వర్క్స్ పైన సమీక్ష నిర్వహించారు.

బంజారాహిల్స్ డివిజన్ లో పెండింగ్‌పనులన్నింటినీ త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో కి తీసుకొని రావాలి అని మేయర్ అధికారులను ఆదేశించారు.

# త్రిశూల వ్యూహంలో పవన్



విజయవాడ, సెప్టెంబర్ 1, జనసేన ఫ్యూచర్ రాజకీయాల గురించి తన అంతరంగాన్ని బయటపెట్టారు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్. అందుకు టైమ్ ఫిక్స్ చేసుకున్నారు. కేవలం తనకు దశాబ్దంపాటు సమయం ఇవ్వాలని పార్టీ కార్యకర్తలను ఆయన కోరారు.ఇంతకీ పవన్ అసలు టార్గెట్ వైసీపీ అని అంటున్నారు. ఇందుకు కారణాలు లేకపోలేదు. చీటికి మాటికీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పార్టీ కార్యకర్తలను ఒక్కటే కోరుతున్నారు. దశాబ్దంపాటు కూటమి బంధం బలంగా ఉంటుందని చెబుతున్నారు. దశాబ్ద కాలం తనకు సమయం ఇవ్వాలని, మిమ్మల్ని నాయకులుగా, దేశ నిర్మాణంలో కీలక వ్యక్తులుగా తీర్చిదిద్దే బాధ్యత తనది అని చెప్పుకొచ్చారు. ఈలోగా ఏపీలో అభివృద్ధి ఒక లెవల్‌కి వస్తుందన్నది కొందరు నేతల మాట. పార్టీ కూడా బలంగా తయారు అవుతుందని, అప్పుడు సొంతంగా పోటీ చేయాలన్నది జనసేనాని ఆలోచనగా చెబుతున్నారు. ఈ దశాబ్దం పాటు రాజకీయాలు ఏవిధంగా ఉంటాయన్నది కూడా వివరించారు. దసరా తర్వాత 'త్రిశూల్' కార్యక్రమం మొదలుపెడుతున్నట్లు మనసులోని మాట బయటపెట్టారు పవన్ కళ్యాణ్. ప్రతి క్రియాశీలక సభ్యుడికి గుర్తింపు, నాయకత్వం, భద్రతే ప్రధాన అంశాలుగా ఆ కార్యక్రమం ఉండబోతుందని వెల్లడించారు. మెంబర్‌షిప్ టు లీడర్‌షిప్ దిశగా అడుగులు వేస్తున్నారు. గ్రామం మొదలు నియోజకవర్గం, పార్లమెంటు, జిల్లా, రాష్ట్ర స్థాయి బలమైన శక్తిగా పార్టీని ఎదిగించాలన్నది జనసేన ఆలోచన. బాధ్యతలు మోయడంలో కుటుంబాన్ని విస్మరించానని, సినిమాలపై సరిగా దృష్టి పెట్టలేదన్నారు పవన్ కల్యాణ్. అన్నీ వదిలేశానేమో కానీ జన సైనికులు, వీర మహిళలపై సంపూర్ణ దృష్టి పెట్టానన్నారు. దాని ఫలితం దేశంలో ఘనమైన విషయం సాధించామన్నారు. 100 శాతం విజయం సాధించడమంటే ఆశామాషీ కాదన్నారు. నాయకులు కావాలనే ఆశయం ఉన్న ప్రతి ఒక్కరికీ దిశానిర్దేశం చేస్తానన్నారు. దేశ నిర్మాణం కోసం, బలోపేతం కోసం కలిసి అడుగులు వేద్దామన్నారు. అన్నట్లు జనసేన సభకు జాతీయ పార్టీ లుక్ వచ్చింది. పార్టీ కార్యక్రమం కోసం జనసేన కార్యకర్తలు ఇతర రాష్ట్రాల నుంచి కూడా భారీగా తరలి వచ్చారు. ఒడిషా, కర్ణాటక, తమిళనాడు, తెలంగాణల నుంచి పెద్ద ఎత్తున కార్యకర్తలు హాజరయ్యారు. వారిలో కర్ణాటక కార్యకర్తలు ఆ రాష్ట్ర జెండాను తీసుకొచ్చారు. జనసేన జెండాలతో కలిపి ఆ జెండాను ప్రదర్శించారు. దీంతో పవన్ కల్యాణ్ ఆ జెండాతో పాటు కండువాలను తెప్పించుకుని మెడలో వేసుకుని జెండాను ఊపారు. దీంతో సభ జరుగుతున్న ప్రాంతం ఒక్కసారిగా మార్మోగిపోయింది. మనం బలహీనపడితే ఏపీలో మళ్లీ అరాచక పాలన వస్తుందని చెప్పకనే చెప్పారు. అందువల్లే కూటమి దశాబ్దంపాటు సాగాలన్నారు. అందుకే 15 ఏళ్ల పాటు రాజకీయ స్థిరత్వం అవసరమని నొక్కి వక్కానించారు. భాగస్వామ్య పక్షాలతో సమస్యలు తలెత్తితే సామరస్యంగా పరిష్కరించుకోవాలన్నారు. గడచిన ఐదేళ్లు తమ పార్టీ ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నా ఏనాడూ కేంద్రం సహాయం కోరలేదన్న విషయాన్ని గుర్తు చేశారు. దసరా తర్వాత త్రిశూల్ కార్యక్రమం: పవన్ కళ్యాణ్. ప్రతి క్రియాశీలక సభ్యుడికి గుర్తింపు, నాయకత్వం, భద్రతే ప్రధాన అంశాలుగా త్రిశూల్ కార్యక్రమం. నాయకులు కావాలనే ఆశయం ఉన్న ప్రతి ఒక్కరికీ దిశానిర్దేశం చేస్తాను. ?

# తాడిపత్రికి పెద్దిరెడ్డి

అనంతపురం, సెప్టెంబర్ 1, తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి మరోసారి నియోజకవర్గంలోకి అడుగు పెట్టాలని ప్రయత్నిస్తున్నారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు తనను తాడిపత్రి నియోజకవర్గంలోకి అడుగు పెట్టేందుకు పోలీసులు అనుమతించాలని కోరుతున్నారు. ఇప్పటి వరకూ తాను తాడిపత్రికి వెళ్లితీరతానని మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి చెబుతున్నారు. ఆయన హైకోర్టుకు వెళ్లారు. అక్కడ సింగిల్ బెంచ్ తాడిపత్రికి వెళ్లేందుకు అనుమతించినా తర్వాత డివిజన్ బెంచ్ కు పోలీసులు వెళ్లారు. పెద్దారెడ్డి తాడిపత్రికి వెళితే శాంతి భద్రతల సమస్య తలెత్తే అవకాశముందని చెప్పడంతో డివిజన్ బెంచ్ పెద్దారెడ్డి తాడిపత్రికి వెళ్లేందుకు అనుమతిని నిరాకరించింది. గతంలో ఇచ్చిన సింగిల్ బెంచ్ ఉత్తర్వులపై స్టే విధించింది. తాడిపత్రిలో టీడీపీ, వైసీపీ పార్టీల మధ్య ఒక విధంగా ఘర్షణ వాతావరణం నెలకొంది. తాడిపత్రి నియోజకవర్గంలోకి వెళ్లేందుకు తనను అనుమతించకపోవడంపై పెద్దారెడ్డి అనేక ప్రయత్నాలు చేస్తున్నారు. అధికారంలో ఉండి పోలీసులను అడ్డం పెట్టుకుని తనకు అడ్డుకుంటున్నారని పెద్దారెడ్డి ఆరోపిస్తున్నారు. గత ఎన్నికల్ల తనకు కూడా తాడిపత్రి ప్రజలు ఓట్లు వేశారన్న విషయాన్ని ఆయన గుర్తు చేస్తున్నారు. తాను తన సొంత ఇంటికి వెళ్లేందుకు అనుమతిని కూడా ఇవ్వకుండా పోలీసులతో కుమ్మక్కై ఈ ప్రభుత్వం నియంతలా వ్యవహరిస్తుందన్న ఆరోపణలను ఆయన నేరుగా చేస్తున్నారు. ఈ సమయంలో పెద్దారెడ్డి సుప్రీంకోర్టు ఉత్తర్వులతో రెండు, మూడు రోజుల్లో తాడిపత్రికి వెళ్లేందుకు సిద్ధమవుతున్నారు అయితే తాడిపత్రి మున్సిపల్ ఛైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి మాత్రం పెద్దారెడ్డి తాడిపత్రికి వస్తే ఆయన బాధితులే అడ్డుకుంటారని హాట్ కామెంట్స్ చేస్తున్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో కేతిరెడ్డి పెద్దారెడ్డి అనేక అరాచకాలు, అక్రమాలు చేశాడని, గత ప్రభుత్వంలో కేతిరెడ్డి పెద్దారెడ్డి కోమటికుంట్లలో 180 ఎకరాలు ఆక్రమించుకున్నాడని, తాడిపత్రి అంటే తమకు ఒక దేవాలయం, తాడిపత్రి ప్రజలు తమకు దేవుళ్ళని అంటున్నారు. తాడిపత్రికి మంచి చేశాం కాబట్టే 40 ఏళ్లుగా ప్రజలు తమ కుటుంబాన్ని ఆశీర్వదిస్తున్నారని, గత ప్రభుత్వంలో చేసిన అరాచకాలపై మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ప్రజలకు సమాధానం చెప్పాలని జేసీ ప్రభాకర్ రెడ్డి ఆరోపిస్తున్నారు. మొత్తం మీద మరోసారి తాడిపత్రి టెన్షన్ పోలీసులకు ఇబ్బందికరంగా మారనుంది.

# వాహనదారులకు ఆర్టీఏ మెసేజ్ లు

విజయవాడ, సెప్టెంబర్ 1, "ఏపీలోని వాహనదారులకు ముఖ్యమైన గమనిక.. మీకు డ్రైవింగ్ లైసెన్స్ , వాహనానికి సంబంధించిన రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ (ఆర్‌సీ) ఉందా.. అయితే వెంటనే అందులోని మొబైల్ నంబర్లను అప్‌డేట్ చేసుకోండి. ఆధార్ ధ్రువీకరణ ద్వారా సెల్ ఫోన్ నంబర్లను అప్‌డేట్ చేసుకోండి.." అంటూ ఏపీ రవాణా శాఖ నుంచి వాహనదారులకు మెసేజులు వస్తున్నాయి. ఆన్‌లైన్‌లో ఎవరికి వారే వ్యక్తిగతంగా ఈ పని చేసుకోవచ్చని.. ఇందుకోసం జూజీతీతిలజీష్ట్రజీని.ఐనీల.తిని పోర్టల్‌ను సందర్శించాలని రవాణాశాఖ సంక్షిప్త సందేశాలు పంపిస్తోంది. ఆ పోర్టల్‌లో ఆర్‌సీ, లైసెన్సు వివరాలను మొబైల్ నంబరుతో అప్‌డేట్ చేసుకోవాలని సూచిస్తోంది.ఇదంతా ఎందుకంటే కేంద్ర ప్రభుత్వం పరివాహన్ సేవ అనే పోర్టల్ అందుబాటులోకి తెచ్చిన సంగతి తెలిసిందే. అన్ని రాష్ట్రాల రవాణాశాఖ సేవలను ఇందులోకి మారుస్తున్నారు. అయితే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించి రవాణా శాఖ సేవలు ఈ ప్రగతి.ఓఆర్‌జీలో ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఇందులోని వివరాలను కూడా పరివాహన్‌లోకి మార్చారు. అయితే కొన్ని డ్రైవింగ్ లైసెన్సులు, రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ల వివరాలు అప్‌డేట్ కాలేదు. ఈ నేపథ్యంలో ఇలాంటి వాటిని వాహనదారులు సొంతంగా ఆధార్ ధ్రువీకరణ ద్వారా అప్‌డేట్ చేసుకోవాలని రవాణా శాఖ సూచిస్తోంది.మొబైల్ నంబర్లను అప్‌డేట్ చేసుకోవాలనుకుంటే వాహనదారులు ముందుగా పరివాహనసేవాస్ అనే పోర్టల్‌లోకి వెళ్లాలి. ఆ తర్వాత పరివాహన్ పేజీలోకి వెళ్లాలి. ఆ పేజీలో పలు రకాల సేవలు ఉంటాయి. అందులో ఏదో ఒక సేవ పైన క్లిక్ చేయగానే అప్‌డేట్ యువర్ మొబైల్ నంబర్ అంటూ స్క్రీన్ మీద వస్తుంది. ఇందులో వాహన్, సారథి అంటూ క్యూఆర్ కోడ్లు, వెబ్‌సైట్ లింకులు దర్శనమిస్తాయి.

మొబైల్‌లో అప్‌డేట్ చేసుకునే వారు.. ఖీఖీ కోడ్ స్కాన్ చేసి అప్ డేట్ చేసుకోవచ్చు. కంప్యూటర్లు, ల్యాప్‌టాప్ ద్వారా అయితే లింక్‌లను క్లిక్ చేసి అప్‌డేట్ చేసుకోవాల్సి ఉంటుంది. ఇక వాహన్, సారథి రెండింటిలోనూ వివరాలు ఇవ్వాల్సి ఉంటుంది.వాహన్‌లో అయితే.. వాహనాల ఆర్సీలను మొబైల్ నంబర్‌తో లింక్ చేసుకోవాల్సి ఉంటుంది. రిజిస్ట్రేషన్, ఛాసిస్, ఇంజిన్ నంబర్ల వివరాలను నింపి.. ఆర్‌సీలోని వివరాలను నమోదు చేయాల్సి ఉంటుంది. ఆ తర్వాత క్యాప్చా నమోదు చేసి.. వ్యాలిడేట్ మీద క్లిక్ చేయాల్సి ఉంటుంది.

అనంతరం ఆధార్ కార్డు నంబరు, ఆధార్ కార్డులో ఉన్నట్టుగానే పేరు నమోజు చేయాలి. మొబైల్ నంబరు నమోదు చేసి వెరిఫై మీద క్లిక్ చేయాలి. దీంతో మొబైల్ నంబరు.. ఆర్‌సీకి లింక్ అవుతుంది. అప్పటికే మొబైల్ నంబర్ లింక్ చేసినవారు మళ్లీ చేయాల్సిన అవసరం లేదు.మరోవైపు సారథిలో అయితే డ్రైవింగ్ లైసెన్సులను మొబైల్ నంబర్‌తో అప్‌డేట్ చేసుకోవాలి. డ్రైవింగ్ లైసెన్సు నంబరు, పుట్టినరోజు, ఇతరత్రా వివరాలు నమోదు చేయాలి.

ఆ తర్వాత క్యాప్చా నమోదు చేసి.. ఆధార్ కార్డు వివరాలు ఎంటర్ చేస్తే.. ఓటీపీ వస్తుంది. ఈ ఓటీపీని నమోదు చేసి సబ్మిట్ బటన్ నొక్కితే.. డ్రైవింగ్ లైసెన్సు వివరాలు మొబైల్ నంబర్‌తో లింక్ అవుతాయి. ఇలా చేస్తే భవిష్యత్తులో డ్రైవింగ్ లైసెన్స్ రెన్యువల్, రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ బదిలీ సులువుగా ఉంటుందని అధికారులు చెప్తున్నారు

## జిరాక్స్ కాపీలడిగారు..చెత్తలో పడేసారు

డోర్నకల్ మహబూబాద్ జిల్లా,డోర్నకల్ నియోజకవర్గం,మరిపెడ మండల కేంద్రంలో యూరియా కోసం వచ్చిన రైతులకు తీవ్ర అవమానం జరిగింది. అధికారులు యూరియా ఇస్తామని చెప్పి రైతుల దగ్గర ఆధార్,పట్టాదారు పాస్ పుస్తకాల జిరాక్సులు తీసుకున్నారు. యూరియా ఇవ్వకుండా తీసుకున్న జిరాక్సులను చిత్తు కాగితాల్లాగా బయట పడేసారు. చేసేదేమిలేక అధికారులు నిర్లక్ష్యంగా బయట పడేసిన కాగితాల్లో తమ జిరాక్స్ కాపీలను రైతులు వెతుక్కున్నారు. యూరియా ఇవ్వకుండా,తీసుకున్న జిరాక్సులను బయట పడేసి రైతులను అవమానపరుస్తారా అంటూ తీవ్ర ఆగ్రహావేశాలతో రైతులు రగిలిపోయారు. అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు.

## నిమజ్జనంలో అపశృతి..ఒకరు మృతి

పాడేరు మండలం చింతలవీధి జంక్షన్ వద్ద ఆదివారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. గ్రామంలోని వినాయకుని నిమజ్జనం కోసం స్థానికులు ఊరేగింపుగా వెళ్తుండగా అతి వేగంగా వచ్చిన స్కార్పియో వారి పైనుంచి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో సీతారామ్ అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. మరో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉందని స్థానికులు తెలిపారు. పోలీసులు ఘటనా స్థలికి చేరుకొని పరిశీలిస్తున్నారు.

# మరణాల మిస్టరీ...

## 5 నెలల్లో 30 మంది..

గుంటూరు, సెప్టెంబర్ 1, గుంటూరు రూరల్ మండలంలోని తురకపాలెం గ్రామాన్ని వరుస మరణాలు భయపెడుతున్నాయి. 5 నెలల వ్యవధిలో సుమారు 30 మంది చనిపోయారు. దీనిపై గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విషయం కాస్త వైద్యాధికారులకు తెలియడంతో.. ప్రస్తుతం వైద్య బృందాలు గ్రామంలో పర్యటిస్తున్నాయి. అలానే ఎపిడిమిక్ బృందంతోపాటు గుంటూరు మెడికల్ కాలేజీకి చెందిన వైద్యబృందం కూడా ప్రస్తుతం గ్రామంలో పర్యటిస్తోంది. మృతి చెందిన వారి ఇళ్లకు వెళ్లిన వైద్య బృందం.. బాధితు కుటుంబ సభ్యుల నుంచి రక్త నమూనాలు సేకరించారు. ఈ మరణాలకు కారణం దోమకాటా.. లేక ఇతర కారణాలు ఏవైనా ఉన్నాయా అనే కోణంలో కూడా పరిశోధిస్తున్నారు. బ్లడ్ టెస్ట్, నీటి పరీక్షల ఫలితాలు వస్తే.. ఈ వరుస మరణాలకు కారణం తెలిసే అవకాశం ఉందని భావిస్తున్నారు.గ్రామస్తులు మాట్లాడుతూ.. అప్పటి వరకు ఆరోగ్యంగా ఉన్న వారు ఉన్నట్లుండి అనారోగ్యానికి గురవుతున్నారు. అలాంటి వారిని ఆస్పత్రులకు తరలించినా ప్రయోజనం లేకుండా పోతుందని బాధిత కుటుంబ సభ్యులు వెల్లడించారు. వరుస మరణాలకు కారణం తెలియక గ్రామాస్తులు భయపడుతున్నారు. అలానే గ్రామస్తులు చనిపోవడానికి కొత్త వైరస్ లేదా బ్యాక్టీరియా కారణమా అనే సందేహాలు వ్యక్తం చేస్తున్నారు.ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ఈ సమస్య మీద దృష్టి సారించింది. సమస్యకు కారణాలు తెలుసుకునేందుకు శుక్ర, శని వారాల్లో.. ఎపిడిమిక్ సెల్ ద్వారా గ్రామంలో సర్వే నిర్వహించారు. అది ఇంకా కొనసాగుతుంది. మృతి చెందిన వారి కుటుంబ సభ్యులను కలిసి.. ఎలా చనిపోయారు.. మృతి చెందడానికి ముందు వారు ఎదుర్కొన్న అనారోగ్య సమస్యల గురించి పలు ప్రశ్నలు అడిగి వివరాలు తెలుసుకుంటున్నారు. ముందస్తు జాగ్రత్తగా వ్యాధి అనుమానిత కుటుంబ సభ్యుల నుంచి రక్తనమూనాలు సేకరించి ల్యాబ్‌కు పంపారు. అలానే గ్రామంలో మంచినీటి నమూనాలను కూడా సేకరించి టెస్ట్ చేస్తున్నారు.చనిపోయిన వారిలో కొందరు దోమ కాటు వల్ల అనారోగ్యం బారిన పడ్డారని బాధిత కుటుంబ సభ్యుల తెలిపారు. దోమ కుట్టిన దగ్గర బొబ్బలు వచ్చాయని... అనంతరం వారు చనిపోయారని తెలిపారు. అలానే చనిపోయిన వారిలో కొందరికి చీప్ లిక్కర్ అలవాటు కూడా ఉందని తేలిసింది. చనిపోయిన వారిలో ఎవరి మీద అయిన దీని ప్రభావం ఏమైనా ఉందా అనే అంశాన్ని నిర్ధారించాల్సి ఉంది. అయితే మరణాలకు వైరస్, బ్యాక్టీరియా జ్వరాలు కారణం కాదని వైద్య బృందాలు తమ ప్రాథమిక పరిశీలనలో వెల్లడైనట్లు తెలిసింది.చనిపోయిన వారిలో పురుషులే అధికంగా ఉన్నారని తెలిపారు. ఇక వీరిలో 65 ఏళ్లు పైబడిన వారు ఆరుగురు ఉండగా.. మిగతా వారంతా 60 ఏళ్ల లోపే వారని తెలిపారు. ఈ మరణాలకు జీవనశైలి వ్యాధులు కూడా కారణమని కొందరు నిపుణుల అభిప్రాయపడుతున్నారు. అయితే ఈ మరణాల మిస్టరీకి అసలైన కారణాలు ఏమిటో తెలియాల్సి ఉంది. రెండు రోజుల్లో రక్తనమూనాలు, నీటి నమూనాల పరీక్ష ఫలితాలు వైద్య ఆరోగ్య శాఖకు అందుతాయని తెలిసింది. ఇవి వస్తేనే మరణాల మిస్టరీ వీడేందుకు అవకాశం ఉంది అంటున్నారు.

# కోనసీమలో ట్రాన్స్ ఫర్మర్ల మాయం

కాకినాడ, సెప్టెంబర్ 1 డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని ట్రాన్స్‌కోలో అవినీతి రాజ్యమేలుతోంది. లైన్‌మెన్లు, సిబ్బంది ప్రతీ పనిలోనూ మాముళ్లను దండుకోవడంలో నిమగ్నమవుతున్నారన్న ఆరోపణలపై అధికారులు చేపట్టిన విచారణలో విస్తుపోయే వాస్తవాలు వెలుగు చూస్తున్నాయి.. టిడ్కో భవనాల వద్ద ప్రభుత్వం ఏర్పాటు చేసిన 17 ట్రాన్స్ఫార్మర్లనే లేపేసి ఆపై అక్కడ ఎందుకు పనికి రాని డొక్కు ట్రాన్స్‌ఫార్మర్లు పెట్టారని ఆరోపణలున్నాయి. దర్యాప్తు ప్రారంభించిన అధికారులు ఒక్కొక్కటి వెలికి తీస్తున్నారు. అయితే తవ్వే కొద్దీ ట్రాన్స్‌కో సిబ్బంది అక్రమాలు వెలుగులోకి వస్తున్నాయి.. దీంతో ఇప్పటికే ఇద్దరు లైన్‌మెన్లపై చర్యలు చేపట్టిన అధికారులు ఇంకా ఆరోపణలు ఎదుర్కొంటున్న పలువురిపై విచారణ చేపట్టారు.అమలాపురం పురపాలక పరిధిలోని సుమారు 1300 కుటుంబాలకు బోడసకుర్రు గ్రామంలో టిడ్కో భవనాలను నిర్మించి ఇచ్చింది ప్రభుత్వం ఇక్కడ లో విద్యుత్తు సరఫరా నిమిత్తం సుమారు 24 ట్రాన్స్ఫార్మర్లను అప్పట్లో ఏర్పాటు చేశారు. ఇవి పూర్తి నాణ్యతతో కూడిన టాటా సంస్థకు చెందిన ఫైవ్ స్టార్ రేటింగ్ ట్రాన్స్‌ఫార్మర్లు.. అయితే వీటిని తొలగించి వాటి స్థానంలో పాతకాలపు ఎందుకు పనికి రాని స్టెప్‌డౌన్ ట్రాన్స్‌ఫార్మర్లను గుట్టుచప్పుడు కాకుండా బిగించి వాటిని అమ్మేసుకున్నారన్న ఆరోపణల మధ్య దర్యాప్తు చేపట్టారు అధికారులు.. అయితే ఇక్కడ తొలగించిన వాటిని ఆక్వాచెరువులకోసం అమ్మేసుకున్నట్లు ప్రాథమిక విచారణలో తేలింది.. అయితే దీనిపై మరింత సమగ్ర విచారణ చేపట్టి బాద్యులపై చర్యలు తీసుకునేందుకు అధికారులు సన్నద్ధమవుతున్నారు..అనధికార లే అవుట్లు నుంచి అక్రమ ఆక్వా చెరువుల వరకు అక్రమాలకు తెరతీశారు సిబ్బంది.. ప్రభుత్వ నిభంధనలు ఇది అక్రమమని తెలిసినా కూడా ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు చేసి భారీగా డబ్బులు తీసుకున్న ఉదంతాలు బయటకు వచ్చాయి.. ముమ్మిడివరంలోని అనాతవరం వద్ద ఓ అనధికార లేఅవుట్‌లో రమేష్ అనే లైన్‌మేన్ మూడు విద్యుత్తు స్తంభాలను నిలబెట్టడమేకాదు వాటికి కండకర్లను ఏర్పాటు చేసి ఆపై ట్రాన్స్‌ఫార్మర్ బిగించాడు. దీనికోసం సదరు లే అవుట్ దారునుంచి భారీ స్థాయిలో డబ్బులు తీసుకుని ఈ అక్రమాలకు పాల్పడ్డాడు. అయితే దీనిపై ఫిర్యాదు అందడంతో విచారణకు ఆదేశించిన ఉన్నతాధికారులు సదరు లైన్‌మేన్ రమేష్‌ను సస్పెండ్ చేశారు.అనధికార లే అవుట్లుకు, అక్రమ ఆక్వాచెరువులకు అడ్డగోలు కనెక్షన్లుతో దండుకోవడమే కాక ప్రతీ పనికి లంచాలు డిమాండ్ చేస్తున్న కామనగరువుకు చెందిన మరో లైన్‌మేన్ పినిపే శ్రీనుపై రూ.20 వేలు డిమాండ్ చేశాడని అధికారులకు పిర్యాదు అందింది.. సదరు లైన్‌మేన్‌పై అనేక అవినీతి ఆరోపణలు రాగా ఇతన్ని గతంలో సస్పెండ్ చేశారు. తీరప్రాంతాల్లో ఆక్వాచెరువుల వద్ద అడ్డగోలుగా అక్రమ విద్యుత్తు కనెక్షన్లు వచ్చేలా చేసి భారీ స్థాయిలోఅక్రమార్జన చేశాడన్న ఆరోపణలు ఇతనిపై ఉన్నాయి. కామనగరువు పంచాయితీ పరిధిలో లైన్‌మేన్‌గా పనిచేస్తున్న శ్రీను భారీ స్థాయిలో అక్రమార్జన చేశాడన్న ఆరోపణలపై విచారణ జరుగుతోంది.. ఇదేవిధంగా అంబేద్కర్ కోనసీమ జిల్లాలో విద్యుత్తుశాఖలో లంచం లేదనిదే ఏపని జరడం లేదని పలువురు ఫిర్యాదులు చేయడంలపై జిల్లాలోని పలువురు ట్రాన్స్‌కో ఏఈలపై ఉన్నతాధికారులు విచారణ చేపట్టారు.

# మన సీఎం కోసం తహ తహ...

## చంద్రన్నలో ఎంత మార్పు..

తిరుపతి, సెప్టెంబర్ 1, సాధారణంగా రాజకీయాల్లో కొత్త ట్రెండ్ కనిపిస్తోంది. సోషల్ మీడియా వచ్చాక నేతలు ప్రజలతో మమేకమైన తీరుపై తెగ ప్రచారం నడుస్తోంది. వైసిపి హయాంలో ఐపాక్ స్క్రిప్ట్ ప్రకారం నటీనటులు వచ్చేవారు. జగన్ పర్యటనల సమయంలో ఎలివేషన్ ఇచ్చేవారు. అయితే మొన్నటి జగన్ జైలు సందర్శన సమయంలో.. ఓ పదేళ్ల లోపు బాలిక అద్భుతంగా నటించడం.. తరువాత అది ఐ ప్యాక్ స్క్రిప్టు అని తేలడం కూడా వైసీపీని మరింత పలుచన చేసింది. ఇటీవల ఓ దివ్యాంగుడు మాదిరిగా వైసీపీ కార్యకర్త పింఛన్ తొలగించారంటూ చెప్పడం.. ఆయన దివ్యాంగుడు కాదని తేలడం కూడా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి నష్టం చేసింది. తద్వారా గతంలో జగన్ ప్రజలతో మమేకం సమయంలో కూడా ఫేక్ అని అందరూ భావిస్తున్నారు. అయితే ఏపీ సీఎం చంద్రబాబు మాత్రం అందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నారు. సామాన్య జనాలతో ఆయన మమేకం అవుతున్న తీరు మాత్రం ఆకట్టుకుంటోంది. ఎక్కడ ఫేక్ అని అనిపించేలా.. నిరూపించే పరిస్థితి లేకుండా సామాన్యులతో.. తనదైన సహజ రీతులతోనే చంద్రబాబు మమేకం అవుతున్నారు. చంద్రబాబు ఇప్పుడు సోషల్ మీడియాలో సైతం ఎలివేట్ అవుతూ వస్తున్నారు.2014లో అధికారంలోకి వచ్చింది తెలుగుదేశం పార్టీనవ్యాంధ్రప్రదేశ్ కు తొలి ముఖ్యమంత్రిగా ఆయన బాధ్యతలు స్వీకరించారు. ప్రజల మధ్య ఎక్కువగా తిరిగారు. కానీ భద్రతాపరమైన కారణాలు, పాలనాపరమైన ఒత్తిడి నేపథ్యంలో ఆయన ఎక్కడికి వెళ్లినా.. తన పనులు చూసుకుని వెనుతిరిగేవారు. ప్రజలతో మాట్లాడే వారు కానీ.. అంతగా ఇంటరాక్షన్ కాలేకపోయేవారు. అయితే గత ఐదేళ్లలో జగన్మోహన్ రెడ్డి ప్రజలతో మమేకమయ్యేందుకు ప్రయత్నించారు. కానీ అదంతా కృత్రిమ మేనని విమర్శలు వచ్చాయి. ఒకటి రెండు ఘటనలు కూడా వెలుగులోకి రావడంతో అది నిజమేనని ఎక్కువమంది నమ్ముతున్నారు.అయితే అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో ఘన విజయం సాధించారు చంద్రబాబుగత అనుభవాల దృష్ట్యా ప్రజలతో మమేకం అయ్యేందుకు ప్రయత్నిస్తున్నారు. వారితో కలిసి.. వారి పక్కనే కూర్చుని.. వారితో ముచ్చటించేందుకు ప్రయత్నిస్తున్నారు. అది కూడా చాలా చనువుగా ఉంటున్నారు. మన సీఎం అనుకునే స్థాయిలో అందరితో మమేకం అవుతున్నారు. ప్రతి నెల పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని.. పేదల ఇంట ఎక్కువగా గడుపుతున్నారు. వారి కష్ట సుఖాలను తెలుసుకుంటున్నారు. జిల్లాల సందర్శనకు వెళ్ళినప్పుడు ప్రైవేటు ఆటోలు, ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించి తోటి ప్రయాణికులతో ముచ్చటిస్తున్నారు. అయితే ఈ విషయంలో చంద్రబాబు మారిన తీరు చూస్తుంటే ప్రతి ఒక్కరికి ముచ్చట వేస్తోంది. తమ కుటుంబ సభ్యుడని భావన వచ్చేలా చేస్తోంది.గతంలోనే కుప్పంకు కృష్ణా జలాలను తీసుకెళ్లే ప్రయత్నం చేశారు చంద్రబాబు. అయితే దానిని కొనసాగిస్తే చంద్రబాబుకు క్రెడిట్ దక్కుతుందని భావించారు జగన్మోహన్ రెడ్డి. ఆ ఈర్షతోనే ప్రాజెక్టును పక్కన పెట్టేశారు. కర్నూలుకి న్యాయ రాజధాని పేరుతో ఓట్లు దండుకునేందుకు సిద్ధపడ్డారు. కానీ ఆ ఒక్క ప్రాజెక్టు పూర్తి చేస్తే సీమ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి పోవచ్చు అన్న ఆలోచన చేయలేకపోయారు. వై నాట్ కుప్పం అంటూ చంద్రబాబు రాజకీయ పతనానికి పరితపించారే తప్ప.. వారికి నీరు ఇచ్చి ప్రజల అభిమానాన్ని పొందవచ్చు అన్న ఆలోచన చేయలేకపోయారు జగన్మోహన్ రెడ్డి. కేవలం ఈర్ష్య అనే అంశం జగన్మోహన్ రెడ్డికి ఆ పని చేయనివ్వలేదుఇప్పుడు చంద్రబాబుగురించి ఆలోచన చేస్తున్నారు రాయలసీమ ప్రజలు. ఎందుకంటే శ్రీశైలం నుంచి 700 కిలోమీటర్ల దూరం ప్రయాణించి.. కృష్ణా జలాలు శుక్రవారం కుప్పం కు చేరుకున్నాయి. దశాబ్దాలుగా కృష్ణమ్మ కోసం ఎదురుచూస్తున్న రాయలసీమ ప్రజలు ఈ దృశ్యాన్ని చూసి పులకించుకుపోయారు.

తమ ఊర్ల మధ్య నుంచి కాలువలో మారుతున్న కృష్ణానది జలాలను చూసి ఆనందంతో పరవశించిపోయారు. రాయలసీమ జిల్లాల్లో టిడిపి కూటమి పార్టీల కార్యకర్తల సందరికి అవధులు లేకుండా పోయాయి. ఈ ఒక్క ప్రాజెక్టు ద్వారా రాయలసీమలో ఆరు లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుంది. పది లక్షల మందికి తాగునీరు కూడా అందనుంది ఈ ప్రాజెక్టు ద్వారా.. ఒకవైపు తెలంగాణ నుంచి అభ్యంతరాలు, మరోవైపు జగన్ ఈర్ష్య.. ఇవన్నీ చంద్రబాబులో పట్టుదల పెంచాయి. ఆయనకు ఎనలేని గుర్తింపు తీసుకొచ్చేలా చేశాయి.

# ఫ్లోటింగ్ బోట్... డబుల్ డెక్కర్

## 250 రూపాయలకే 24 గంటలు

విశాఖపట్టణం, సెప్టెంబర్ 1, రాజకీయాల్లో ప్రభుత్వాల పని తీరుపై రకరకాలుగా చర్చ నడుస్తుంటుంది. పాలకుల తీరు, విధానాలపై కూడా ప్రజలు చర్చించుకుంటారు. నేతల సమర్థతపై మాట్లాడుతుంటారు. ఇప్పుడు ఏపీలో అటువంటి చర్చ ఒకటి నడుస్తోంది. విశాఖలో పర్యాటకుల కోసం డబుల్ డెక్కర్ బస్సులను ఏర్పాటు చేసింది ఏపీ పర్యాటక శాఖ. ఈరోజే ఆ బస్సులను ప్రారంభించారు ఏపీ సీఎం చంద్రబాబు. విశాఖ నగరంలో పర్యాటకుల కోసం ప్రత్యేకంగా తిరిగే ఈ డబుల్ డెక్కర్ బస్సుల్లో.. 24 గంటల ప్రయాణానికి కేవలం 250 రూపాయల టికెట్ నిర్ధారించారు. అయితే రోజంతా ఈ డబుల్ డెక్కర్ లో ప్రయాణానికి తొలుత 500 రూపాయలుగా పర్యాటకశాఖ టికెట్ ధరగా నిర్ణయించింది. కానీ చంద్రబాబు ప్రారంభోత్సవం చేసిన అనంతరం.. దానిని సగానికి తగ్గించి అందర్నీ ఆశ్చర్యపరిచారు. మిగతా 250 రూపాయల టికెట్ ధరను ప్రభుత్వ భరిస్తుందని.. పర్యాటకులకు రాయితీ కింద అందిస్తామని ప్రకటన చేశారు. ఇదే సమయంలో మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి పర్యాటక విధానం ఒకటి ఎక్కువమంది గుర్తు చేస్తున్నారు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హయాంలో విశాఖ బీచ్ లో పర్యాటక అభివృద్ధికి సంబంధించిన ఏర్పాట్లు జరిగాయి. ఆర్కే బీచ్ లో సుమారు నాలుగు కోట్ల రూపాయల ఖర్చుతో.. సముద్రపు అలలపై తెలియాడే చిన్న ఫ్లోటింగ్ బ్రిడ్జ్ ఏర్పాటు చేయించారు. అది తీరం నుంచి సుమారు 100 నుంచి 200 అడుగుల సముద్రంలో నీళ్లపై తెలియాడుతూ ఉంటుంది. అయితే అది మూన్నాళ్ళ ముచ్చటగానే మిగిలింది. ఏర్పాటు చేసిన రెండు రోజులకే ముక్కలు ముక్కలుగా మారింది. వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాన్ని బయటపెట్టింది. కేరళ తీరంలో ఉండే ఈ ఫ్లోటింగ్ బ్రిడ్జ్ ను ఏపీకి పరిచయం చేశారు జగన్. కానీ కేరళలో అలల తాకిడి తక్కువగా ఉంటుంది. అక్కడైతే సరిపోతుంది కానీ విశాఖలో.. అలలు ప్రమాదకరంగా ఉంటాయి. ఓవైపు ఇక్కడి అలలు ప్రమాదకరం అని బోర్డులు ఉండగా.. దాని చెంతనే ఈ ఫ్లోటింగ్ బ్రిడ్జి అప్పట్లో ఏర్పాటు చేయడం కూడా విమర్శలకు తావిచ్చింది. అప్పట్లో ఫ్లోటింగ్ బ్రిడ్జికి ప్రభుత్వం కేటాయించిన నిధులు నీటి పాలయ్యాయి.తాజాగా విశాఖలో పర్యాటక ప్రాంతాలన్నీ కలుపుతూ ఈ డబుల్ డెక్కర్ బస్సులను ఏర్పాటు చేసింది ఏపీ ప్రభుత్వం. విశాఖ ఆర్కే బీచ్ నుంచి భీమిలి బీచ్ వరకు వ్యాపించి ఉంది. దారి పొడవునా ఎన్నెన్నో బీచ్ పార్కులు, వ్యూ పాయింట్స్ ఎన్నో ఉన్నాయి. వాటన్నింటినీ సందర్శించడానికి వీలుగా సీఎం చంద్రబాబు సూచనల మేరకు పర్యాటకశాఖ డబుల్ డెక్కర్ బస్సులను ఏర్పాటు చేసింది. వీటికి వచ్చే ఆదరణబట్టి మరిన్ని బస్సులు ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు చేస్తోంది. విశాఖ ప్రజలతోపాటు ఇతర ప్రాంతాల నుంచి వచ్చే పర్యాటకులకు.. ఈ డబ్బులు డెక్కర్ బస్సుల్లో బీచ్ పార్కులు చూసేందుకు అవకాశం కలుగుతుంది. జగన్ నాలుగు కోట్ల రూపాయలతో ఫ్లోటింగ్ బ్రిడ్జి ఏర్పాటు చేయగా.. రెండు రోజులకే ముక్కలయింది. కానీ చంద్రబాబు అదే నాలుగు కోట్ల రూపాయలతో రెండు డబుల్ డెక్కర్ బస్సులను ప్రయోగాత్మకంగా ప్రవేశపెట్టారు. తొలి రోజే దీనికి విశేష ఆదరణ లభించింది. అందుకే ఇప్పుడు జగన్ విధానం వర్సెస్ చంద్రబాబు విధానం అన్నట్టు పోటీ నడుస్తోంది. తప్పకుండా డబ్బులు డెక్కర్ వైపే అందరూ మొగ్గు చూపుతారు కూడా. ఎందుకంటే ఫ్లోటింగ్ బ్రిడ్జ్ ఏర్పాటు చేసిన రెండు రోజులకే అది ముక్కలైంది కనుక..విశాఖను పర్యాటకంగా అభివృద్ధి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉంది. ఇప్పటికే అక్కడ పర్యాటక స్థలాలు ఎన్నో ఉన్నాయి. పెద్ద ఎత్తున విశాఖకు పర్యాటకులు వస్తుంటారు. దీంతో వారికి మరింతగా సౌలభ్యత కల్పించేందుకు ఏపీ ప్రభుత్వం నడుం బిగించింది. డబుల్ డెక్కర్ బస్సులను అందుబాటులోకి తెచ్చింది. హాప్ ఆన్ హాప్ ఆఫ్ బస్సుల పేరిట రెండు డబుల్ డెక్కర్ బస్సులు ఏర్పాటు చేయగా.. వాటిని ఈరోజు సీఎం చంద్రబాబు ప్రారంభించారు. అనంతరం ప్రజాప్రతినిధులతో కలిసి ఆ బస్సులోనే ప్రయాణించారు. ఆర్కే బీచ్ నుంచి తొట్లకొండ వరకు 16 కిలోమీటర్ల మేర పర్యాటక ప్రాంతాల్లో ఈ ప్రత్యేక బస్సులు తిరుగుతాయి. ప్రారంభోత్సవం సందర్భంగా ఈ ఎలక్ట్రికల్ డబుల్ డెక్కర్ బస్సుల్లో స్వయంగా సీఎం చంద్రబాబు కొంత దూరం ప్రయాణించారు.

పర్యాటకుల కోసం ప్రత్యేకంగా..

ప్రత్యేకంగా పర్యాటకుల కోసమే ఈ డబ్బులు డెక్కర్ బస్సులను అందుబాటులోకి తెచ్చారు. 24 గంటలపాటు ఒకే టికెట్టు ప్రయాణించే సౌలభ్యత కల్పించారు టికెట్ చార్జీ 500 రూపాయలుగా నిర్ణయించారు.

అయితే అందులో సగం మొత్తాన్ని ప్రభుత్వమే భరించనుంది. కేవలం 250 రూపాయలకే 24 గంటలపాటు ఈ బస్సుల్లో ఉచిత ప్రయాణం చేయవచ్చు అన్నమాట. నిజంగా ఇది పర్యాటకులకు ఒక వరమే. ఇప్పటికే పర్యాటక రంగంలో విప్లవాత్మక మార్పులకు ప్రయత్నిస్తోంది కూటమి ప్రభుత్వం. అందులో భాగంగా విశాఖ నగరాన్ని మరింతగా అభివృద్ధి చేయాలని సంకల్పించింది.

# టాస్క్ రీజనల్ సెంటర్ లో పలు టెక్నికల్ కోర్సులకు ఉచిత శిక్షణ

### - డిగ్రీ పాసైన అభ్యర్థులు ఈ నెల 2 లోపు రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

### - టాస్క్ రీజినల్ సెంటర్ ఇంచార్జ్ టి.కౌసల్య



పెద్దపల్లి టాస్క్ రీజనల్ సెంటర్లో పలు టెక్నికల్ కోర్సులకు శిక్షణ అందిస్తున్నామని టాస్క్ రీజినల్ సెంటర్ ఇంచార్జ్ టి.కౌసల్య తెలిపారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని పాత ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణంలో ఉన్న టాస్క్ రీజనల్ సెంటర్ లో పలు టెక్నికల్ కోర్సులకు ఉచితంగా శిక్షణ అందిస్తున్నామని తెలిపారు. జావా వెబ్ డెవలప్మెంట్ పైతాన్ సి ,సి ++ ,హెచ్ టి ఎం ఎల్ , సి ఎస్ ఎస్ ,జావా స్క్రిప్ట్, టాలీ విత్ జిఎస్టి, ఆప్టిట్యూడ్ రీజనింగ్ సాఫ్ట్ స్కిల్స్ పై కోచింగ్ అందిస్తామని అన్నారు. జి ల్లాలో ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణత సాధించిన ఆసక్తి గల నిరుద్యోగ యువతీ, యువకు లు సెప్టెంబర్ 2 లోపు టాస్క్ సెంటర్ లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, ఇక్కడ శిక్షణ పొందిన అభ్యర్థులకు మంచి ప్యాకేజీలతో ఉపాధి అవకాశా లు లభిస్తున్నాయని నిరుద్యో గులు ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలని ఆమె తెలిపారు. మరిన్ని వివరాలకు 9059506807 నెంబర్ లో సంప్రదించాలన్నారు.

# డ్రైవింగ్ సమయంలో సెల్ ఫోన్ నిషేధం

హైదరాబాద్, సెప్టెంబర్ 1, ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చడం ప్రధాన లక్ష్యంగా, ఆర్టీసీ సంస్థ నూతన చర్యలు చేపడుతోంది. డ్రైవర్లు సెల్‌ఫోన్ వాడకంతో ప్రమాదాలు సంభవిస్తున్న ఘటనలను దృష్టిలో ఉంచుకుని, వాటిని నిరోధించేందుకు సంస్థ కఠిన నిర్ణయం తీసుకుంది. ఈ క్రమంలో విధుల్లో ఉన్న ఆర్టీసీ డ్రైవర్లు సెల్‌ఫోన్‌ను వాడకూడదని ఆదేశాలు జారీ చేసింది. తాజా నిబంధనలు రాష్ట్రవ్యాప్తంగా నేటి నుంచి అమలులోకి రానున్నాయి. ప్రాథమికంగా, రాష్ట్రంలోని 11 రీజియన్లలో ఒక్కో డిపోను పైలట్ ప్రాజెక్ట్ కింద ఎంపిక చేశారు. ప్రాజెక్ట్ ఫలితాల ఆధారంగా, దశల వారీగా మిగిలిన అన్ని డిపోల్లో డ్రైవర్లకు సెల్‌ఫోన్ వాడకంపై నిషేధం అమలు చేయనున్నారు. డ్రైవర్ విధుల్లో చేరేముందు, తన సెల్‌ఫోన్‌ను స్విచ్ ఆఫ్ చేసి, డిపోలోని సెక్యూరిటీ అధికారికి ఆఫీస్ వద్ద డిపాజిట్ చేయాలి. విధులు ముగిసిన తర్వాత మాత్రమే తిరిగి తీసుకోవాల్సి ఉంటుంది. అత్యవసర సందర్భాల్లో డ్రైవర్‌ను సంప్రదించడానికి, ప్రతి డిపోలో ప్రత్యేక సెల్‌ఫోన్ నంబర్‌ను ఏర్పాటు చేస్తారు. ఆ నంబరుకు కాల్ చేసి సమాచారం అందిస్తే, సంబంధిత బస్సు కండక్టర్ ద్వారా డ్రైవర్‌తో సంప్రదించే వీలుంటుంది.ఉట్నూర్ (ఆదిలాబాద్), కామారెడ్డి (నిజామాబాద్), జగిత్యాల (కరీంనగర్), పరకాల (వరంగల్) ఖమ్మం (ఖమ్మం), కూకట్‌పల్లి (సికింద్రాబాద్), ఫరూక్‌నగర్ (హైదరాబాద్), వికారాబాద్ (రంగారెడ్డి), కొల్లాపూర్ (మహబూబ్‌నగర్), సంగారెడ్డి (మెదక్), మిర్యాలగూడ (నల్గొండ).

## ఇక ఆరుకిలోల బియ్యం...

నిజామాబాద్, సెప్టెంబర్ 1, తెలంగాణ ప్రభుత్వం త్వరితగతిన కొత్త రేషన్ కార్డులు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈక్రమంలో రేషన్ పంపిణీ ప్రక్రియను సెప్టెంబర్ 1వ తేదీ నుంచి తిరిగి ప్రారంభించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. ప్రతి ఒక్కరికి నెలకు 6 కిలోల చొప్పున నిత్యావసర వస్తువులు అందించనున్నారు. ఇదివరకే జూన్ నెలలో మూడు నెలల రేషన్ పంపిణీ పూర్తయినందున.. మళ్లీ సెప్టెంబరు నుంచి సరఫరా షురూ అవుతోంది.అయితే.. ఈ-కేవైసీ ప్రక్రియ పూర్తి చేయని లబ్ధిదారులకు రేషన్ సదుపాయం తాత్కాలికంగా నిలిపివేయనున్నట్లు ప్రభుత్వ వర్గాలు ప్రకటించాయి. మేడ్చల్?మల్కాజిగిరి జిల్లాలో ఈ అంశంపై జిల్లా పౌర సరఫరా అధికారి శ్రీనివాస్ రెడ్డి ఒక ప్రకటన రిలీజ్ చేశారు. అందులోని వివరాల ప్రకారం.. జిల్లాలో 5.37 లక్షల రేషన్ కార్డులు ఉన్నాయి. వీటికి అనుబంధంగా దాదాపు 18.65 లక్షల లబ్ధిదారులు ఉన్నారు. అయితే ఇప్పటి వరకు ఈ-కేవైసీ ప్రక్రియను 13.19 లక్షల మంది మాత్రమే పూర్తిచేశారు. మిగిలిన వారు సెప్టెంబర్ నెల లోపు తప్పనిసరిగా ఈ ప్రక్రియను పూర్తి చేయాలని ఆయన సూచించారు. చిన్నపిల్లలను (ఐదు సంవత్సరాల లోపు) ఈ ప్రక్రియ నుండి మినహాయించినట్లు తెలిపారు. రేషన్ కార్డు లబ్ధిదారులు ఎటువంటి ప్రయాణం అవసరం లేకుండా, తమ సమీప రేషన్ షాప్ నుండే బయోమెట్రిక్ ఆధారంగా ఈ-కేవైసీ ప్రక్రియను పూర్తి చేసుకునే అవకాశం కల్పిపించనట్లు స్పష్టం చేశారు.కేవైసీ చేయడం ద్వారా నకిలీ లబ్ధిదారులని గుర్తించి తొలగించడం, నిజమైన అర్హులకు న్యాయం చేయగలమని అధికారులు చెబుతున్నారు. అలాగే రేషన్ పంపిణీలో పారదర్శకతను పెంపొందించవచ్చని చెప్పారు. డిజిటల్ ఫింగర్ ప్రింట్ ఆధారంగా స్టోర్ చేసే డేటా ద్వారా భవిష్యత్తులో రేషన్‌తో పాటు ఇతర పథకాల ప్రయోజనాలు సులభంగా అందించవచ్చని వివరించారు. ఈ-కేవైసీ పూర్తి చేయని కుటుంబాలకు రేషన్ సౌకర్యం నిలిపివేసే అవకాశం ఉందని హెచ్చరిస్తూ.. అర్హులైన ప్రతి ఒక్కరూ త్వరలోనే నమోదు ప్రక్రియను పూర్తి చేసుకోవాలని శ్రీనివాస్ రెడ్డి సూచించారు.

# ఒక నెల ముందే ఇంటర్ పరీక్షలు

విజయవాడ, సెప్టెంబర్ 1, ఏపీలో ఇంటర్ బోర్డు సంస్కరణలకు సిద్ధపడుతోంది. ముఖ్యంగా పబ్లిక్ పరీక్షల నిర్వహణకు సంబంధించి ప్రణాళిక సిద్ధం చేస్తోంది. పరీక్ష వ్యవస్థలో సమూల మార్పులు తెచ్చేందుకు నిర్ణయించింది. సాధారణంగా ఇంటర్ పరీక్షలు అంటేనే మార్చిలో నిర్వహిస్తూ వస్తుంటారు. కానీ ఈసారి మాత్రం ఫిబ్రవరిలోనే నిర్వహించాలని నిర్ణయించడం విశేషం. సీబీఎస్ఈ తో పాటు స్టేట్ సిలబస్ కు సంబంధించి ఒక నెల ముందుగానే పరీక్షలు నిర్వహించాలని నిర్ణయించడం విశేషం. ఫిబ్రవరిలోనే పరీక్షలు పూర్తిచేసి.. ఏప్రిల్ నుంచి కొత్త అకడమిక్ ఈయర్ ప్రారంభించాలని ఇంటర్ బోర్డు నిర్ణయించింది. ఈ ఏడాది ఏప్రిల్ నెలలోనే తరగతులు ప్రారంభించిన సంగతి తెలిసిందే.పరీక్ష విధానంలో కూడా సమూల మార్పులు తీసుకురానుంది ఇంటర్ బోర్డు. మొదట సైన్స్ విద్యార్థులకు గ్రూప్ సబ్జెక్టులతో పరీక్షలు ప్రారంభం అవుతాయి. రోజుకు ఒక్క సబ్జెక్టు పరీక్ష ఉంటుంది. గతంలో ఎంపీసీ అభ్యర్థులకు ఏదైనా సబ్జెక్టు పరీక్ష ఉన్నప్పుడు.. అదేరోజు బైపిసి, ఆర్ట్స్ గ్రూపుల వారికి ఇతర సబ్జెక్టులకు పరీక్షలు నిర్వహించేవారు. ఇప్పుడు మాత్రం ఎంపీసీ అభ్యర్థులకు గణితం పరీక్ష ఉంటే.. ఆరోజు ఆ సబ్జెక్టు ఒక్కటే ఉంటుంది. మరోవైపు ఎం బైపీసీ గ్రూపును తీసుకురావడంతో ఎంపీసీ విద్యార్థులు సైతం జీవశాస్త్రం చదివే అవకాశం వచ్చింది. అందుకే ఒకరోజు ఒకే పరీక్ష పెట్టారు. సైన్స్ గ్రూప్ సబ్జెక్టులన్నీ పూర్తయిన తర్వాతే.. చివరిలో లాంగ్వేజ్ సబ్జెక్టులకు సంబంధించి పరీక్షలు ఉంటాయి. అనంతరం ఆర్ట్స్ గ్రూపు పరీక్షలు ప్రారంభం అవుతాయి. అయితే ఫిబ్రవరిలో పబ్లిక్ పరీక్షలు నిర్వహిస్తున్న దృష్ట్యా.. జనవరిలో ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించే అవకాశం ఉంది.ఏపీలో కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ఇంటర్ బోర్డు సంస్కరణల దిశగా అడుగులు వేసింది. ఈ ఏడాది ఇంటర్ ఫస్టియర్లో అనేక సంస్కరణలు తెచ్చింది. పూర్తిగా ఎస్సీఈఆర్టీ సిలబస్ను అమలు చేశారు. ఎం బైపీసీ, జీవశాస్త్రంతో ఎంపీసీ చదువుకునే అవకాశాన్ని సైతం కల్పించారు. ఆర్ట్స్ విద్యార్థులకు సైతం సైన్స్ సబ్జెక్టులు ఎంచుకునే ఆప్షన్ కూడా ఇచ్చారు. అదే సమయంలో సైన్స్ గ్రూపు విద్యార్థుల సైతం హిస్టరీ, ఎకనామిక్స్, సివిక్స్ వంటి సబ్జెక్టులు ఎంపిక చేసుకునే అవకాశం ఇచ్చారు. మరోవైపు ఇంటర్ ప్రథమ సంవత్సరానికి సంబంధించి ప్రశ్నపత్రాల విధానాన్ని కూడా మార్చారు. ఇప్పుడు పరీక్షలు ముందుగానే నిర్వహించి.. ముందుగానే విద్యా సంవత్సరం ప్రారంభించాలన్న ఆలోచనతో ఉన్నారు. దీనిపై ఇంటర్ బోర్డు ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేసే అవకాశం ఉంది

# ఘోర రోడ్డు ప్రమాదం.. స్పాట్లోనే నలుగురు దుర్మరణం



మహబూబ్ నగర్ అడ్డాకుల వద్ద సోమవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో నలుగురు మృతిచెందారు. మరో ఐదుగురికి గాయాలయ్యాయి. హైదరాబాద్ నుంచి ప్రొద్దుటూరుకు ప్రయాణికులతో వెళ్తున్న ట్రావెల్ బస్సు రాత్రి 2గంటల సమయంలో అడ్డాకుల వద్ద ముందు వెళుతున్న లారీని వేగంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బస్సు క్లీనర్ హసన్ (35),అస్రాఫ్ ఉన్నిసా (70), ఎల్లమ్మ (40), మరో మహిళ అక్కడికక్కడే చనిపోయారు. క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించారు.

## పశ్చిమ గోదావరి జిల్లాలో వినాయక నిమజ్జనంలో అపశృతి

### - నలుగురు మృతి

నరసాపురం మండలంలోని తూర్పు తాళ్లు గ్రామంలో ఈవన వారి మెరకలో ఆదివారం రాత్రి ఊరేగింపులో ప్రమాదం జరిగింది. ట్రాక్టర్ దూసుకురావడంతో నలుగురు మృతి చెందారు. తిరుమల నరసింహమూర్తి (35), కడియం దినేష్ (9), ఈవన సత్యనారాయణ (58), గురుజు మురళి (38) ప్ర గాయాలు కాగా మెరుగైన వైద్యం కోసం నరసాపురం ఒక ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకెళ్లగా అక్కడ మృతి చెందారు. కంచర్ల ప్రసాద్ (26) తీవ్ర గాయాలయ్యాయి. ప్రసాద్ ను మెరుగైన వైద్యం కోసం పాలకొల్లు ఒక ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. రన్నది ప్రాథమిక సమాచారం గా ఉంది.

## క్వాడ్ సమావేశానికి దూరంగా ట్రంప్



న్యూఢిల్లీ, సెప్టెంబర్ 1, (న్యూస్ పల్స్) అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఈ సంవత్సరం చివరలో భారతదేశంలో జరగాల్సిన క్వాడ్ సదస్సుకు హాజరు కావడం లేదని ది న్యూయార్క్ టైమ్స్ నివేదించింది. గత కొన్ని నెలలుగా ట్రంప్‌నకు, భారత ప్రధాని నరేంద్ర మోదీకి మధ్య సంబంధాలు క్షీణించాయని ఈ నివేదికలో పేర్కొన్నారు. ముఖ్యంగా ట్రంప్ 2025లో భారత పర్యటనకు వెళ్తానని చెప్పినప్పటికీ.. తాజాగా వాటిని విరమించుకున్నారని పేర్కొంది. అయితే రెండు దేశాల నుంచి ఇందుకు సంబంధించి ఎలాంటి అధికారిక ప్రకటనా రాలేదు.ట్రంప్ రెండోసారి అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేసిన ఒక్క రోజు తర్వాతనే క్వాడ్ విదేశాంగ మంత్రులతో సమావేశం నిర్వహిచారు. ఇందుకు మోదీ కూడా హాజరయ్యారు. అయితే ఇక ఈ ఏడాది చివరలోనూ భారత్‌లో క్వాడ్ సదస్సు జరగాల్సి ఉంది. ఇందుకు ట్రంప్ హాజరు కాబోతున్నట్లు గతంలోనే ప్రకటించారు. కానీ తాజాగా ఆయన ఈ సమావేశానికి డుమ్మా కొట్టబోతున్నట్లు తెలుస్తోంది. ఇందుకు ట్రంప్, మోదీల మధ్య సంబంధాలు దెబ్బతినడమే కారణం అని నివేదిక వెల్లడించింది. ముఖ్యంగా భారత్-పాకిస్థాన్ మధ్య మే నెలలో జరిగి నాలుగు రోజుల ఘర్షణను తానే ఆపానని ట్రంప్ పలుమార్లు ప్రకటించారు. ఈ వాదనలను ఢిల్లీ తీవ్రంగా ఖండించింది. భారత్-పాక్ కాల్పుల విరమణ ఒప్పందంలో మూడో దేశం పాత్ర లేదని తేల్చి చెప్పింది.కానీ ట్రంప్ మాత్రం దాదాపు 40 సార్లకు పైనే తాను యుద్ధాన్ని ఆపినట్లు ప్రకటించారు. ట్రంప్ చేస్తున్న ఈ వ్యాఖ్యలపై మోదీ సహనం కోల్పోతున్నట్లు నివేదిక వివరించింది. అలాగే ట్రంప్ చేసిన ఈ వ్యాఖ్యలపై మోదీ స్పందించకపోవడం, అందులోనూ నోబెల్ శాంతి బహుమతికి చతన పేరును నామినేట్ చేయకపోవడంతో మోదీపై కోపం పెంచుకున్నారని కూడా చెప్పింది. ట్రంప్ మొదటి సారి అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహించినప్పుడు మోదీతో స్నేహం బలంగా ఉందని.. కానీ ఇప్పుడు మాత్రం ఆ బంధం పూర్తిగా క్షీణించిందని తెలిపింది. ముఖ్యంగా సుంకాల విషయంలో కూడా ట్రంప్ భారత్‌పై పక్షపాతం చూపిస్తుండడంతో.. ఆయనకు ముఖం చెల్లడం లేదని అంతా భావిస్తున్నారు.కెనడాలో జరిగిన ఉ7 సదస్సుకు హాజరై తిరిగి వస్తున్నప్పుడు ట్రంప్.. ప్రధాని మోదీతో 35 నిమిషాల పాటు ఫోన్‌లో మాట్లాడారు. ఈ సదస్సుకు మోదీ కూడా హాజరయ్యారు. ఈ ఇద్దరు నాయకులు సదస్సులో నేరుగా కలుసుకోవాల్సి ఉండగా.. ట్రంప్ ముందుగానే వెళ్లిపోవడంతో.. మోదీ ఆయనతో ఫోన్‌లో మాట్లాడారు. ఆ కాల్‌లో ట్రంప్, వాషింగ్టన్‌లో ఆగి వెళ్లాలని మోదీని కోరారు. కానీ మోదీ క్రొయేషియాకు షెడ్యూల్ చేసిన పర్యటన ఉన్నందున ఆ అభ్యర్థనను తిరస్కరించారు. ఇక ఆ తర్వాత నుంచి అమెరికా భారత్‌పై సుంకాల విషయంలో గొడవ చేస్తూనే వచ్చింది. చివరకు 50 శాతం సుంకాలు విధించి కక్ష్య సాధిస్తోంది. అలాగే నాలుగు రోజుల క్రితం ట్రంప్ మోదీకి నాలుగు సార్లు ఫోన్ చేయగా.. లిఫ్ట్ చేయడం లేదంటూ వార్తలు వచ్చాయి. దీంతో కూడా ట్రంప్ ముఖం మార్చుకున్నట్లు తెలుస్తోంది. ఈ సమస్యలన్నింటితో భారత్‌తో బంధం క్షీణించగా.. ట్రంప్ ఇండియాకు రావడానికి ఇష్టపడడం లేదని నివేదిక వివరించింది.

## జాతీయ అవార్డు అందుకున్న జన్నె యుగేందర్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రానికి చెందిన జన్నె యుగేందర్ భారతీయ స్ఫూర్తి సేవ రత్న నేషనల్ అవార్డును ఆసియా వేదిక్ ఇంటర్నేషనల్ కల్చర్ అండ్ రీసెర్చ్ స్ఫూర్తి అకాడమీ ఫౌండర్, చైర్మన్ ఆకుల రమేష్, సినిమా రంగానికి చెందిన సీనియర్ హాస్యనటులు జనార్దన్ రావు (జెన్నీ) చేతుల మీదుగా సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం హైదరాబాదులో జరిగిన జాతీయ సమావేశంలో ఈ అవార్డు అందుకున్నట్లు జన్నె యుగేందర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత జన్నె యుగేందర్ మాట్లాడుతూ కళా రంగంలో విశిష్ట సేవలు అందించడం, అంటరానితనం, కుటుంబ నియంత్రణ, విద్య వైద్యం, సేంద్రియ వ్యవసాయం, నిరక్షరాస్యత, ఆడపిల్లల పైన వివక్ష,, బృహనా హత్యలు, ఆశ, ఎయిడ్స్ మొదలగు అంశాల మీద పాటలు ,నాటకాల ద్వారా ప్రజలను చైతన్యపరిచే కళాజాత కార్యక్రమాలు చేయడం జరిగింది కరోనా సమయంలో స్వచ్ఛందంగా యుగేందర్ కళాబృందం ద్వారా కరోనా పైన అవగాహన కల్పించడం జరిగింది రవీంద్రభారతిలో నాటకాల ప్రదర్శలు షార్ట్ ఫిలిమ్స్ అలాగే మలిదశ తెలంగాణ ఉద్యమంలో ఆట పాటలతో ప్రజలను చైతన్యపరిచి తెలంగాణ రావడం కోసం తన వంతు పాత్ర పోషించడం జరిగింది అలాగే అంబేద్కర్ అడుగుజాడల్లో నడుస్తూ అంబేద్కర్ ఆశయాలను, భావ జాలాన్ని , ముందుకు తీసుకుపోవడంలో చేసిన కృషి ఎనలేనిది వివిద సామాజిక కార్యక్రమాలను గుర్తించడంతో పాటు, నాడు తెలంగాణ ఉద్యమంలో చుర్గుగ్గ పాల్గోని రాష్ట్ర సాదనలో తనదైన ప్రతిభ కనపర్చడం, గుర్తించి భారతీయ స్ఫూర్తి సేవారత్న నేషనల్ అవార్డును ప్రధానం చేయడం జరిగిందన్నారు ఈ అవార్డుతో నాపై మరింత బాధ్యత పెరిగిందన్నారు మారుమూల చిట్యాల మండలం నుండి జాతీయ స్థాయి అవార్డును తీసుకోవడం పట్ల మండల ప్రజలు జన్నె యుగేందర్ కి శుభకాంక్షలు తెలిపి అభినందిస్తున్నారు

# కూటమికి కేజ్రీవాల్ షాక్...



న్యూఢిల్లీ, సెప్టెంబర్ 1, (న్యూస్ పల్స్) బీహార్ రాష్ట్రానికి జరిగే శాసనసభ ఎన్నికలు దేశ రాజకీయాలను ప్రభావితం చేస్తున్నాయి. ఈ ఎన్నికలు అన్ని రాజకీయ పార్టీలకు అత్యంత ముఖ్యంగా మారిపోయాయి. కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ ఏకంగా బీహార్ లో తిష్ట వేశారు. ఆయన అక్కడ తన సోదరి ప్రియాంక గాంధీ తో కలిసి ప్రదర్శనలు నిర్వహిస్తున్నారు.. ప్రధానమంత్రి నరేంద్ర మోడీపై ఓటు దొంగ అంటూ తీవ్రస్థాయిలో విమర్శలు చేస్తున్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాల ముఖ్యమంత్రులను బీహార్ కు పిలిపించుకొని.. రాహుల్ ఎన్నికల ప్రచారం చేపడుతున్నారు.. ఇది ఎంతవరకు విజయవంతం అవుతుందో తెలియదు గానీ.. జాతీయ మీడియాలో మాత్రం రాహుల్ చేస్తున్న యాత్ర విస్తృతమైన ప్రచారంలో ఉంటున్నది. బీహార్ ఎన్నికల్లో సానుకూల ఫలితాలు సాధించాలని రాహుల్ గాంధీ ప్రయత్నిస్తున్న క్రమంలో.. ఆయనకు గండి కొట్టడానికి ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ సిద్ధమైనట్టు కనిపిస్తోంది.అరవింద్ కేజ్రీవాల్ ఆమ్ ఆద్మీ పార్టీ మొన్నటిదాకా ఇండియా కూటమిలోనే ఉండేది. ఎప్పుడైతే ఢిల్లీ శాసనసభ ఎన్నికల్లో తేడాలు వచ్చాయో.. అప్పటినుంచి ఆప్ ఇండియా కూటమి నుంచి బయటికి వచ్చేసింది. ఢిల్లీ ఎన్నికల్లో ఆప్ కాంగ్రెస్ పార్టీని కార్నర్ చేసింది. తీవ్ర స్థాయిలో విమర్శలు చేసింది. అయితే ఇప్పుడు దీనికి కొనసాగింపుగా బీహార్ ఎన్నికల్లో అరవింద్ కేజ్రీవాల్ రాహుల్ మీద తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడిన మాటలు దేశ రాజకీయాలలో సంచలనం కలిగిస్తున్నాయి..పరిస్థితులు చూడబోతే బిజెపి కాంగ్రెస్ మధ్య పొత్తు ఉన్నట్టుగా కనిపిస్తున్నాయి. నేషనల్ హెరాల్డ్ కేసు మూతపడింద నిపిస్తోంది. గాంధీ కుటుంబం నుంచి ఒకరు కూడా జైలుకు వెళ్లలేదు. ఫేక్ కేసులలో మేము జైలు శిక్ష అనుభవించాం. 2 జి, బొగ్గు కుంభకోణాల కథ దాదాపు ముగిసినట్టే. కాంగ్రెస్ చాలా విషయాలలో కాంప్రమైజ్ అయిపోయింది. ఏం జరుగుతుందో అర్థం కావడం లేదు. ప్రజాస్వామ్య పరిరక్షణ కేవలం వారి వ్యక్తిగత రక్షణకు మాత్రమే తోడ్పడుతోంది. ఇదంతా కూడా ప్రజలు గమనిస్తూనే ఉన్నారు. కచ్చితంగా వారు న్యాయమైన తీర్పు ఇస్తారని" అరవింద్ వ్యాఖ్యానించారు..అరవింద్ చేసిన వ్యాఖ్యలు ఒక్కసారిగా దేశవ్యాప్తంగా చర్చకు దారితీసాయి. వాస్తవానికి ఇటీవల కాలంలో రాహుల్ బిజెపిని ఒక ఆట ఆడుకుంటున్నారు. తీవ్రస్థాయిలో విమర్శలు చేస్తూ దేశవ్యాప్తంగా చర్చకు కారణమవుతున్నారు. ఇలాంటి క్రమంలో రాహుల్ గాంధీని కార్నర్ చేసి అరవింద్ విమర్శలు చేయడం.. అది కూడా కీలక విషయాలను ప్రస్తావించడంతో కాంగ్రెస్ పార్టీకి సమాధానం చెప్పుకోలేని పరిస్థితి ఏర్పడింది. అయితే అరవింద్ చేసిన వ్యాఖ్యలు బీహార్ ఎన్నికల్లో ఏ మేరకు ప్రభావం చూపిస్తాయో చూడాల్సి ఉంది. అన్నట్టు అరవింద్ పార్టీ బీహార్ ఎన్నికల్లో పోటీ చేయడం లేదు.

# జాతీయ రాజకీయాల్లోకి జనసేన

జనసేన పార్టీ
JANASENA PARTY

విజయవాడ సెప్టెంబర్ 1, ఈమధ్య కాలం లో పవన్ కళ్యాణ్ ఎక్కువగా నేషనల్ సమస్యలపై మాట్లాడడం మనం గమనిస్తూనే ఉన్నాం. మన రాష్ట్రంలో ఇప్పుడు సనాతన ధర్మం అంశం గురించి ఇంతమంది సీరియస్ గా చర్చించుకుంటున్నారంటే అందుకు కారణం పవన్ కళ్యాణే. ఈ అంశం ఆయనకు బోలెడంత పాజిటివిటీ తో పాటు, భారీ నెగిటివిటీ ని కూడా తెచ్చిపెట్టింది. అవసరమా మనకి ఇలాంటి సున్నితమైన అంశాల గురించి మాట్లాడుకోవడం అంటూ పవన్ కళ్యాణ్ అభిమానులకు కూడా ఎన్నోసార్లు అనిపించిన సందర్భాలు ఉన్నాయి. ఇది కాసేపు పక్కన పెడితే మహారాష్ట్ర ఎన్నికల ప్రచారం లో ఆయన బీజేపీ పార్టీ కి ఏ రేంజ్ లో ప్రచారం చేసాడో మనమంతా చూసాము. వచ్చే ఏడాది తమిళనాడు లో జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో కూడా ఆయన బీజేపీ తరుపున ప్రచారం చేయబోతున్నాడు. ఇవన్నీ చూస్తుంటే పవన్ కళ్యాణ్ జాతీయ రాజకీయాలపై ఈమధ్య ఆసక్తి కలిగినట్టు ఉంది, త్వరలోనే కేంద్ర క్యాబినెట్ లోకి ఆయన అడుగుపెట్టే ఆలోచనలో ఉన్నాడా అనే సందేహాలు వ్యక్తం చేస్తూ గతం లో కొంతమంది విశ్లేషకులు కామెంట్స్ చేశారు.జనసేన పార్టీ ఇంకా తెలుగు రాష్ట్రాల్లోనే పూర్తిగా విస్తరించలేదు. టీడీపీ, వైసీపీ పార్టీలకు ఉన్నట్టుగా క్షేత్రస్థాయిలో జనసేన కి బలమైన నిర్మాణం ఇంకా జరగలేదు, ఇక్కడే పార్టీ పరిస్థితి ఇలా ఉంటే, ఇక నేషనల్ పాలిటిక్స్ వైపు ఆలోచించడం ఏంటి?, ఇవన్నీ కేవలం పుకార్లు మాత్రమే, ఔఆం లో ఉన్నాడు కాబట్టి ఃఏఖ కి ఇతర రాష్ట్రాల్లో ప్రచారం చేసి ఉంటాడు. అంతకు మించి ఏమి లేదంటూ సోషల్ మీడియా లో పవన్ కళ్యాణ్ అభిమానులు అభిప్రాయపడ్డారు. అయితే నిన్న పవన్ కళ్యాణ్ వైజాగ్ లో తన పార్టీ కార్యకర్తలను ఉద్దేశిస్తూ దిశా నిర్దేశం చేసాడు. మూడు రోజుల పాటు పాటు సాగిన ఈ సమావేశాలు నిన్నటి భారీ బహిరంగ సభతో ముగిసింది. రాబోయే రోజుల్లో జనసేన పార్టీ ని ఎలా బలోపేతం చెయ్యాలి అనే దానిపై ఆయన తన కార్యకర్తలకు కీలకంగా సందేశం అందించాడు. సభ్యత్వం ఉన్న కొంతమంది కీలకమైన కార్యకర్తలకు నేరుగా జనసేన పార్టీ పెద్దనాయకులతో అందుబాటులోకి ఉండే వ్యవస్థ ని తీసుకొని రాబోతున్నట్టుగా ఆయన చెప్పుకొచ్చాడు.ఇక ఆ తర్వాత భవిష్యత్తులో జనసేన పార్టీ ఎలా ఎదగబోతుందో చెప్తూ, చాలా మంది ఇతర రాష్ట్రాలకు సంబందించిన వాళ్ళు నన్ను కలిసి పార్టీలో చేరుతామని, సభ్యత్వం తీసుకుంటామని చెప్పారని, కానీ కేవలం పార్టీ లో చేరడం మాత్రమే కాదు, సమస్యలపై బలంగా జనం లో నిలబడి పోరాడే శక్తి ఇతర రాష్ట్రాల్లో నన్ను అభిమానించే అభిమానుల్లో వచ్చిన రోజు కచ్చితంగా జనసేన పార్టీ గుర్తిస్తుందని, జాతీయ రాజకీయాల వైపు అప్పుడు మాత్రమే ఆలోచిస్తుందని ఆయన చెప్పుకొచ్చాడు. పవన్ కళ్యాణ్ మాట్లాడిన ఈ మాటలను చూస్తుంటే, నేషనల్ లెవెల్ లో జనసేన పార్టీ ని తీసుకెళ్లాలి అనే ఆలోచన ఆయన లో కూడా ఉన్నట్లు తెలుస్తుంది. కానీ అందుకు చాలా సమయం ఉంది. బహుశా మరో దశాబ్దం సమయం పట్టొచ్చు అంటూ సోషల్ మీడియా లో నెటిజెన్స్ మాట్లాడుకుంటున్నారు.

# కర్ణాటక సీఎం సిద్ధ రామయ్య ఆత్మీయ ఆహ్వానం మేరకు మర్యాద పూర్వకంగా కలుసుకున్న గ్లోబల్ స్టార్ రామ్ చరణ్



గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హీరోగా నటిస్తున్న పెద్ది సినిమాలోని ఒక సాంగ్ షూటింగ్ ప్రస్తుతం మైసూర్లో జరుగుతుంది. ఈ సందర్భంగా ఈ రోజు కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ ను ప్రత్యేకంగా ఆహ్వానించారు. సిద్ధరామయ్య ఆహ్వానం మేరకు రామ్ చరణ్ మర్యాద పూర్వకంగా కలుసుకుని శాలువాతో సత్కరించారు. ఈ క్రమంలో సిద్ధరామయ్య రామ్ చరణ్ ను ఆత్మీయంగా సత్కరించారు. ఈ సందర్భంగా పెద్ది సినిమా గురించి కొన్ని విశేషాలను రామ్ చరణ్ సిద్ధరామయ్యకు తెలిపారు. అలాగే సినీ అంశాలు కూడా కొన్ని వీరి మధ్య చర్చకు వచ్చాయి. జానీ మాస్టర్ కొరియోగ్రఫీ చేస్తున్న ఒక భారీ సాంగ్ షూటింగ్ ప్రస్తుతం మైసూర్ లో శరవేగంగా జరుగుతోంది. సుమారు 1000 మందికి పైగా డాన్సర్లతో ఈ సాంగ్ షూట్ చేస్తున్నారు మేకర్స్. పెద్ది సినిమాను బుచ్చిబాబు డైరెక్ట్ చేస్తుండగా వెంకట సతీష్ కిలారు వృద్ధి సినిమాస్ బ్యానర్ మీద అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ప్రతిష్టాత్మక మైత్రి మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ బ్యానర్లు సమర్పిస్తున్నాయి.

# మంచిర్యాల ఎస్ బీఐ బ్యాంకులో భారీ కుంభకోణం..

## ఏకంగా రూ.13 కోట్లు కాజేసిన సిబ్బంది! 44 మంది అరెస్ట్.

అదిలాబాద్, సెప్టెంబర్ 1, మంచిర్యాల జిల్లా చెన్నూరు పట్టణంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) బ్రాంచ్ 2లో జరిగిన భారీ మోసం స్థానికంగా సంచలనం సృష్టించింది. బ్రాంక్ క్యాషియర్‌గా పనిచేస్తున్న నరిగె రవీందర్ అనే వ్యక్తి ఏకంగా రూ.13 కోట్లకు పైగా బంగారు ఆభరణాలు, రూ.1.1 కోట్ల నగదు కాజేసి పరారయ్యాడు. ఆగస్టు 22న జరిగిన అంతర్గత ఆడిట్‌లో ఈ విషయం తేటతెల్లమైంది. ఇది జిల్లాలో ఇప్పటివరకు జరిగిన అతిపెద్ద బ్యాంకు దోపిడీల్లో ఒకటిగా నిలిచింది. ఈ వ్యవహారం వెలుగులోకి రావడంతో చెన్నూరు పట్టణంలో ఒక్కసారిగా హై టెన్షన్ వాతావరణం నెలకొంది.ఎస్‌బీఐ బ్రాంచ్ 2లో 402 మంది ఖాతాదారులకు చెందిన 20.496 కిలోగ్రాముల బంగారు ఆభరణాలు మాయమైనట్టు ఇటీవల జరిగిన ఆడిట్‌లో తేలింది. ఈ బంగారం విలువ రూ.12.61 కోట్లు. అంతేకాకుండా రూ.1.10 కోట్ల నగదు కూడా ఆగమైంది. దీంతో మొత్తం మోసం రూ.13.71 కోట్లకు చేరింది. క్యాషియర్ రవీందర్ ఈ మోసాన్ని చివరి 10 నెలల్లో విడతలవారీగా చేపట్టినట్టు పోలీసుల దర్యాప్తులో తేలింది. ఖాతాదారులు బంగారం లోన్‌ల కోసం ఇచ్చిన ఆభరణాలు, నగదు డిపాజిట్‌లను రవీందర్ బ్యాంకు రికార్డుల్లో సరిగ్గా చూపించినా.. గుట్టుచప్పుడుకాకుండా వాటిని తన జేబులోకి మళ్లించుకున్నాడు. ఆ ఆభరణాలను వేరే ప్రైవేటు బ్యాంకుల్లో మళ్లీ తాకట్టు పెట్టి, డబ్బులు దారి మళ్లించినట్టు పోలీసుల విచారణలో తేలింది. ఇలా రోజువారీగా కొంచెం, కొంచెం బంగారు తీసుకెళ్లడం వల్ల ఎవరికీ అనుమానం కలగలేదని పోలీసులు చెబుతున్నారు.రవీందర్ జైపూర్ మండల్‌లోని శెట్ పెల్లి గ్రామానికి చెందినవాడు. బ్రాంచ్‌లో క్యాషియర్‌గా పనిచేస్తూ, ఖాతాదారుల నమ్మకాన్ని దుర్వినియోగం చేశాడు. ఆడిట్ ప్రారంభమైన ఆగస్టు 22నే అతడు ఫోన్‌ను ఆఫ్ చేసి, పరారయ్యాడు. చెన్నూరు పోలీస్ స్టేషన్‌లో బ్యాంకు మేనేజర్ ఫిర్యాదు చేసిన అనంతరం తదితర సెక్షన్‌ల కింద పోలీసులు కేసు నమోదు చేశారు. మొత్తం తొమ్మిది మంది నిందితులపై కేసు దాఖలైంది. ఇందులో రవీందర్ ప్రధాన నిందితుడు. రామగుండం కమిషనర్ ఆంబర్ కిషోర్ ఝా, పోలీస్ బృందాలు సీసీటీవీ ఫుటేజ్‌లు, ట్రాన్సాక్షన్ లాగ్‌లు, ఫింగర్‌ప్రింట్ ట్రైల్స్‌ను సేకరించించారు. చెన్నూరు పట్టణంలోని చాలా మంది రైతులు, చిన్న వ్యాపారులు ఈ బ్రాంచ్‌లో బంగారం లోన్‌లు తీసుకున్నారు.

రామగుండంలో తీవ్ర దుమారం రేపిన చెన్నూరు ఎస్ బీఐ బ్రాంచ్ అధికారుల కుంభకోణం కేసును పోలీసులు ఎట్టకేలకు చేధించారు. కేసులో కీలక నిందితుడిగా ఉన్న బ్యాంక్ క్యాషియర్ రవీందర్ సహా 44 మందిని పోలీసులు అరెస్టు చేశారు. నిందితులలో బ్యాంక్ మేనేజర్, ఔట్సోర్సింగ్ ఎంప్లాయ్ తో పాటు పలువురు ప్రైవేట్ గోల్డ్ లోన్ కంపెనీ ఉద్యోగులు ఉన్నారు. నిందితుల నుండి మొత్తం 15.237 గ్రాములు బంగారు ఆభరణాలు, ఒక లక్ష 61 వేల 730 రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నారు. ఆ తర్వాత వారిని మీడియా ముందు హాజరుపర్చారు రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ మాట్లాడుతూ.. ఆన్లైన్ బెట్టింగ్ కు అలవాటు పడిన ప్రధాన నిందితుడు రవీందర్, తాను పనిచేస్తున్నఎస్ బీఐ లోని 402 గోల్డ్ లోన్ ఖాతాలకు చెందిన 21 కిలోల బంగారు ఆభరణాలను దొంగిలించి వాటిని ప్రైవేటు గోల్డ్ లోన్ కంపెనీలలో తాకట్టు పెట్టినట్లు సీపీ తెలిపారు. ఈ ఆభరణాల తాకట్టుకు పెట్టగా వచ్చిన సొమ్మును రవీందర్.. వారి బంధువులైన 60 మందికి పైగా అకౌంట్లకు బదిలీ చేసినట్టు తెలిపారు. తర్వాత అదే డబ్బును అతను బెట్టింగ్ కోసం వినియోగించినట్టు తెలిపారు.అంతేకాకుండా రవీందర్ మరికొన్ని ఫేక్‌లోన్ అకౌంట్లను కూడా క్రియేట్ చేసి.. సుమారు. 1.58 కోట్లు బ్యాంకు నుండి కాజేసినట్లు గుర్తించారు. నిందితుల నుండి పూర్తిస్థాయి రికవరీ కోసం ప్రయత్నం చేస్తున్నామని.. బాధితులందరికీ న్యాయం చేసేలా కృషి చేస్తామని సిపి భరోసా ఇచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఈ కేసును చేధించేందుకు ప్రత్యేక బృందాలను నియమించి.. నిందితులను పట్టుకున్నట్టు పోలీసులు తెలిపారు.

# ఎమ్మెల్యే పేరుతోనే దందాలు

వరంగల్, సెప్టెంబర్ 1,ఉమ్మడి వరంగల్ జిల్లా వర్ధన్నపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే నాగరాజు ఇప్పుడు అదే పరిస్థితి ఎదుర్కొంటున్నారంట. ఆ ఎమ్మెల్యే చుట్టూ చేరిన అనుచరగణం తీరుతో ఆయన అభాసుపాలవుతున్నారట. ఇంతకీ ఎవరు ఎమ్మెల్యే నాగరాజుకి ఆ పరిస్థితి ఎందుకొచ్చింది? ఆయన చుట్టూ జరుగుతున్న గూడుపుఠాణి ఏంటి..? వర్ధన్నపేటలో ఆరూరి రమేష్‌పై విజయం సాధించిన నాగరాజు. వరంగల్ జిల్లాలోని వర్ధన్నపేట కాంగ్రెస్ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు తన తొలి ప్రయత్నంలోనే బలమైన బీఆర్ఎస్ అభ్యర్థి ఆరూరు రమేష్‌తో తలపడి గెలిచారు. దాంతో తర్వాత చాలామంది ద్వితీయ శ్రేణి బీఆర్ఎస్ నాయకులు నాగరాజు చెంతన చేరారు. ఎన్నికల ముందు నుంచి నాగరాజు గెలుపు కోసం పని చేసిన నేతలను కాదని తామే అన్నింటా ఆధిపత్యం చూపించే ప్రయత్నం చేస్తున్నారు. దీంతో రాజకీయంగా తొలి అడుగులు వేస్తున్న నాగరాజును వలస నేతలు తమకు అనుకూలంగా మార్చుకునే ప్రయత్నం చేస్తున్నారని కాంగ్రెస్ శ్రేణుల్లో చర్చ జరుగుతోంది. అంతేకాదు, ఎమ్మెల్యే తమ మాట జవదాటడని చెప్తూ.. ఇష్టారీతిన సెటిల్మెంట్లకు పాల్పడుతున్నారనే ఆరోపణలు గుప్పుమంటున్నాయట. పర్వతగిరి మండలానికి చెందిన ఓ నాయకుడు తన గ్రామంలోని సివిల్ పంచాయతీలలో తల దూర్చి ఇరువర్గాల నుండి లక్షల రూపాయలను సెక్యూరిటీ డిపాజిట్ల పేరుతో వసూలు చేస్తున్నారట. మరోవైపు నియోజకవర్గ పరిధిలో పనిచేస్తున్న ఎస్సైలు సైతం నిబంధనలను అతిక్రమించి ఇష్టారీతిన వ్యవహరిస్తున్నారని ఆరోపణలో వినిపిస్తున్నాయట. వర్ధన్నపేటలో ఓ ఎస్ఐపై కమిషనర్‌కు ఫిర్యాదు. ఎమ్మెల్యే నాగరాజు పోలీస్ కమిషనర్ గా రిటైర్ కావడం, పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో సంబంధాలు ఉండడంతో? తాము ఏం చేసినా చెల్లుతుందనే ధీమాతో కొంతమంది ఎస్ఐలు అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారట. వర్ధన్నపేటలో ఓ ఎస్ ఐ, తన పరిధిని అతిక్రమించి స్టేషన్‌కు వచ్చిన బాధితులను బెదిరించడం, ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు నమోదు చేయడంతో పోలీస్ కమిషనర్ కి వరుస ఫిర్యాదులు వెళ్లాయట. దీంతో కొద్ది రోజుల క్రితమే ఆ ఎస్సైపై వరంగల్ పోలీస్ కమిషనర్ బదిలీ వేటు వేశారు. పర్వతగిరి సర్కిల్ పరిధిలో పనిచేస్తున్న మరో ఎస్సై అక్రమ ఇసుక రవాణాకి వంత పాడుతూ.. నెలవారి వసూళ్లు చేపడుతున్నారనే ఆరోపణలు ఉన్నాయట. ఎమ్మెల్యే నాగరాజు తమ డిపార్ట్‌మెంట్ నుండే వచ్చారు కాబట్టి?తాము ఏం చేసినా, అడిగేవారు లేరని ప్రచారం చేసుకుంటుండడంతో బాధితులు ఎవరు ఎమ్మెల్యేకు పోలీసుల తీరుపై ఫిర్యాదు చేసేందుకు సాహసించడం లేదనే టాక్ వినిస్తోంది. నాగరాజు గూటికి చేరిన మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్ అనుచరులు. గతంలో కాంగ్రెస్ పార్టీ నుండి ఎమ్మెల్యేగా గెలిచిన కొండేటి శ్రీధర్ అనుచరులుగా పనిచేసిన హసన్పర్తి, పర్వతగిరి, మడికొండ మండలాలకు చెందిన కొత్తపల్లి నాయకులు ఇప్పుడు ఎమ్మెల్యే నాగరాజు అనుచరులుగా మారిపోయారు. కొండేటి శ్రీధర్ వెనకే ఉంటూ అక్రమాలకు పాల్పడి కోట్లల్లో వెనకేసుకున్న ఆ నేతలు ఐదేళ్లలో.. కొండేటి శ్రీధర్ రాజకీయ భవిష్యత్తుకు సమాధి కట్టారనే టాక్ నియోజకవర్గంలో ఉందట. ప్రస్తుతం ఆ నాయకులే ఇప్పుడు నాగరాజు చెంతన చేరారని కాంగ్రెస్ పార్టీ అభిమానులు గుసగుసలాడుకుంటున్నారు. పర్వతగిరి మండలానికి చెందిన ఓ నాయకుడు సెటిల్మెంట్ల దందాకు తెరలేపి, ఎమ్మెల్యేని కూడా పంచాయతీలు చేయమంటురని స్థానికంగా ప్రచారం జరుగుతోంది. పంచాయతీ సెటిల్ కావాలంటే? తాను చెప్పినన్ని డబ్బులు ముట్ట చెప్పాలని బెదిరింపులకు దిగుతున్నారట. ఓ నాయకుడు గత ఆరు నెలల కాలంలోనే పంచాయతీ జమానత్ పేరుమీద బాధితుల వద్ద 80 లక్షలకు పైగా వసూలు చేశారట. మరో నాయకుడు, అమాయకుల ఇండ్ల స్థలాలను అసైన్డ్ భూములు అని బెదిరిస్తూ లక్షల్లో డబ్బులు డిమాండ్ చేస్తున్నాడట. ఈ విషయంపై కొంతమంది బాధితులు స్వయంగా జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదులు సైతం చేశారు. అయితే ఇలాంటి వారు ఎమ్మెల్యే సపోర్టుతోనే ఇలా బరితెగించారని గ్రామాలలో చర్చ జరుగుతుంది. అక్రమాలు ఎమ్మెల్యేకి తెలియదంటున్న కాంగ్రెస్ శ్రేణులు. నియోజకవర్గ వ్యాప్తంగా ద్వితీయ శ్రేణి నాయకులు చేస్తున్న సెటిల్మెంట్లు, ఎమ్మెల్యే నాగరాజు దృష్టికి రావట్లేదని.. బాధితులు నేరుగా ఎమ్మెల్యే వద్దకు వస్తే, ఆ నాయకులను పార్టీలోంచి వెళ్లగొడతారని కొంతమంది కాంగ్రెస్ శ్రేణులు చెప్పుకుంటున్నారు. కానీ, తన పేరు బదనాం చేస్తున్న నాయకుల గురించి ఎమ్మెల్యే నాగరాజుకు చెప్పేందుకు మాత్రం నాయకులు ససేమిరా అంటున్నారట. క్షేత్రస్థాయిలో జరుగుతున్న విషయాలు ఎమ్మెల్యే దృష్టికి రాకపోవడంతోనే కొంతమంది జాదూగాళ్లు గ్రామాలలో రెచ్చిపోతున్నారని సీనియర్ కాంగ్రెస్ శ్రేణుల్లో చర్చ జరుగుతోంది.తొలిసారి ఎమ్మెల్యే కావడంతోనే ఎవరిని నమ్మాలో, ఎవరిని తన అనుచరులుగా చేర్చుకోవాలో తెలియక ఎమ్మెల్యే సతమతమవుతున్నారని రాజకీయ పండితులు భావిస్తున్నారు. ఇదే అదనుగా కొంతమంది ద్వితీయ శ్రేణి నాయకులు, అధికారులు తమ ఇష్టా రీతిన ప్రవర్తిస్తూ.. ఎమ్మెల్యే నాగరాజు పేరును డీ–ఫేం చేస్తున్నారని అంటున్నారు. ఆ క్రమంలో ఇటీవల ఓ నాయకుని అక్రమ వసూళ్ల దందాపై బాధితులు ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేయడంతో? అతనిని దూరం పెట్టినట్లుగా తెలుస్తోంది. జనహిత పాదయాత్ర కార్యక్రమానికి సైతం ఆ నాయకుని దూరంగా పెట్టారట. ఈ ఘటనతో నియోజకవర్గంలోని గ్రామాలలో జరుగుతున్న విషయాలు ఎమ్మెల్యే దృష్టికి వెళ్లట్లేదని అందుకే కొంతమంది నేతలు గ్రామాలపై పడి దోచుకుంటున్నారని తాజాగా చర్చ జరుగుతోంది. ఏది ఏమైనా నియోజకవర్గ ప్రజలకు ప్రతినిధిగా ఉన్న ఎమ్మెల్యే తన చుట్టూ ఉన్న నాయకుల వ్యవహార శైలిపై నిఘా ఉంచాల్సిన అవసరం ఉందని ప్రజలు సూచిస్తున్నారు.

లేకుంటే అవినీతి అక్రమాలకు పాల్పడుతూ ఎమ్మెల్యే పేరుని బదనాం చేసి, ఆయన పొలిటికల్ కెరీర్ ని డామేజ్ చేస్తారని రాజకీయ విశ్లేషకులు సలహాలిస్తున్నారు

# చిరుద్యోగి శస్త్ర చికిత్సకు వెస్సో అరవై వేల సహాయం

**ఒంగోలు సెప్టెంబర్ 1 ప్రజాబలం ప్రతినిధి:** చిరుద్యోగి శస్త్ర చికిత్సకు వెస్సో అరవై వేల సహాయం అందించి తన దాతృత్వాన్ని చాటుకుంది.ఒంగోలు నివాసి లక్కవరపు ప్రసన్నాంజనేయులు (50) ఫైబర్ నెట్‌లో దినసరి వేతనానికి పని చేస్తూ కుటుంబ జీవనం కొనసాగిస్తున్నారు. సుమారు నాలుగు నెలల క్రితం జరిగిన ఒక రోడ్డు ప్రమాదం లో ఆయన చేతి ఎముక మూడు చోట్ల విరిగినది. ప్రమాదంలో మెదడుకు క్లాట్ ఏర్పడిన కారణంగా చేయి స్పర్శను కోల్పోయింది. నడుము మరియు కాలి నుండి ఎముకను తీసి చేతికి అమర్చడం జరిగింది. స్థానిక సంఘం వారి ఆర్థిక సహాయంతో మొదటి సర్జరీ చేయించినప్పటికీ, సర్జరీ విజయవంతం కాకపోవడం వలన, మరొకసారి చేతికి సర్జరీ, ఆ పిదప ఆరు నెలల పాటు ఫిజియో థెరపీ చేయవలసి ఉంది.ప్రసన్న ఆంజనేయులు గత నాలుగు నెలలుగా మంచానికే పరిమిత మయ్యారు. తిరిగి కోలు కొనటానికి మరొక ఆరు నెలల సమయం పడుతుంది. కుటుంబం లోని ఏకైక సంపాదనాపరుడు మంచానికి పరిమితం కావడంతో, ఆదాయం లేక ఆ కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటూ, ప్రసన్న ఆంజనేయులు శస్త్ర చికిత్స కూడా వాయిదా వేయడం జరిగింది.ప్రసన్న ఆంజనేయులు తనకు జరగబోయే తదుపరి శస్త్ర చికిత్స కొరకు ఆర్థిక సహాయం చేయమని, స్థానిక నాయకుల ద్వారా వెస్సో ని ఆశ్రయించారు. వెస్సో ట్రస్టీలు గౌరవ దాతల సహకారంతో ప్రసన్న ఆంజనేయులు కు 60,000/–ల రూపాయలు అందజేశారు. ఈ సందర్భంగా వెస్సో ట్రస్ట్ అధ్యక్షులు బంగారు తాతారావు మాట్లాడుతూ ఆదాయం లేక, తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్న చిరుద్యోగి ప్రసన్నాంజనేయులు శస్త్రచికిత్స కు సహాయం చేసి ఆదుకొన్న గౌరవ దాతలకు పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదములు తెలిపారు

# జలియన్ వాలాబాగ్‌ను తలపించిన పరకాల మారణ హోమం

దేశమంతా స్వాతంత్ర దినోత్సవ సంబరాలు జరుపుకుంటూ ఉంటే, తెలంగాణ రాష్ట్రం మాత్రం నిజాం నిరంకుశ పాలనలో మగ్గిపోతోన్న సమయమది. బానిస బతుకులతో తెలంగాణ ప్రజల రక్తం ఉడికిపోయిన కాలమది. తెలంగాణ సాయుధ పోరాటంగా మొదలైన పోరు బాట, చాకలి ఐలమ్మతో మొదలైన తిరుగుబాటు, పేద రైతులు భూమి కోసం, భుక్తి కోసం జరిగిన పోరులో ఎందరో బలైన సందర్భమది. స్వాతంత్ర్యం వచ్చాక హైదరాబాద్ సంస్థానం భారత దేశంలో విలీనం చేసే క్రమంలో ఎన్నో ఘటనలు జరిగిన నేపథ్యమది. 76 ఏళ్ళ క్రితం నిజాం నిరంకుశ పాలనను వ్యతిరేకిస్తూ, దేశ సాధికారికతను, సార్వభౌమాధికారికతను ప్రకటించే చర్యగా జాతీయ పతాకాన్ని ఎగుర వేసే క్రమంలో రజాకార్ల కాల్పులకు పోరాట యోధులు బలైన దుర్ఘటన అది. 1947లో భారత్‌కు స్వాతంత్ర్యం వచ్చాక, నిజాం రాజ్యంలోనూ జాతీయ పతాకం ఎగురవేసేందుకు ప్రయత్నాలు జరిగాయి. వాటిని అణగ దొక్కేందుకు రజాకార్లు ఎన్నో అకృత్యాలకు పాల్పడ్డారు. ఈ క్రమంలో తెలంగాణ వ్యాప్తంగా వందల మంది ప్రాణాలు కోల్పోయారు. వాళ్ల వీరోచిత పోరాటానికి నిలువెత్తు నిదర్శనం వరంగల్ జిల్లా పరకాలలో రజాకార్లు జరిపిన మారణ హోమం. జలియన్ వాలాబాగ్ ఘటనను తలపించేలా, పరకాలలో జరిగిన మారణ హోమం, పోరుగడ్డ మీద పరకాల వీరులు చిందించిన నెత్తుటి జ్ఞాపకం. భారత దేశానికి 1947 ఆగస్టు 15 న స్వాతంత్ర్యం వచ్చింది.. కానీ తెలంగాణ ప్రాంతం మాత్రం నిజాం, రజాకార్ల పాలనలోనే ఉంది. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా తెలంగాణ ప్రాంతంలో తిరుగుబాటు మొదలైంది. 1945-46 ... తెలంగాణ ప్రాంతంలో సాయుధ రైతాంగ పోరాటం జరుగుతున్న కాలం అది. వెట్టి చాకిరికి వ్యతిరేకంగా, భూమి కోసం దొరలపైన కమ్యూ నిస్టులు, కాంగ్రెస్ నేతల అధ్వర్యంలో పోరు తీవ్ర స్థాయిలో జరుగుతోంది. నిజాం తన అధికారం చేజారుతోందని భావించి, ప్రైవేటు సైన్యమైన రజాకార్లను ఖాసిం రిజ్వీ నాయకత్వంలో నియమించారు. రజాకార్ల ఆగడాలకు వ్యతిరేకంగా తెలంగాణ గ్రామాల్లోని ప్రజలు సాయుధ పోరు బాట పట్టారు. 1947 ఆగస్టు 15న బ్రిటీష్ పాలన నుంచి భారత్‌కు స్వాతంత్ర్యం వచ్చింది. ఈ నేపథ్యంలో సెప్టెంబర్ 2న పరకాలలో జాతీయ పతాకం ఎగుర వేయలని నిర్ణయించారు. పోలీసులు వరంగల్ జిల్లాలో అన్ని సమావేశాలను నిషేధించారు. సెప్టెంబర్ 2న జాతీయ పతాకం ఎగుర వేసేందుకు సమీప గ్రామాల నుండి 1,500 మందికి పైగా ప్రజలు వచ్చారు. వందల సంఖ్యలో జనాలు పరకాల లోని చాపల బండ చేరుకున్నారు. ఆ సమయంలో అక్కడకు వచ్చిన రజాకార్లు కత్తులు, బరిసెలు, తల్వార్లతో ఉద్యమకారులను వెంబడించి విచక్షణా రహితంగా నరికివేశారు. రజాకార్ల కాల్పుల్లో అక్కడికక్కడే 15 మంది మృతి చెందారు. 22మంది అసువులు బాసారు. వేలాదిమంది క్షత గాత్రులయ్యారు. రాత్రికి రాత్రి రజాకార్లు ఇళ్లలోకి చొరబడ్డారు. ఆడవారిపై అత్యాచారాలు చేశారు. అంతే కాదు పరకాలకు దగ్గరలోనే ఉన్న రంగాపూరు గ్రామంలో జెండా ఎగురవేసే ప్రయత్నం చేసిన ముగ్గురిని చెట్టుకు కట్టేసి కాల్చేశారు. బెహరాన్ పల్లిలో కూడా రజకార్లు మారణకాండ సృష్టించారు. ఉద్యమ కారులు ఆకుతోట మల్లయ్య, వడ్డెపల్లి వీరయ్య, రాజా మహ్మద్‌లను రంగాపురంలో చెట్టుకు కట్టి ఊచకోత కోసి కాల్చి చంపేశారు. నాటి రజాకార్ల దురాఘాతానికి వందలాదిమంది చనిపోయారని ప్రచారంలో ఉన్నా.. 96 మంది చనిపోయినట్టు అప్పటి ప్రభుత్వం ప్రకటించింది. 1947, సెప్టెంబర్ 2న జరిగిన ఈ దురాగతం అప్పట్లో దేశవ్యాప్తంగా సంచలనమైంది. నిజాం నిరంకుశపాలన కూల్చి వేయడానికి నాంది పలికింది. 1948 సెప్టెంబరు 13న ప్రారంభమైన ఆపరేషన్ పోలో, సెప్టెంబర్ 17న నిజాం సైన్యం లొంగిపోవడంతో ముగిసింది. హైదరాబాద్ సంస్థానాన్ని భారత ప్రభుత్వం స్వాధీనం చేసుకుంది. మాజీ ప్రధానమంత్రి పీవీ నరసింహారావు పరకాల ఘటనను దక్షిణాది జలియన్ వాలాబాగ్‌గా వర్ణించారు. మాజీ గవర్నర్ చెన్నమనేని విద్యాసాగర్ రావు కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రిగా ఉన్న సమయంలో ఆయన తల్లి చెన్నమనేని చంద్రమ్మ జ్ఞాపకార్థంగా పరకాలలో 1998లో పరకాలలో అమరధామం పేరిట ఓ నిర్మాణం చేపట్టారు. జలియన్ వాలాబాగ్ ఘటనను తలపించే పరకాల నెత్తుటి జ్ఞాపకమే అమరధామం. దాన్ని బీజేపీ సీనియర్ నేత లాల్ కృష్ణ అద్వానీ ఆవిష్కరించారు. ఏటా అమరధామం వద్ద స్థానిక ప్రజలు అమరవీరులకు నివాళులు అర్పిస్తారు.

# జన హృదయ నేత వై.యస్

యెడుగూరి సందింటి రాజశేఖరరెడ్డి (జూలై 8, 1949 - సెప్టెంబర్ 2, 2009) ఆంధ్ర ప్రదేశ్ 16వ ముఖ్యమంత్రిగా, కాంగ్రెస్ పార్టీ నాయకునిగా, ప్రత్యేక గుర్తింపు పొందిన జన హృదయ నేత. తల పండిన నేతలను తల దన్నిన వ్యూహ రచనా దురంధరుడు ఆయన. మునిగి పోతున్న కాంగ్రెస్ నావను ఒంటి చేత్తో దరికి చేర్చిన రథ సారథి ఆయన. రాజకీయాలకు సరి కొత్త అర్థం చెప్పిన చాణక్యుడు వై.యస్...రాజశేఖర్ రెడ్డి 1949 జూలై 8న జమ్మల మడుగు లోని సి.ఎస్.ఐ. కాంప్‌బెల్ మిషన్ ఆసుపత్రిలో జన్మించా డు. ఆయన తల్లిదండ్రులు జయమ్మ, రాజారెడ్డి. ఆయన తండ్రి బళ్ళారిలో కాంట్రాక్టరుగా పనిచేస్తుండటం వల్ల ఆయన పాఠశాల చదువంతా బళ్ళారి లోని సెయింట్ జాన్స్ పాఠశాలలో సాగింది. ఆ తర్వాత విజయవాడ లయోలా కళాశాలలో చేరారు. 1972లో గుల్బర్గా విశ్వ విద్యాలయం నుంచి వైద్య విద్యలో పట్టా పుచ్చు కున్నారు. గుల్బర్గాలోని మహాదేవప్ప రాంపూరే వైద్య కళాశాలలో వైద్యవృత్తిని అభ్యసిస్తుండగానే కళాశాల విద్యార్థి సంఘానికి అధ్యక్షు డిగా వ్యవహరించారు. శ్రీ వెంకటేశ్వర వైద్యకళాశాల (యెస్.వి.ఆర్.ఆర్), తిరుపతి నుంచి హౌస్ సర్జన్ పట్టా పొందారు. విద్యార్థి దశ నుంచే రాజకీయాల వైపు ఆకర్షితుడైన రాజశేఖరరెడ్డి యెస్.వి.ఆర్.ఆర్ కళాశాలలో పని చేస్తుండగానే అక్కడ హౌస్‌సర్జన్ సంఘం అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. తరువాత కొద్ది రోజుల పాటు జమ్మల మడుగులోని సి.ఎస్.ఐ. కాంప్‌బెల్ ఆసుపత్రిలో వైద్య అధికారిగా పనిచేశారు. ఆ తరువాత 1973లో పులివెందులలో తండ్రి వై.ఎస్.రాజారెడ్డి పేరుతో కట్టించిన 70 పడకల ఆసుపత్రిలో వైద్యుడిగా పని చేశారు. ఆ ఆసుపత్రి ఇప్పటికీ పనిచేస్తూనే ఉంది. వాళ్ళ కుటుంబం పులివెందులలో ఒక పాలిటెక్నిక్ కళాశాల, డిగ్రీ కళాశాలను కూడా నెల కొల్పారు. తరువాత వాటిని లయోలా సంస్థలకు అప్పగిం చారు. పులివెందుల దగ్గరిలో ఉన్న సింహాద్రి పురంలో ఉన్న కళాశాలను మాత్రం ఇప్పటికీ వీరి కుటుంబమే నిర్వహిస్తోంది. కళాశాల దశ నుంచే రాజకీ యాలపై ఆసక్తి చూపిన రాజశేఖరరెడ్డి 1980-83 కాలంలో రాష్ట్ర ప్రభుత్వంలో మంత్రి పదవిని నిర్వహించారు. కడప లోక్‌సభ నియోజకవర్గం నుంచి 4 సార్లు ఎన్నికయ్యారు. పులివెందుల అసెంబ్లీ నియోజక వర్గం నుంచి 6 సార్లు విజయం సాధించారు. రాష్ట్ర శాసన సభ ప్రతిపక్ష నేతగా, రెండు సార్లు రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా పని చేశారు. 1980 నుంచి 1983 దాకా గ్రామీణాభివృద్ధి, వైద్యశాఖ, విద్యాశాఖ మొదలైన కీలకమైన మంత్రి పదవులను నిర్వహించారు. తెలుగు దేశం నేత నారా చంద్రబాబు నాయుడు మొదటగా కాంగ్రెస్ లో ఉన్నపుడు ఇరువురూ మంచి మిత్రులు. 1985 నుంచి 1998 వరకు పార్టీలో వై.ఎస్. నిత్య అసమ్మతి వాదిగా పేరు పడ్డారు. కాంగ్రెస్ ముఖ్య మంత్రులు అందరితో ఆయన పోరాటం చేయాల్సి వచ్చింది. 1989-94 మధ్య కాలంలో ముఖ్యమంత్రి కావాలని ప్రయత్నించినా సాధ్య పడలేదు. మర్రి చెన్నారెడ్డి, నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి, కోట్ల విజయ భాస్కర్ రెడ్డి వంటి నేతలతో ఆయన రాజకీయ యుద్ధమే చేశారు. వారికి వ్యతిరేకంగా క్యాంపులు నడిపారు. మర్రి చెన్నారెడ్డిని, నేదురుమిల్లి జనార్ధన్‌రెడ్డిని పదవినుండి తొలగించడానికి ప్రధాన కారణమైన హైదరా బాదు నగరంలో జరిగిన అల్లర్లలో రాజశేఖర్ రెడ్డి వర్గపు పాత్ర ఉందన్న ఆరోపణలు వచ్చాయి. అదే తాను ముఖ్య మంత్రి అయ్యేనాటికి అలాంటి శిబిరాలు లేని పరిస్థితిని సృష్టించు కోగలిగారు. రాజకీయాల్లో ముక్కు సూటి తనానికి, నిర్మొహమాట ధోరణికి రాజశేఖరరెడ్డి నిలువెత్తు నిదర్శనం. ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా వై.ఎస్.రాజశేఖరరెడ్డి రెండు సార్లు పనిచేశారు. తొలిసారి 1983 నుంచి 1985 వరకు, రెండో పర్యాయం 1998 నుంచి 2000 వరకు ఆ పదవిలో ఉన్నారు. 1999 నుంచి 2004 వరకు 11 వ శాసన సభలో ప్రతిపక్ష నేత గానూ వ్యవహ రించారు. 2003 వేసవి కాలంలో ప్రతిపక్ష నేతగా ఉన్న సమయంలో పాద యాత్ర చేపట్టి 1,467 కిలోమీటర్లు పర్యటించారు. పాదయాత్ర వలన వ్యక్తిగతంగా వైఎస్.కు మంచి జనాదరణ లభించడమే కాకుండా ఆ తదుపరి ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి దోహద పడింది. 2004 మేలో జరిగిన 12వ శాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అధిక స్థానాలు సాధించడంతో అది వరకే పార్టీలో పేరు సంపాదిం చిన వై.ఎస్. ఆర్. ముఖ్యమంత్రి పీఠాన్ని అధిష్టించారు. పాద యాత్ర వలన జనాదరణ పొందడమే కాకుండా ఎన్నికల ప్రచారంలో వ్యవసాయానికి ఉచిత విద్యుత్తు, పెండింగులో ఉన్న నీటిపారుదల ప్రాజెక్టులను పూర్తిచేయటం, జలయజ్ఞం లకు ప్రాధాన్యం ఇవ్వడంతో ముఖ్యమంత్రి పీఠం ఎక్కిన పిదప తొలి సంతకం ఉచిత విద్యుత్తు ఫైలు పైనే చేశారు. 2009 ఏప్రిల్లో జరిగిన 13వ శాసనసభ ఎన్నికలలో కూడా కాంగ్రెస్ పార్టీ మెజారిటీ స్థానాలలో విజయం సాధించడానికి కృషిచేసి వరుసగా రెండో పర్యాయం ముఖ్యమంత్రి బాధ్యతలు చేపట్టారు. 2009 ఏప్రిల్‌లో జరిగిన శాసనసభ, లోక్‌సభ ఎన్నికలలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి ముందుండి నడిపించడమే కాకుండా శాసన సభలో 156 స్థానాలతో పూర్తి మెజారిటీని సంపాదించి పెట్టారు. అదే సమయంలో లోక్‌సభ ఎన్నికలలో 33 స్థానాలలో విజయం సాధించడానికి కృషి చేశారు. వై.యస్.రాజశేఖర రెడ్డి చర్చ్ ఆఫ్ సౌత్ ఇండియా (సి.ఎస్.ఐ) అనే చర్చికి చెందిన ప్రొటెస్టెంటు క్రైస్తవుడు. ఆయన తొలిసారి ముఖ్యమంత్రి అయిన తర్వాత 2004లోనూ, మరలా 2009లోనూ కుటుంబ సమేతంగా బెత్లహేము యాత్రకు వెళ్ళి వచ్చారు. క్రైస్తవులైనా పారంపరికంగా వచ్చిన హిందూ సంప్రదా యాలని వీడలేదు. రాజశేఖరరె డ్డి తిరుమలను అనేకమార్లు సందర్శించి వెంకటేశ్వర స్వామి దర్శనం చేసుకొని పూజలు చేశారు. సెప్టెంబర్ 2, 2009 న చిత్తూరు జిల్లా పర్యటనకు అనుకూల వాతావరణంలో బయలు దేరగా ఉదయం గం.9.35 నిమిషాలకు హెలి కాప్టరుతో సంబంధాలు తెగి పోయాయి. ముఖ్యమంత్రి ఆచూకీ కోసం గాలించగా 25 గంటల తరువాత ప్రమాదానికి గురైన హెలికాప్టర్ ఆనవాళ్ళు లభించాయి. వై.ఎస్.తో సహా మొత్తం ఐదుగురు హెలికాప్టర్ ప్రమాదంలో మరణించారు. తమ అభిమాన నాయకుని మరణాన్ని జీర్ణించు కోలేక రాష్ట్ర మంతా దాదాపు 67 మంది మరణించారు. వీరిలో చాలా మంది గుండె ఆగి మరణించగా కొద్ది మంది ఆత్మహత్య చేసుకున్నారు. రాజ శేఖర్ రెడ్డి ఎన్నో పదవులు అనుభవించారు. 1975లో యవజన కాంగ్రెస్ కార్యదర్శిగాబీ 1980లో తొలి సారిగా రాష్ట్ర మంత్రి వర్గంలో గ్రామీణాభివృద్ధి శాఖా మంత్రిగాబీ 1982లో రాష్ట్ర మంత్రివర్గంలో ఎక్సైజ్ శాఖా మంత్రిగాబీ 1982లో రాష్ట్ర మంత్రివర్గంలో విద్యాశాఖ మంత్రిగా 1983లో పిసిసి అధ్యక్షుడిగా నియమించ బడ్డాడు (1985 వరకు).1998లో రెండోసారి పిసిసి అధ్యక్షుడిగా నియామకం (2000 వరకు)బీ 1999లో శాసనసభ ప్రతిపక్ష నేతగాబీ 2004లో ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి అయ్యారు. 2009లో రెండో పర్యాయం ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి అయ్యారు. ఇక 1978లో పులివెందుల నుంచి తొలిసారి శాసన సభ్యుడిగాబీ 1983లో పులివెందుల నుంచి రెండోసారిబీ 1985లో వరుసగా మూడవ సారి శాసనసభ్యుడిగా హాట్రిక్ విజయం సాధించారు.

1989లో కడప నియోజకవర్గం నుంచి తొలిసారి లొకసభ సభ్యుడిగాబీ 1991లో కడప నియోజకవర్గం నుంచి రెండో సారిబీ 1996లో వరుసగా మూడవసారి గెలుపొంది హాట్రిక్ సాధించారు. అలాగే 1998లో కడప నుంచి వరుసగా నాలుగవసారి ఎంపీగాబీ 1999లో పులివెందుల నుంచి నాలుగవ సారి ఎమ్మెల్యేగాబీ 2004లో పులివెందుల నుంచి ఐదవసారి శాసనసభ్యుడిగా విజయం సాధించారు. 2009లో పులివెందుల నుంచి రెండోసారి హాట్రిక్ విజయం, శాసన సభ్యుడిగా ఆరవసారి గెలుపొందారు.

## ఉద్యోగ ధర్మంలోనూ అత్యున్నత శిఖరాలకు...

# యాదగిరిగుట్ట దేవస్థానం ఏఈఓ గజవెల్లి రమేష్ బాబు పదవీ విరమణ





**యాదగిరికొండ ,సెప్టెంబర్ 1 ప్రజాబలం ప్రతినిధి:** యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం అభివృద్ధికి దాతల సహకారం కోసం ... సంఘం అధ్యక్షుడిగా దేవస్థానం ఉద్యోగుల ప్రయోజనాల కోసం ... జేఏసీ చైర్మన్ గా రాష్ట్ర ప్రధాన దేవాలయాల ఉద్యోగుల కోసం పాటుపడటం... ఇలా బహుముఖంగా పనిచేసి సహాయ కార్య నిర్వహణ అధికారిక గా (ఏఈఓ )గజవెల్లి రమేష్ బాబు పదవి విరమణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవస్థానం ఉద్యోగిగా మాత్రమే పదవీ విరమణ చెందానని ... తమ ఇలవేల్పు అయిన యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి సేవలో జీవితాంతం తరిస్తూనే ఉంటానని అన్నారు.

**ఎన్ ఎం ఆర్ స్థాయి నుంచి...**

1986లో నాన్ బిమస్టర్ రోల్ ( ఎన్ ఎం ఆర్ )ఉద్యోగిగా తన సేవలను ప్రారంభించిన గజవెల్లి రమేష్ బాబు పదవీ విరమణ చేసే సమయానికి (31/8/2025) దేవస్థానం సహాయ కార్యనిర్వాహణాధికారి ( ఏఈఓ ) గా... రాష్ట్ర ప్రధాన దేవాలయాల ఉద్యోగుల జేఏసీ చైర్మన్ గా ఉన్నారు..

ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా ఎన్నో సన్మానాలు ,సత్కారాలు అందుకున్నారు.. నిగర్వి, మృదుభాషి ,సదా సాటి ఉద్యోగస్తుల కోసం నిరంతర కృషి ఆయన నైజం.

**టీఎన్జీవోల సంఘంలో విలీనం...**

దేవాలయాల ఉద్యోగులను టీఎన్జీవోల సంఘంలో విలీనం చేయడంలో రమేష్ బాబు చేసిన కృషి అంతా ఇంతా కాదు.. అప్పటి టీఎన్జీవో రాష్ట్ర అధ్యక్షుడు స్వామి గౌడ్, యాదాద్రి భువనగిరి జిల్లా టీజేఏసి నాయకుడు మందడి ఉపేందర్ రెడ్డి ఈ విషయంలో తనకు సహకరించారని తెలిపారు. అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో దేవాలయ ఉద్యోగులకు పిఆర్సి, కారుణ్య నియామకాల జీవో సాధించడంలో ఆయన కృత కృతుడయ్యాడు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో సకలజనుల సమ్మెలో రాష్ట్రం లోని దేవస్థానం ఉద్యోగస్తులను ఉద్యమ బాటలో నడిపించారు. కాగడాల ప్రదర్శన, సుదర్శన హెూమం వంటి ఉద్యమాలు నడిపించారు. ఆయన ప్రతిభాపాటవాలను గుర్తించిన రాష్ట్ర టిఎన్జీవోల సంఘం వారు తమ సెంట్రల్ కమిటీలో ఉపాధ్యక్షుడిగా గజవెల్లి రమేష్ బాబుకు సముచిత స్థానం కల్పించి గౌరవించింది. రాష్ట్ర సాధన అనంతరం రెండు వేతన సవరణలు ( పి ఆర్ సి) సమకూరాయని, అలాగే గత సంవత్సరం జూలై నుంచి మరొక పి ఆర్ సి రావాల్సి ఉందని అన్నారు. దేవస్థాన ఉద్యోగస్తులకు హెల్త్ కార్డులు ఇవ్వాలన్న డిమాండ్ ప్రభుత్వ పరిశీలనలో ఉందన్నారు.

**ఎన్ఎంఆర్ ల క్రమబద్దీకరణ....**

శ్రమైక జీవన సౌందర్యం... కృషితో నాస్తి దుర్భిక్షం... అని నమ్మే గజవెల్లి రమేష్ బాబు యాదగిరిగుట్ట దేవస్థానంలో 20 సంవత్సరాలకు పైగా పనిచేస్తున్న 42 మంది ఎన్ ఎన్ ఆర్ లను క్రమబద్ధీకరించడంలో సఫలీకృతుడయ్యాడు. ఉద్యోగాలు చేస్తూ కన్ను మూసిన ఎంఎంఆర్ ల పక్షాన ఉద్యోగంలో చేరిన వారి క్రమబద్ధీకరణ ఇంకా జరగాల్సి ఉందన్నారు.

**శ్రీ లక్ష్మీనరసింహుని సేవలో....**

ఒకవైపు ఉద్యోగస్తుడిగా పని చేస్తూనే... మరోవైపు దేవస్థానం అభివృద్ధిలో భాగంగా భక్తులు, యాత్రికుల వసతి సౌకర్యం కోసం గదులు, కాటేజీల నిర్మాణం కోసం దాతల అన్వేషణలో ఇతర ఉద్యోగస్తులతో పాటు రమేష్ బాబు చేసిన కృషి మరువలేనిది అంటారు. పాత గుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానాన్ని యాదగిరిగుట్ట దేవస్థానంలో విలీనం చేయడంలో ఆయన ఎంతగానో పాటుపడ్డారు.

ఫలితంగా అక్కడ పనిచేసే దేవస్థాన ఉద్యోగులకు ప్రయోజనాలు సమకూరాయని ...దేవస్థానం కూడా క్రమంగా అభివృద్ధి చెందేందుకు దోహద పడిందని... కేడర్ స్ట్రెంత్ సాధించి తీసుకురావడంతో ఉద్యోగస్తులందరికీ ప్రయోజనాలు.. ఉద్యోగ ఫలాలు అందినాయని పలువురు ఉద్యోగస్తులు ఆయనను ఎంతగానో కొనియాడారు. మస్కట్లో (విదేశం )శ్రీ స్వామివారి కల్యాణోత్సవ నిర్వహణకు కృషిచేసి అక్కడికి వెళ్లి అందులో పాల్గొన్నారు... భద్రాచలం, శ్రీశైలం వంటి దేవస్థానం జాతరలలో... విశేష ఉత్సవాలలో ఆయన ప్రత్యేక విధులు కూడా నిర్వర్తించారు.

**సహకారం మరువలేనిది...**

పదవీ విరమణ సందర్భంగా గజవెల్లి రమేష్ బాబు దంపతులను ఉన్నతాధికారులు, సహ ఉద్యోగస్తులు ఘనంగా సన్మానించారు. ఒక ఉద్యోగస్తుడిగా, రాష్ట్ర జేఏసీ చైర్మన్ గా తనకు సహకరించిన ముఖ్యమంత్రులకు, మంత్రులకు, ఎమ్మెల్యేలకు, ప్రజాప్రతినిధులకు దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ తదితర ఉన్నతాధికారులకు, ధర్మకర్తలకు ,సహ ఉద్యోగులకు, స్నేహితులకు సదా రుణపడి ఉంటానని గజవెల్లి రమేష్ బాబు చేతులెత్తి నమస్కరిస్తూ కృతజ్ఞతలు తెలిపారు.

# ఇండియా,చైనా సంబంధాలు కొత్త దారి ?

భారత్ నుంచి వచ్చే దిగుమతులపై ట్రంప్ విధించిన 50 శాతం సుంకాల భారం అమల్లోకి వచ్చిన కొన్ని గంటల తర్వాత భారత ప్రధాని నరేంద్రమోదీ చైనాలో అడుగు పెట్టారు.ప్రస్తుతం భారత్ నుంచి అమెరికాకు ఎగుమతయ్యే వజ్రాలు, రొయ్యలు వంటి వాటిపై 50శాతం సుంకం చెల్లించాల్సి ఉంది.రష్యా నుంచి ముడి చమురు దిగుమతి చేసుకుంటున్నందుకు భారత్‌కు ఈ శిక్ష విధించినట్లు ట్రంప్ చెబుతున్నారు.భారత ఎగుమతుల లక్ష్యాలపై ట్రంప్ సుంకాలు బలమైన శాశ్వత గాయాలను మిగిల్చే ప్రమాదం ఉందని నిపుణులు చెబుతున్నారు.ఇలాంటి పరిస్థితుల మధ్య ప్రపంచంలో అత్యధిక జనాభా కలిగిన రెండు దేశాల నాయకులు తమ మధ్య వాణిజ్య సంబంధాల పునరుద్ధరణకు ప్రయత్నిస్తున్నారు.అయితే గతంలో ఈ రెండు దేశాల మధ్య సంబంధాల్లో అపనమ్మకం, సరిహద్దు వివాదాలు కీలకంగా ఉన్నాయి.సింపుల్‌గా చెప్పాలంటే, ఈ రెండు దేశాల సంబంధాల్లో ఏం జరుగుతుందనేది ప్రపంచ దేశాలకు ఆసక్తికరంగా మారింది.అమెరికా, పశ్చిమ దేశాలు భావిస్తున్నట్లు చైనాకు వ్యతిరేకంగా భారత్ ఎన్నటికీ ఒక రక్షణ కవచంగా ఉండదు. మోదీ పర్యటన కీలక మలుపును సూచిస్తుంది" అని ఆయన ఆ వ్యాసంలో పేర్కొన్నారు.భారత్, చైనా ప్రపంచ ఆర్థిక శక్తులు. ప్రపంచంలో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థల్లో చైనా రెండో స్థానంలో, భారత్ ఐదో స్థానంలో ఉన్నాయి.అయితే భారత్ సాధిస్తున్న 6 శాతం వృద్ధి రేటు, 4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ, 5 ట్రిలియన్ డాలర్ల స్టాక్ మార్కెట్ లాంటి అంశాలు భారత్ 2028కల్లా ప్రపంచంలో మూడో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుందని ఐఎంఎఫ్ అంచనా వేసింది ప్రపంచంలో అతి పెద్ద రెండు ఆర్థిక వ్యవస్థలైన అమెరికా చైనా ఎలా కలిసి పని చేస్తాయా అని చూస్తున్నప్పుడు.. రెండు, మూడో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థలు కలిసి ఎలా పని చేస్తాయా అని చూడాల్సిన సమయం వచ్చింది" అని బీజింగ్‌లోని ఉసావా అడ్వైజరీ వ్యవస్థాపకుడు కియాన్ లియు అన్నారు.అయితే ఈ రెండు దేశాల సంబంధాల్లో అనేక సవాళ్లు ఉన్నాయి.2020 జూన్‌లో గాల్వాన్ లోయలో హింసాత్మక సంఘర్షణ, రెండు దేశాల సంబంధాలను గతంలో ఎన్నడూ లేనంత క్షీణ దశకు చేర్చింది.ఇది ఆర్థిక సంబంధాల మీదనే ఎక్కువ ప్రభావం చూపింది. రెండు దేశాల మధ్య ప్రత్యక్ష విమానాల రాకపోకల్ని నిలిపివేయడం, వీసాలు, పెట్టుబడులు ఆపేయడంతో మౌలిక వసతుల ప్రాజెక్టుల నిర్మాణం మందగించింది. టిక్‌టాక్ సహా చైనాకు చెందిన 200కి పైగా యాప్‌లను భారత్ నిషేధించింది.పశ్చిమ దేశాల ఆలోచనలకు భిన్నమైన ప్రపంచ దృష్టి కోణాన్ని ప్రదర్శిస్తోన్న షాంఘై కో ఆపరేషన్ ఆర్గనైజేషన్ సదస్సులో పాల్గొనేందుకు మోదీ చైనా వెళ్లారు. ఇందులో భారత్‌తో పాటు చైనా, పాకిస్తాన్, ఇరాన్, రష్యా సభ్య దేశాలు.గతంలో భారత్ ఈ సంస్థ ప్రాధాన్యాన్ని తక్కువగా అంచనా వేసింది.ఈ సంస్థ కొన్నేళ్ల వరకు గుర్తించదగిన ఫలితాలేవీ సాధించలేదని విమర్శకులు చెబుతున్నారు.2025 జూన్‌లో జరిగిన ఎస్‌సీఓ రక్షణ మంత్రుల సమావేశంలో ఉమ్మడి ప్రకటనపై ఏకాభిప్రాయం కుదరలేదు. ఈ ప్రకటనలో పహల్గాంలో తీవ్రవాదుల దాడిపై ఎటువంటి ప్రస్తావన లేకపోవడంతో భారత్ అభ్యంతరాలు వ్యక్తం చేసింది.అయితే దిల్లీ, వాషింగ్టన్ మధ్య సంబంధాలు క్షీణించడంతో భారత్ మళ్లీ షాంఘై సహకార సంస్థ ప్రాధాన్యాన్ని గుర్తించేలా చేసిందని నిపుణులు చెబుతున్నారు.అదే సమయంలో ట్రంప్ సుంకాల దాడితో ఆసియాన్ దేశాల మధ్య స్నేహపూర్వక సంబంధాల ప్రాధాన్యాన్ని చైనా గుర్తించింది.2024 అక్టోబర్‌లో రష్యాలో జరిగిన బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశంలో మోదీ చివరిసారిగా జిన్‌పింగ్, వ్లాదిమిర్ పుతిన్‌లను కలిశారు. త్వరలో చైనా, భారత్‌తో త్రైపాక్షిక చర్చలు జరుగుతాయని ఆశిస్తున్నట్లు రష్యన్ రాయబార కార్యాలయ అధికారులు తెలిపారు.చైనా తయారీ నైపుణ్యం, భారత్ సేవా రంగ బలాలు, రష్యా సహజ వనరులనుఉపయోగించుకోవడం ద్వారా ఈ మూడు దేశాలు అమెరికాపై ఆధారపడటాన్ని తగ్గించుకోవచ్చు" అని బాజపేయీ తన వ్యాసంలో రాశారు.

భారత్ ఉత్పత్తి, తయారీ రంగంలో చైనా మీద ఆధారపడుతోంది. ఎందుకంటే భారత్‌లో తయారవుతున్న అనేక వస్తువుల ముడి పదార్థాలు చైనా నుంచే దిగుమతి అవుతున్నాయి. ఆ వస్తువుల మీద దిగుమతి సుంకాలు తక్కువగా ఉండాలని భారత్ ఆశిస్తోంది.చైనా సరఫరా వ్యవస్థలతో ఆగ్నేయాసియా దేశాలు పొందుతున్న ప్రయోజనాలను పొందడంలో భారత్ అనుసరిస్తున్న కఠిన పారిశ్రామిక విధానాలు అడ్డంకిగా మారాయని నిపుణులు చెబుతున్నారు.చైనాతో భారత్ భాగస్వామ్యం కోరుకోవడంలో బలమైన కారణం ఉందని, భారత్ మరిన్ని ఎలక్ట్రానిక్స్ తయారీకి ప్రయత్నిస్తోందని ఆసియా డీకోడెడ్ పరిశోధన సంస్థ వ్యవస్థాపకురాలు ప్రియాంక కిషోర్ అన్నారు.చైనా నుంచి వచ్చే వీసా అభ్యర్థనలను భారత్ త్వరగా ఆమోదించాలి. అప్పుడే ఇది చైనాకు సులభమైన విజయం అవుతుంది. ప్రత్యక్షంగా లేదా పెట్టుబడుల ద్వారా భారత మార్కెట్లలోకి ప్రవేశించాలని చైనా భావిస్తోంది. ఇదే జరిగితే భారత్‌లో తగ్గుతున్న అమెరికన్ పెట్టుబడుల లోటును పూడ్చుకోవచ్చు" అని ప్రియాంక కిషోర్ అభిప్రాయపడ్డారు."140 కోట్ల మందికి తమ ఉత్పత్తులను అమ్మే అవకాశాన్ని బీజింగ్ స్వాగతిస్తుంది" అని ఆమె చెప్పారు.రెండు దేశాల మధ్య సంబంధాల్లో ఉన్న సంక్లిష్టత దృష్ట్యా ఒక్క సమావేశంలోనే ఏదో అద్భుతం జరిగే అవకాశం లేదు. అలాంటి అద్భుతం కోసం ఈ రెండు దేశాలు ఇంకా చాలా దూరం ప్రయాణించాలి.అయితే చైనాలో మోదీ పర్యటన అందుకు అవసరమైన ప్రారంభాన్ని అందిస్తుంది. అంతే కాకుండా భారత్‌కు ప్రత్యామ్నాయాలు ఉన్నాయనే సంకేతాన్ని వాషింగ్టన్‌కు పంపిస్తుంది.

## మా డాడీని బతికించండి.

### మా కుటుంబానికి ఆర్థిక సహాయం అందించండి

### కన్నీళ్లతో వేడుకుంటున్నా ఇద్దరు ఆడబిడ్డలు

### మానవత్వం ఉన్నవాళ్లు ఆర్థిక సాయం అందించండి అంటూ వేడుకుంటున్నారు


గోదావరిఖని : మా డాడీని బతికించండి మానవత్వం ఉన్నవాళ్లు ఆర్థికంగా సహాయం అందించి మా డాడీని బతికించి మా కుటుంబానికి భరోసా కల్పించాలని పుట్టెడు దుఃఖంతో మామిడి సంపత్ ఇద్దరు బిడ్డలు చేతులు మొక్కుతు వేడుకుంటున్నారు. గోదావరిఖని హనుమాన్ నగర్ ప్రాంతానికి చెందిన మామిడి సంపత్ కూలి పని చేసుకునేవాడు కొన్ని రోజుల క్రితం ఎవరో చేసిన తప్పుకు బలి అవుతున్నాడు. గుర్తుతెలవని వాహనము ఎదురుగా వచ్చి మామిడి సంపత్ కి యాక్సిడెంట్ చేశారు. యాక్సిడెంట్ కారణంగా మెదడులో రక్తం గడ్డకట్టుకోవడంతో అత్యవసర నిమిత్తం చికిత్స అందించడం జరిగినది. చికిత్స కోసం ఇప్పటికే 10 లక్షలు భార్యా పిల్లలు అప్పుచేసి తమ తండ్రిని కాపాడుకున్నారు. అయినప్పటికీ రోజువారి మందుల కొరకు నెలకు పదివేల రూపాయలు ఖర్చవుతున్నాయని మ తండ్రి ప్రాణాలు కాపాడాలంటూ ఆడపిల్లలు ఆర్థిక సహాయం కోసం వేడుకుంటున్నారు. మానవత్వం చాటుకునేవారు మంచి మనసున్న వారు మా తండ్రికి ఆర్థిక సహాయం చేసి మా కుటుంబాన్ని ఆదుకోవాల్సిందిగా వేడుకుంటున్నారు. అమ్మ ఆరోగ్య పరిస్థితి అంతంత.
మామిడి సంపత్ భార్య సావిత్రి ఆరోగ్య పరిస్థితి అంతంత మాత్రమే సావిత్రి కి హైదరాబాద్ నిమ్స్ లో బ్రెయిన్ ఆపరేషన్ కావడంతో కుటుంబం ఇబ్బంది పడుతున్న తరుణంలో తమ తండ్రికి ( మామిడి సంపత్ )కి ఇలా కావడం బాధాకరంగా ఉందని కూతుర్లు మనోవేదన గురి అవుతున్నారు. ౛ానవత్వం చాటుకున్న నీడ. గోదావరిఖని నీడ స్వచ్ఛంద సంస్థ గ్రూప్ సభ్యులు ప్రతినెల 100 రూపాలు జమ చేసిన వాటితో విషయం తెలిసిన వెంటనే నీడ సభ్యులు పల్లెర్ల రమేష్, రఘు బాధితుని ఇంటికి వెళ్లి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందించారు. రాజకీయ నాయకులు, స్వచ్ఛంద సంస్థలు, వ్యాపారస్తులు విద్యావంతులు మా డాడీ ని రక్షించండి అంటూ సహాయం చేయాలనుకున్నవారు 8374895243 నంబర్కు పంపించాలంటూ ఆడబిడ్డలు వేడుకుంటున్నారు.

## గుట్ట దేవస్థానం సేవలకు అంతర్జాతీయ గుర్తింపు

### కెనడాలో ఘనంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి కల్యాణోత్సవం

### గుట్ట దేవస్థానం కృషిని ప్రశంసించిన కెనడా ప్రధాని

### మంత్రి కొండా సురేఖ, ఆలయ ఈవో వెంకటరావు హర్షం




యాదగిరి కొండ సెప్టెంబర్ 1: తెలంగాణ తిరుపతిగా పేరుగాంచిన యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం సేవలకు అంతర్జాతీయ గుర్తింపు లభించింది.
ప్రస్తుతం కెనడాలో
శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి కళ్యాణోత్సవాలు కొనసాగుతున్నాయి. దేవస్థానం సేవలకు ముగ్ధుడైన కెనడా ప్రధాని మార్క్ కార్నీ తన తన ప్రశంసల లేఖలు పంపారు. కెనడా ప్రధాని ప్రశంసల పై రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ, అదేవిధంగా యాదగిరిగుట్ట దేవస్థానం ఆలయ ఈవో వెంకటరావు హర్షం వ్యక్తం చేశారు.
దీంతో తెలంగాణలోని అత్యంత ప్రతిష్టాత్మకమైన యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి టెంపుల్ సేవలకు అరుదైన అంతర్జాతీయ గుర్తింపు లభించినట్లు అయ్యింది.
కెనడాలోని శ్రీ లక్ష్మీనరసింహా స్వామి దేవాలయంలో భక్తులకు అందుతున్న సేవలపై టెంపుల్ బోర్డును కెనడా ప్రధాని మార్క్ కార్నీ అప్రిషియేట్ చేశారు. ఈ మేరకు ఆదివారం యాదగిరిగుట్ట టెంపుల్ కు ఆయన రాసిన లేఖ చేరింది. కెనడాలోని ఒట్టవా నగరంలో గల లక్ష్మీ నరసింహా దేవాలయంలో ఇటీవల జరిగిన స్వామి వారి కళ్యాణం జరిగిన తీరుతెన్నులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. స్వామి వారి కళ్యాణం చాలా ఘనంగా వైభవముగా నిర్వహించారాని కొనియాడారు. ఈ సందర్భంగా హిందూ సంస్కృతిలోని విభిన్నత... ఆధ్యాత్మికత, ఐక్యతను ప్రశంసించారు. కెనడాలోని హిందూ భక్తులను ఐక్యంగా చేస్తూ దైవ సంబంధిత కార్యక్రమాలు నిర్వర్తిస్తున్న ఆర్గనైజర్స్‌ను ప్రత్యేకంగా అభినందించారు.
కాగా, కెనడా ప్రధాని మార్క్ కార్నీ లేఖపై రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ఆలయ ఈవో వెంకటరావు హర్షం వ్యక్తం చేశారు. శ్రీ స్వామి వారి సేవలను రానున్న రోజుల్లో మరింత భక్తులకు అందజేసేందుకు కృషి చేస్తామని ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు.
పులకించిన కెనడాలోని భక్తులు
యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి కల్యాణ మహోత్సవం కెనడా రాజధాని ఒట్టావా లో గత శనివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. తెలంగాణ బికెనడా అసోసియేషన్ (టిసిఎ)ఆహ్వానం మేరకు.... ప్రభుత్వ అనుమతులతో ఆలయ ఈవో ఎస్. వెంకట్రావు ఆధ్వర్యంలో కళ్యాణం నిర్వహించారు. ఆలయ ఏఈవో గజవెల్లి రఘు, దేవస్థానం రిటైర్డ్



ప్రధాన అర్చకులు నల్లందిగల్ లక్ష్మీనరసింహాచార్యులు కళ్యాణ మహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో హిందూ ధర్మ ప్రచారకులు మాజీ ఎంపీ చంద్ర ఆర్య, కరుణాకర్ రెడ్డి పాపల, తెలంగాణ కెనడా అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాస్ మన్యం ప్రత్యేక అతిథులుగా పాల్గొన్నారు. అక్కడి తెలుగు వారితో సహా కెన డా ప్రజలు కళ్యాణోత్సవంలో ప్రత్యక్షంగా తిలకించి పులకించిపోయారు.

## సామాజిక న్యాయం బిజెపితోనే సాధ్యం

### డా. వకుళాభరణం కృష్ణమోహన్ రావు





**హైదరాబాద్ సెప్టెంబర్ 1 (ప్రజాబలం ప్రతినిధి:** బీసీలకు నిజమైన న్యాయం చేయగల పార్టీ బీజేపీ మాత్రమే. తెలంగాణలో బీసీ రిజర్వేషన్లను మతపరమైన ముస్లిం రిజర్వేషన్లుగా మార్చే రేవంత్ ప్రభుత్వం చేస్తున్న కుట్రలను అడ్డుకునేది కూడా బీజేపీ మాత్రమేనని తెలంగాణ బీసీ కమిషన్ మాజీ చైర్మన్ డా. వకుళాభరణం కృష్ణమోహన్ రావు అన్నారు..సోమవారం బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రామచంద్రా రావు సమక్షం లో బిజెపి పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా డా. వకుళాభరణం కృష్ణమోహన్ రావు మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి అధికారికంగా జనగణనతో పాటు కులగణన చేపట్టబోతున్న ఏకైక పార్టీ బీజేపీ. నిజమైన సామాజిక న్యాయానికి పునాదులు వేస్తున్న బీజేపీలో చేరడం ప్రజలకు నిజాయితీతో సేవ చేసే అవకాశం వస్తుందనే నా విశ్వాసం" అని అన్నారు.బీసీలకు 42% రిజర్వేషన్ల విషయంలో రేవంత్ ప్రభుత్వం తప్పులు చేస్తూ మోసం చేసే ప్రయత్నం చేస్తోంది అని విమర్శించారు. ప్రధాన ప్రతిపక్షం అయిన బీఆర్ఎస్ కూడా ఈ అంశంలో నిజమైన చిత్తశుద్ధి చూపలేదని తెలిపారు. బీజేపీ మాత్రమే బీసీలకు న్యాయం చేయగలదనే నమ్మకంతోనే తాను పార్టీలో చేరినట్టు స్పష్టం చేశారు. "తర చేరిక పదవుల కోసం కాదు, సేవ కోసం. నా జీవితం అంతా బీసీల హక్కుల కోసం అంకితం" అని వకుళాభరణం తెలిపారు. ముస్లింలకు మతం ఆధారంగా ఇచ్చిన 4% రిజర్వేషన్ రాజ్యాంగ విరుద్ధమని అప్పుడే తాను గట్టిగా చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. బీసీల వాటాను కాపాడుకోవడం, కులగణన ఆధారంగా రిజర్వేషన్లు పెంపు అవసరం అని డిమాండ్ చేశారు. తెలంగాణలో ప్రారంభమైన ఈ పోరాటాన్ని ఇప్పుడు జాతీయ వేదికపై ముందుకు తీసుకెళ్తానని తెలిపారు.ఇక.. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ గారు అత్యవసర సమావేశం నిమిత్తం ఢిల్లీకి వెళ్లాల్సి వచ్చినా, ఉదయం ప్రత్యేకంగా కలసి డా. వకుళాభరణం గారికి శాలువా కప్పి అభినందించారు. ఈ నెల 3న కరీంనగర్‌లో జరగనున్న పార్టీ పదాధికారుల సమావేశానికి హాజరై, శ్రేణులకు పరిచయ కార్యక్రమంలో పాల్గొనాలని ఆయన ఆహ్వానించారని డా. వకుళాభరణం తెలిపారు.ఈ సందర్భంగా... డా. వకుళాభరణం బీసీల హక్కుల కోసం పోరాటం చేసిన విషయాలను రాజ్యసభ సభ్యుడు డా.కెలక్ష్మణ్ గారు గుర్తుచేశారు. బిజెపి ద్వారానే బీసీలకు న్యాయం జరుగుతుందని యావత్ బీసీ సమాజం అంతా నరేంద్ర మోదీ గారి నాయకత్వం పట్ల నమ్మకం, విశ్వాసంతో ఉందని లక్ష్మణ్ అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో రెండుసార్లు బీసీ కమిషన్ సభ్యుడిగా, తెలంగాణ రాష్ట్రంలో తొలి బీసీ కమిషన్ సభ్యుడిగా, అనంతరం రెండోసారి హయాంలో బీసీ కమిషన్ చైర్మన్‌గా పనిచేసిన అపార అనుభవం గల డా. వకుళాభరణం కృష్ణమోహన్ బిజెపిలో చేరిన సందర్భంగా వారిని బిజెపి కుటుంబంలోకి స్వాగతించారు. మేధావులు, సామాజిక వర్గాలు బీజేపీ సిద్ధాంతాల పట్ల ఆకర్షితులై వరుసగా పార్టీలో చేరుతున్నారని, ముఖ్యంగా కృష్ణమోహన్ గారు చేరిక పార్టీకి శక్తివంతమైన అస్త్రం అని రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య గారు అన్నారు. కృష్ణమోహన్ గారు బీసీ కమిషన్ చైర్మన్‌గా కాకముందే, 30 ఏళ్లకు పైగా బీసీల హక్కుల కోసం పోరాడిన చరిత్ర కలిగిన నాయకుడు. 1986 నుంచే అనేక ఉద్యమాల్లో కీలక పాత్ర పోషించారు. ఆయన మచ్చలేని, పవిత్రమైన నాయకత్వం మోడీ సిద్ధాంతాలతో కలసి బీజేపీకి పటిష్టతను తెస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. అనేక కుల సంఘాలు, నాయకులతో ఆయనకు మంచి సంబంధాలు ఉన్నాయని, సమాజ హితంలో ఎప్పుడూ ముందుండే వ్యక్తి అని ప్రశంసించారు. వకుళాభరణం కృష్ణమోహన్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో రెండుసార్లు బీసీ కమిషన్ సభ్యుడిగా, తెలంగాణ రాష్ట్రంలో తొలి బీసీ కమిషన్ సభ్యుడిగా, అనంతరం రెండోసారి హయాంలో బీసీ కమిషన్ చైర్మన్‌గా సేవలందించారు.. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామ్‌చందర్ రావు కండువా కప్పి స్వాగతించి, ప్రాథమిక సభ్యత్వం అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య ,జాతీయ ఓబీసీ మోర్చా అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు డా. కె. లక్ష్మణ్ , హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు పాయల్ శంకర్ , రామరావ్ పాటిల్ , డా. పాల్వాయి హరీష్ బాబు , సూర్యనారాయణ గుప్తా , మాజీ ఎంపీ సీతారాం నాయక్ , మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు , ఎంబీసీ మాజీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్ , తదితరులు పాల్గొన్నారు

## లోకల్ రిజర్వేషన్ల కేసులో తెలంగాణ ప్రభుత్వానికి సుప్రీంకోర్టులో ఊరట

### రాష్ట్రంలో 9 నుంచి 12వ తరగతి వరుసగా నాలుగేండ్లు చదివితేనే లోకల్ స్పష్టం చేసిన కోర్ట్



న్యూఢిల్లీ సెప్టెంబర్ 1 (ఎక్స్ ప్రెస్ న్యూస్ )బీ: లోకల్ రిజర్వేషన్ల కేసులో తెలంగాణ ప్రభుత్వానికి సుప్రీంకోర్టులో ఊరట లభించింది. రాష్ట్రంలో 9 నుంచి 12వ తరగతి వరుసగా నాలుగేండ్లు చదివితేనే లోకల్ అని దేశ అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. తెలంగాణలో వైద్య విద్య చదవాలనుకునే విద్యార్థులకు నాలుగేండ్ల స్థానికత తప్పనిసరి అని సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయి ధర్మాసనం తీర్పునిచ్చింది. ఈ సందర్భంగా వరుసగా నాలుగేండ్లు చదివితేనే స్థానికత రిజర్వేషన్ వర్తిస్తుందన్న తెలంగాణ ప్రభుత్వం జారీచేసిన జీవో నంబర్-33ని సమర్థించింది. గతంలో తెలంగాణ హైకోర్టు సింగిల్ జడ్జి, డివిజన్ బెంచ్ ఇచ్చిన ఉత్తర్వులను కొట్టివేసింది. 9వ తరగతి నుంచి 12వ తరగతి వరకు తెలంగాణలో చదవాల్సిందేనన్న నిబంధనను అత్యున్నత న్యాయస్థానం సమర్థించింది.









**నియోజకవర్గం దామెర మండలం ప్రతినిధి (ప్రజాబలం):** ఈరోజు ఊరుగొండ గ్రామంలో పరకాల శాసనసభ్యులు, పరకాల నిపరకాలయోజకవర్గ అభివృద్ధి ప్రదాత శ్రీ రేవూరి ప్రకాష్ రెడ్డి గారి జన్మదినం సందర్భంగా రేవూరి మిత్రమండలి పరకాల తరపున మహ అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అట్టి కార్యక్రమంలో రేవూరి మిత్రమండలి వ్యవస్థాపక అధ్యక్షులు కూనాటి రామకృష్ణారెడ్డి, ఉపాధ్యక్షులు భూపతి రమేష్ సభ్యులు వేల్పుల మధుకర్, కోల రాజు, జన్ను రాజు, ఉప్పుల రవి, చిట్ల సదానందం, ఓదెల కరుణాకర్, చెట్టుపల్లి మధుకర్, కౌడగానీ మహేందర్, లక్కిడి రవీందర్ రెడ్డి, ఒడిదోలు మనోజ్ , ఒడిదలు పవన్, దద్దు రాజు, జిట్టబోయిన రితీష్, నల్ల సాంబయ్య మరియు దామర మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కందికొండ సంపత్, నానే బోయిన నిఖిల్, నితిన్ మరియు అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు, కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# దాదా హాజత్ ఉర్సు ఉత్సవాలకు ఘనంగా ఏర్పాట్లు

- సింగూర్ గ్రామంలో ఈ నెల 5 వ తేదీ నుంచి 7 వరకు ఉత్సవాలు
- ఏర్పాట్లు పూర్తి చేస్తున్నా పీఠాధిపతి





**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** పుల్కల్ : పుల్కల్ మండల పరిధిలోని సింగూర్ గ్రామంలో ఈ నెల 5 వ తేదీ నుంచి 7 వరకు దాదా హాజత్ 80వ ఉర్సు ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు దర్గా పీఠాధిపతి మహ్మద్ అబిద్ హుస్సేన్ సత్తరుల్ ఖాద్రీ సహేబ్ ఒక ప్రకటనలో తెలిపారు. గత 80వ సంవత్సరాలుగా నిర్వహిస్తున్న ఉత్సవాలు కుల మతాలతకు అతీతంగా వేలాది మంది భక్తులు హాజరౌతారు. ఉత్సవంలో ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. దర్గాను రంగురంగుల దీపాలతో అందంగా అలంకరిస్తారు. ఎంతో పవిత్రత కల్గిన గంధం, చాదర్ ఇంటి నుండి తీసుకొని దర్గా లోకి తీసికెళ్లి కీలక ఘట్టాన్ని అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తారు. 06వ తేదిన వాలీబాల్ పోటీలు నిర్వహిస్తారు. సాయంత్రం నాతే మై ఫీల్ సమ, అన్నదాన కార్యక్రమం ఉంటుదన్నారు. ముఖ్య అతిథులు అన్నసాగర్ పీఠాధిపతి హజ్రత్ సుఫీ షా మహ్మద్ ఖలీల్ హుస్సేన్ ఉర్ఫ్ జహీద్ హుస్సేన్ సత్తరుల్ ఖాద్రీ పాల్గొంటారని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# గుట్టలో ఘనంగా ఎరుకల తెగ విమోచన దినోత్సవం

## జెండా ఎగురవేసిన తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మానుపాటి కృష్ణ



**యాదగిరిగుట్ట , సెప్టెంబర్ 1 ప్రజాబలం ప్రతినిధి:** పుణ్యక్షేత్ర పట్టణమైన యాదగిరిగుట్టలో ఆదివారం ఎరుకల తెగ విమోచన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఆల్ ఇండియా ఎరుకల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మానుపాటి కృష్ణ కుర్రు జెండా ( ఎరుకల జెండా ) ను ఆవిష్కరించారు. టిఎన్నో పోరాటాల ఫలితంగా నిర్బంధ సిటి క్రిమినల్ ట్రైబ్ యాక్ట్ ( సి టి యాక్ట్) చట్టాన్ని 1951 ఆగస్టు 31వ తేదీన భారత ప్రభుత్వం రద్దు చేసిందని గుర్తు చేశారు. అప్పటినుండి ఆగస్టు 31వ తేదీని విమోచన దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు. ఎరుకల తెగ ప్రజల సంక్షేమం అభివృద్ధి కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక పథకాలు తీసుకురావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని మానుపాటి కృష్ణ అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల నుండి గ్రామాల నుండి వచ్చిన ఎరుకల తెగ కులస్తులు పాల్గొన్నారు. జిల్లా ఉపాధ్యక్షులు, మండల అధ్యక్షులు మానుపాటి పరుశురాం, సముద్రం యాకయ్య, మండల మహిళా అధ్యక్షులు దేవరాయి మంజుల, మానుపాటి పెంటయ్య, మానుపాటి తోటరాజు, మానుపాటి వెంకటేశు, మానుపాటి చిన్న రాజు, మానుపాటి నడిపి రాజు, రుద్రాక్ష మహేష్, మానుపాటి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఓల్డ్ పెన్షన్ స్కీమ్ ను పునరుద్ధరించండి

## ఏ ఐ ఎన్ పి ఎస్ ఈ ఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి మాచన రఘునందన్



**హైదరాబాద్ సెప్టెంబర్ 1ప్రజాబలం ప్రతినిధి:** పాత పింఛను పథకం పునరుద్దరణ చేసే వరకు, విశ్రమించే ప్రసక్తే లేదని, సి పి ఎస్ ను రద్దు చేసేలా పాలకులను ఒప్పించి తీరతామని ఆల్ ఇండియా న్యూ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ దక్షిణ భారత ఇంచార్జ్ మాచన రఘునందన్ స్పష్టం చేశారు.సోమవారం నాడు ఆయన హైదరాబాద్ లో మాట్లాడుతూ..పాలకులు ఇక నైనా ఓల్డ్ పెన్షన్ స్కీమ్ ను పునరుద్ధరించి చారిత్రక, సాహసోపేతమైన నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఉద్యోగుల సొమ్ము ను షేర్ మార్కెట్ లో.. పెట్టి అక్కడ వచ్చే లాభ,నష్టాల తో పింఛను ఇవ్వాలి అనుకోవడం ఎంత వరకు భావ్యమో.. ఆలోచించించుకోవల్సిన అవసరం,ధర్మం ప్రభువుల విచక్షణ కే ఉందన్నారు. ఎన్నికల సమయంలో "సి పి ఎస్ రద్దు చేస్తాం" అని నమ్మబలికే రాజకీయ పార్టీలు, ఆ తర్వాత సి పి ఎస్ రద్దు ఊసే ఎత్తకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. "సి పి ఎస్ రద్దు చేయండి అని మహా ప్రభో" అని అడిగినపుడల్ల ఉద్యోగులను ఏదో ఒకటి చెప్పి మభ్య పెట్టే ప్రయత్నమే చేస్తూ వచ్చారని రఘునందన్ ఎద్దేవా చేశారు.పాత పింఛను పథకం పునరుద్దరణ గురించి ప్రభుత్వాలు ఇంకా కూడా మీన, మేషాలు లెక్కిస్తే..ఉద్యమం ఉదృతం చేయకతప్పని పరిస్థితులు తలెత్తే అవకాశం లేకపోలేదని రఘునందన్ అభిప్రాయపడ్డారు.

# ఇప్పటికే అణుబాంబు పేల్చాం.. త్వరలో హైడ్రోజన్ బాంబు పేలుస్తాం : రాహుల్‌గాంధీ



న్యూ డిల్లీ సెప్టెంబర్ 1 (ఎక్స్ ప్రెస్ న్యూ స్)బీఓట్ల చోరీ కి సంబంధించి తాము ఇప్పటికే అణుబాంబు పేల్చామని, త్వరలోనే మరింత శక్తిమంతమైన హైడ్రోజన్ బాంబు పేలుస్తామని కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నాయకుడు, రాయ్‌బరేలీ ఎంపీ రాహుల్ గాంధీ అన్నారు. ఆ తర్వాత ప్రధాని నరేంద్ర మోదీ గడ్డు పరిస్థితులు ఎదుర్కొంటారని చెప్పారు. 'ఓటర్ అధికార్ యాత్ర ముగింపు సందర్భంగా పట్నాలో నిర్వహించిన కార్యక్రమంలో రాహుల్ ఈ వ్యాఖ్యలు చేశారు.'రాజ్యాంగాన్ని దెబ్బతీసేందుకు బీజేపీ ప్రయత్నిస్తోంది. అందుకు మేం అనుమతించబోం. బీజేపీని అడ్డుకునేందుకే ఈ యాత్ర నిర్వహించాం. దీనికి ప్రజల నుంచి అద్భుతమైన స్పందన వచ్చింది. మహారాష్ట్రలో, కర్ణాటకలో ఓట్ల చోరీ జరిగిందని ఆధారాలతో సహా చూపించాం. ఓట్ల చోరీ అంటే.. హక్కుల చోరీ, ప్రజాస్వామ్య చోరీ, ఉపాధి చోరీ అన్నట్లే. ఈ వ్యవహారంలో త్వరలోనే హైడ్రోజన్ బాంబు పేలుస్తాం' అని రాహుల్ గాంధీ అన్నారు.అయితే 'ఓటరు అధికార్ యాత్ర' ముగింపు సందర్భంగా ఇండియా కూటమి నేతలు పట్నాలో నిర్వహించిన 'గాంధీ సే అంబేద్కర్' మార్చ్‌ను పోలీసులు మార్గమధ్యలో అడ్డుకున్నారు. దాంతో నేతలు అక్కడే ప్రసంగించారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రధాని మోదీ ఓట్ల చోరీ ద్వారా గెలవడానికి యత్నిస్తున్నారని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఆరోపించారు. ఎన్డీయే డబుల్ ఇంజిన్ ప్రభుత్వం ఓడిపోతుందని జోస్యం చెప్పారు.బీహార్‌లో త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ క్రమంలో రాహుల్ గాంధీ 'ఓటరు అధికార్ యాత్ర' చేపట్టారు. ఆగస్టు 17న ససారాంలో మొదలైన ఈ యాత్ర 25 జిల్లాల్లోని 110 అసెంబ్లీ నియోజకవర్గాల మీదుగా 1,300 కిలోమీటర్ల మేర కొనసాగింది. బీహార్‌లో ఓటర్ల జాబితా 'ప్రత్యేక సమగ్ర సవరణ' ప్రక్రియ మొదలుకొని మహిళా సమస్యలు, రైతు సమస్యలు, నిరుద్యోగం, ద్రవ్యోల్బణం, పారిశ్రామికాభివృద్ధి వంటి అంశాలను లేవనెత్తుతూ రాహుల్‌గాంధీ స్థానికులకు చేరువయ్యే ప్రయత్నం చేశారు.

# బీసీ ఉద్యమకారుడు, సామాజికవేత్త డా. వకుళాభరణం కృష్ణమోహన్ బీజేపీలో చేరిక



**హైదరాబాద్ సెప్టెంబర్ 1ప్రజాబలం ప్రతినిధి:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో రెండుసార్లు బీసీ కమిషన్ సభ్యుడిగా, తెలంగాణ రాష్ట్రంలో తొలి బీసీ కమిషన్ సభ్యుడిగా, అనంతరం రెండోసారి హయాంలో బీసీ కమిషన్ చైర్మన్‌గా సేవలందించిన డా. వకుళాభరణం కృష్ణమోహన్ గారు.. బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ ఎన్. రాంచందర్ రావు గారు, రాజ్యసభ సభ్యుడు, బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు డా. కె. లక్ష్మణ్ గారి సమక్షంలో బిజెపిలో చేరారు. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు వకుళాభరణం కృష్ణమోహన్ కు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు మాట్లాడుతూ డా. వకుళాభరణం కృష్ణమోహన్ బీజేపీలో చేరడాన్ని స్వాగతిస్తున్నామన్నారు.తెలంగాణ రాజకీయ పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని యువత, మేధావులు, మాజీ ఎమ్మెల్యేలు, ఎంపీలు బీజేపీలో చేరుతున్నారు.వకుళాభరణం కృష్ణమోహన్ బీసీ కమిషన్‌కు మూడుసార్లు సభ్యుడిగా, ఒకసారి చైర్మన్‌గా పనిచేసి ఇప్పుడు బీజేపీలో చేరారు.డా. వకుళాభరణం కృష్ణమోహన్ ఉన్నత విద్యావంతుడు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలోని ఎంబీసీ కమిషన్ చైర్మన్ గా పనిచేసిన తాడూరి శ్రీనివాస్ కూడా ఇప్పటికే బీజేపీలో చేరారు. ఇప్పుడు బీసీ కమిషన్ చైర్మన్ డా. వకుళాభరణం కృష్ణమోహన్ చేరారు.ఇది తెలంగాణలో స్పష్టమైన సంకేతం %-% బీసీలు, ఎంబీసీలు అందరూ బీజేపీతో ఉన్నారు. బీసీల హక్కులను రక్షించేది బీజేపీ మాత్రమేనన్నారు

## వాగులో చిక్కుకున్న గేదెలు రక్షించిన గంగపుత్రులు

నిర్మల్ భారీ వర్షాల నేపథ్యంలో గోదావరి కుర్రులో చిక్కుకున్న గేదెలను నది దాటించి సురక్షితంగా గ్రామానికి తీసుకొచ్చిన ఘటన నిర్మల్ జిల్లాలో చోటు చేసుకుంది.. లక్ష్మణ్ చందా మండలం మునిపెల్లి గ్రామం వద్ద గోదావరినది అవతలి వైపు చిక్కుకున్న తమ గేదెలను గంగపుత్రులు కాపాడి కుర్రు నుంచి బయటకు దాటించారు. దీంతో గ్రామస్తులు గంగపుత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మేత కోసం తమ గేదెలను గోదావరి అవతలి వైపు తీసుకెళ్లమని, భారీ వర్షం కారణంగా గోదావరి నది ఉధృతంగా ప్రవహించడంతో తమ గేదెలు ఐదు రోజులుగా అందులోనే చిక్కుకుపోగ నేడు గంగపుత్రుల సహకారంతో తమ గేదెలు బయటకు రావడంతో అటు పశువుల యజమానులు, ఇటు గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు.ొన్ని రోజుల క్రితం యధావిధిగా మేత కోసం గేదెలను గోదావరి నది ఆవలి వైపు తీసుకెళ్లగా శ్రీరాంసాగర్ ప్రాజెక్టు గేట్లు ఎత్తడంతో పశువులతో సహా కాపరులు అటువైపు చిక్కుకుపోయారు.. ఎప్పటికప్పుడు ఇద్దరు పశువుల కాపరులు నదిని ఈది బయట పడ్డారు.. శంకర్ నాయక్ అనే పశువుల కాపరిని మరుసటి రోజు ఎస్డీఆర్ఎఫ్ బృందం నది దాటించగా, గేదెలు అటువైపే ఉండిపోయాయి.. కాగా నేడు గంగపుత్రులు వాటిని నదిని దాటించడంతో పశువుల యజమానులు, గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు..

## ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 01** : ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి సంబంధిత అధికారులు సమన్వయంతో త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశం మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య,మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. మంచిర్యాల పట్టణంలోని 5వ వార్డు సాయి కుంట కాలనీవాసులు తమ కాలనీలో కోతుల బెడద అధికంగా ఉందని, పరిష్కరించాలని కోరుతూ అర్జీ సమర్పించారు.నస్పూర్ మండలం తీగల్పహాడ్ గ్రామానికి చెందిన మండ రాయమల్లు,మండ శ్రీనివాస్ లు తాము నివసిస్తున్న ఇంటికి సంబంధించి అసెస్మెంట్ రికార్డులు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. భీమారం మండలం అంకుసాపూర్ గ్రామానికి చెందిన కామెర లక్ష్మి తాను గతంలో సదరం సర్టిఫికెట్ కొరకు దరఖాస్తు చేసుకోగా 50 శాతంతో ధ్రువపత్రం మంజూరు చేసినందున దివ్యాంగ పింఛన్ రాలేదని, పింఛన్ రిజెక్ట్ అయిన వివరాలను తొలగించి భర్త మరణించినందున తనకు వితంతు పింఛన్ ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు.మందమర్రి మండలం పొన్నారం గ్రామానికి చెందిన పుప్పాల సంతోష్ గతంలో తన నాయనమ్మ పట్టాదారుల నుండి సాదా బైనమా ద్వారా భూమి కొనుగోలు చేసిందని,ఇట్టి భూమికి సంబంధించి తమకు పట్టా పాస్ పుస్తకాలు మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు.బెల్లంపల్లి మండలం అంకుశం గ్రామానికి చెందిన పిట్టల సునంద తాను వ్యవసాయ కూలీగా పనిచేసుకుంటూ జీవిస్తున్నానని, ఇందిరమ్మ ఇండ్ల మంజూరు జాబితాలో తన పేరు ఉందని, కానీ తాను ఏ విధమైన లబ్ధి పొందలేదని,తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి పట్టణం గ్రౌండ్ బస్తీకి చెందిన కుక్కల అనసూయ తాను తన తల్లితో కలిసి ఉంటున్నానని, ప్రభుత్వ పథకాలలో కంప్యూటర్, కుట్టు మిషన్ ఇతర రంగాలలో శిక్షణ పొందానని, తనకు ఉపాధి కల్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. చెన్నూరు మండలం సుద్దాల గ్రామానికి చెందిన రామగిరి కిష్టయ్య ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో తన పేరు వచ్చిందని,కానీ ఇల్లు మంజూరు కాలేదని, అనాధ అయిన తనకు ఇల్లు మంజూరు చేసి ఆదుకోవాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మందమర్రి మండలం శ్రీపతి నగర్ కు చెందిన సముద్రాల సుజాత దివ్యాంగురాలిని అయిన తనకు దివ్యాంగ పింఛన్ ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. జైపూర్ మండలం ఇందారం గ్రామానికి చెందిన దగ్గుల వేణు తమ భూమిని సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ కు బొగ్గు రవాణా చేసేందుకు రైల్వే ట్రాక్ నిర్మాణం కొరకు తీసుకోవడం జరిగిందని, ఈ సందర్భంలో ఉపాధి కల్పిస్తామని హామీ ఇవ్వడం జరిగిందని,జీవన ఆధారమైన భూమిని కోల్పోయిన తనకు ఉపాధి కల్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. దళిత సంఘాల ప్రతినిధులు బొజ్జ శరత్,నక్క శ్రీనివాస్, తీగల శ్రీనివాస్ లు జిల్లాలో దళితులపై జరుగుతున్న దాడులను అరికట్టి, ఆత్మ గౌరవాన్ని కాపాడడం కొరకు ఎస్.సి.,ఎస్.టి.మానిటరింగ్ కమిటీ ఏర్పాటు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# రైతులపై కపట ప్రేమను మానుకోండి.

**కాంగ్రెస్ పార్టీ ఎప్పుడైనా రైతుల పక్షపాతిగా ఉంటుంది.**

**2 లక్షల వరకు రైతు రుణమాఫీ తో రైతుల చరిత్రలో నిలిచిపోయింది.**

**రాజన్న సిరిసిల్ల జిల్లా ఉపాధ్యక్షుడు సంఘ స్వామి యాదవ్.**

**మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్.**




**వేములవాడ టౌన్,( ప్రజాబలం ),** బిజెపి పార్టీపై మాట్లాడే దమ్ము లేని బి ఆర్ ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం పై బురదజల్లే ప్రయత్నం చేయడం సిగ్గుచేటు అన్నారు. సాక్షాత్తు బిజెపి ఎంపీ రఘునందన్ రావు చెప్పిన మాట కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం తప్పిదం వల్లే యూరియా కొరత ఏర్పడిందని చెప్తుంటే, బారాస నాయకులకు కళ్ళు కనిపించడం లేదని వారు ప్రశ్నించారు. గతంలో బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు మీ పార్టీ పక్షాన గెలిచిన శాసనసభ్యులు రమేష్ బాబు ఈ ప్రాంతాన్ని అభివృద్ధికి నోచుకోకుండా చేసి విదేశాలలో విలాసవంతమైన జీవితాన్ని గడుపుతూ ఈ ప్రాంత వెనుకబాటుకు కారణమైన విషయం మర్చిపోయారా అని గుర్తు చేశారు. మిగులు బడ్జెట్ తో ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన ఘనత మీ కెసిఆర్ ది కాదని వారన్నారు. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వం ఏర్పడ్డ నాటి నుండి 18 నెలలలో ఈ ప్రాంతం అన్ని విధాల అభివృద్ధి జరుగుతుంటే మింగుడు పడని మీరు యూరియాను అడ్డం పెట్టుకొని రైతుల పేరిట రాజకీయ పర్వం గడపడం మానుకోండి అని మండిపడ్డారు.

మీ ప్రభుత్వ హయాంలో రైతుల చేతులకు సంకెళ్లు వేసిన సంగతి, ఆరోజు లైన్ లో నిలబడి రైతులు గుండెపోటుతో చనిపోయిన రైతులను పట్టించుకోని మీరా రైతుల గురించి మాట్లాడేదేని అన్నారు.

ఈ ప్రాంత ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ వేములవాడను అభివృద్ధి చేస్తూ మర్రిపల్లి, కరికోట సూరమ్మ ప్రాజెక్టు వంటి అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేస్తుంటే ఓర్వలేకనే ఇలాంటి తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. బర్రెల, గొర్రెల, కాళేశ్వరంలో, లిక్కర్ పైన, ఈ కార్ రేస్వంటిస్కాములతో మొత్తం రాష్ట్రాన్ని దోచుకుని రాష్ట్ర ఖజానా మొత్తం ఇతర రాష్ట్రాల్లో చెక్కుల రూపంలో పంచన ఘనుడు మీ కల్వకుంట్ల చంద్రశేఖర రావు కాదా అని వారు ప్రశ్నించారు. మీరు ఎన్ని రకాల రైతులను రెచ్చగొట్టిన మీ మాటలను నమ్మే రోజులు పోయాయని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మీ పార్టీ పూర్తిగా కనుమరుగు కావడం ఖాయమన్నారు. వచ్చే పదిహేను కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉంటారని చెప్పుకొచ్చారు. ఇప్పటికైనా రైతులను రెచ్చగొట్టడం మానుకోవాలి అని కోరారు.

ఈ కార్యక్రమంలో రుద్రంగి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బొజ్జ మల్లేశం, డైరెక్టర్ మానుపాటి పరశు రాములు, మాజీ ఉపసర్పంచ్ అక్కెనపల్లి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## 7 వ తేదీ ఆదివారం చంద్రగ్రహణం సందర్భంగా రాజన్న ఆలయం మూసివేత.

### రాజన్న భక్తులకు ఆలయ నిర్వాహకుల సూచన.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** సెప్టెంబర్ 7వ తేదీ ఆదివారం రోజున సంభవించనున్న చంద్రగ్రహణం నేపథ్యంలో ఉదయం 11:25 గంటల వరకు మాత్రమే ఆలయ సేవలు నిర్వహించబడతాయని ఆలయ కార్యనిర్వాణాధికారి ఎల్. రమాదేవి తెలిపారు. అనంతరం శ్రీ స్వామివారి ఆలయం మరియు అనుబంధ ఆలయాలు తాత్కాలికంగా మూసి వేయబడతాయి. చంద్రగ్రహణం అనంతరం తేదీ:08-09-2025 సోమవారం రోజున ఉదయం 3:45 నిమిషముల నుండి సంప్రోక్షణ కార్యక్రమం చేపట్టబడుతుంది. తదుపరి మంగళ వాయిద్యాల నడుమ సుప్రభాతం, పాతకాల పూజలు నిర్వహించి, రాజన్న భక్తుల దర్శనార్థం ఆలయం తిరిగి తెరచబడుతుంది. ఆ తర్వాత అన్ని నిత్య పూజ కైకర్యాలు యధావిధిగా జరుగుతాయని ఆలయ నిర్వహణ అధికారి తెలిపారు. రాజన్న భక్తులు ఈ విషయాన్ని గమనించి తమ దర్శన కార్యక్రమాలను తగిన విధంగా మార్పులు, చేర్పులు చేసుకోవాలని కోరారు.

## ఇల్లందకుంట ఫిషర్ మెన్ (కాంగ్రెస్) అధ్యక్షులుగా పిట్టల సతీష్ నియామకం

## జిల్లా ఫిషర్ మెన్(కాంగ్రెస్) చైర్మన్ బండి మల్లేష్



**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి సెప్టెంబర్ 1** ఇల్లందకుంట ఫిషర్మెన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు గా పిట్టల సతీష్ ను నియమించినట్లు జిల్లా ఫిషర్ మెన్(కాంగ్రెస్) చైర్మన్ బండి మల్లేష్ తెలిపారు. మండల కేంద్రంలో గల శ్రీ సీతారాముల కళ్యాణం మండపం ప్రాంగణంలో నూతన మండల అధ్యక్షులుగా నియామకమైన సీతంపేట గ్రామానికి చెందిన పిట్టల సతీష్ నియమించి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బండి మల్లేష్ మాట్లాడుతూ మండల కేంద్రంలో ఫిషరిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పైన నిరంతరం అధ్యయనం చేస్తూ ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ముదిరాజ్ లకు అనేక సంక్షేమ పథకాలను తీసుకొస్తుందని అన్నారు. మండల కేంద్రంలో గల అన్ని గ్రామాల్లో నూతన కమిటీలు ఏర్పాటు చేయాలని నూతనంగా ఎన్నికైన మండల అధ్యక్షులు సతీష్ కు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మైస ఎల్లయ్య, తుపాకుల ఐలకొమరయ్య, కట్ల కుమారస్వామి, బురుగుల రాజు ,పాశం ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘోష్ కమిషన్ పక్కా పొలిటికల్ కమిషన్: మెతుకు ఆనంద్



**వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి సాప్ టబార్ 1(ప్రజాబలం )వికారాబాద్** :డిస్టిక్ /కాళేశ్వరం ప్రాజెక్టు పైన కాంగ్రెస్ పార్టీ చేస్తున్న కుట్రలకు నిరసనగా వర్కింగ్ ప్రెసిడెంట్ కె టీ అర్ లి గారి ఆదేశాల మేరకు ఈరోజు %దీజ% కమిషన్ మాజీ సభ్యులు శుభప్రద్ పటేల్ గారు మరియు బి అర్ ఎస్ పార్టీ నాయకులతో కలిసి వికారాబాద్ జిల్లా కేంద్రంలోని బిజెర్ చౌరస్తా వద్ద నిరసన వ్యక్తం చేసిన వికారాబాద్ జిల్లా పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ ఈ సందర్భంగా ఆయన ఈ క్రింది విధంగా స్పందించారులి




కాంగ్రెస్ పార్టీ కాళేశ్వరం పైన కుట్ర చేస్తున్నది. ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలంగాణ నదీ జలాలను పక్క రాష్ట్రాలకు తరలించాలని చూస్తున్నారు.

ప్రజా సమస్యల పైన కాకుండా కేవలం కాళేశ్వరం పైన చర్చలు జరపడం మరియు సీబీఐకి కాళేశ్వరం అప్పజెప్పడం వంటివి చేసి పూర్తిగా ప్రాజెక్టును మూసి వేయడానికి ప్రయత్నం చేస్తున్నారు.బీజేపీ పార్టీ మరియు కాంగ్రెస్ పార్టీ కలిసి కాళేశ్వరంపైన చేస్తున్న ఈ కుట్రలను ప్రజలు సహించరు. ప్రజలు త్వరలో కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారు.

## మృతుడి అంత్యక్రియలకు ఎస్ కే ఆర్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సాయం




**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి సేప్టెంబర్ 1( ప్రజాబలం )) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి /మర్పల్లి మండల పరిధిలోని పంచలింగాల్ గ్రామంలో అప్పలి రాములు అనారోగ్యం తో శనివారం రాత్రి మృతి చెందాడు. అట్టి విషయం తెలుసుకున్న ఎస్ కే ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ సనగారి కొండల్ రెడ్డి రాములు అంత్యక్రియలకు 5 వేల రూపాయలు పంపగా స్థానిక మాజీ సర్పంచ్ సురేశ్ కుమార్ యాదవ్ సందే గ్రామస్తులతో కలిసి మృతురాలి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ. 5 వేల నగదును అందజేశారు. కార్యక్రమంలో ఆంజనేయులు గౌడ్, సామెల్, మల్లేశం, సంజీవ్, అశోక్, సంగయ్య, శేఖర్, నర్సింహులు, శివయ్య, రవి రషీద్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..

## అన్నం మిగిలిందా? పారా వేయకండి పంచి పెడదాం.

**రాత్రి వేళల్లో కూడా ఆగని అన్నదాన కార్యక్రమం.**

**ఒక్క పూట కూడా తిండి దొరకని అనాథలు ఎంతోమంది ఉన్నారు వారికి మిగిలిన ఆహారాన్ని అందిద్దాం. మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్.**



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** సోమవారం రోజున వేములవాడ సాయి నగర్ వినాయక మండపం దగ్గర అన్నదాన కార్యక్రమంలో భాగంగా, అన్నదాన కార్యక్రమం అనంతరం దాదాపు 200 మందికి సరిపోయే ఆహార పదార్థాలు మిగలడంతో వాటిని తీసుకువచ్చి రాజన్న ఆలయం మెట్ల వద్ద పేదలకు, రాజన్న భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, మీ ఇంట్లో గానీ, ఏదైనా శుభకార్యం లో గాని కూరగాయల భోజనం మిగిలితే, అట్టి ఆహార పదార్థాలు పడవేయకుండా, పార వేయకండి, పంచి పెడదాం. అన్న కాన్సెప్ట్ తో ముందుకు వెళ్తున్న మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులకు సమాచారం అందించాలని ట్రస్టు నిర్వాహకులు మధు. మహేష్ కోరారు.

ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మధు మహేష్, అమర్, దండు రమేష్, నలుమాసు రాజు, నేరెళ్ల రమేష్, నారెడ్డి నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# గొర్రెల కు వచ్చే జబ్బులకు నివారణ చర్యలు చేపట్టాలి

### మేకల మల్లి బాబు యాదవ్
### పశుసంవర్ధక శాఖ జెడి కు వినతిపత్రం ఇచ్చిన అఖిల భారత యాదవ మహాసభ నాయకులు



**ఖమ్మం ప్రతినిధి సెప్టెంబర్ 01 (ప్రజాబలం)** ఖమ్మం జిల్లా గొర్రెలకు సీజనల్ గా వచ్చే జబ్బుల పై నివారణ చర్యలు చేపట్టాలని, అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవాధ్యక్షులు మేకల మల్లి బాబు యాదవ్, జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య, జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ డిమాండ్ చేశారు సోమవారం నాడు జిల్లా పశుసంవర్ధక శాఖ జేడీ డాక్టర్. పురందర్ ను అఖిల భారత యాదవ మహాసభ నాయకులు గొర్రెల సమస్యలపై,మరియు జబ్బుల నివారణ చర్యలు చేపట్టాలని వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీవాలకు సీజనల్ గా ముఖ్యంగా వర్షాకాలంలో వచ్చే నీలి నాలుక, గొంతువాపు వ్యాధి, చిటుకు వ్యాధి, ఊపిరితిత్తుల నిమ్ము లాంటి అంటు వ్యాధులు ఎక్కువగా వచ్చి గొర్రెలు మరణించే పరిస్థితి ఉందని. దీనివలన గొర్రెల పెంపకం దారులు ఆర్థికంగా తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉందని వీటిపై తక్షణమే అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని, పెంపకం దారులు అమాయకత్వంతో తెలిసి తెలియక మందుల షాపులు వాళ్లు అధిక ధరలకు ఇచ్చిన మందుల్ని కొనుక్కొని తీవ్రంగా నష్టపోతున్నారని అదేవిధంగా గొర్రెల పెంపకం దారులకు జబ్బులపై అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని, నట్టల నివారణ మందులు వెంటనే పోయాలని, తదితర సమస్యలపై వినతి పత్రం సమర్పించడం జరిగిందని నాయకులు తెలిపారు. జెడి పురంధర్ ఈ సమస్యలపై స్పందించి వారం రోజులలో డి వార్మింగ్ చేస్తామని, అదేవిధంగా ప్రస్తుతం వ్యాధి నిరోధక వ్యాక్సిన్సు కార్యక్రమ%శీ% నడుస్తుందని, అవగాహన సదస్సులు కూడా ఏర్పాటు చేస్తామని తెలిపినట్లుగా వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ చేతుల నాగేశ్వరరావు, మోరి మేకల కోటయ్య తోడేటి లింగరాజు వాకధాని కోటేశ్వరరావు, వాకధాని వలరాజు బండారు ప్రభాకర్, కన్నెబోయిన రవి పల్లెబోయిన కోటేశ్వరరావు మరియు తదితరులు పాల్గొన్నా

# ప్రజావాణితో సమస్యల పరిష్కారం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మొత్తం 126 దరఖాస్తుల రాక



**రాజన్న సిరిసిల్ల జిల్లా, సెప్టెంబర్ - 01 (ప్రజాబలం ప్రతినిధి)**ప్రజావాణితో సమస్యలకు పరిష్కారం లభిస్తుందని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం ప్రజావాణి నిర్వహించి ప్రజల నుంచి కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సోమవారం అర్జీలు స్వీకరించారు. అనంతరం ఆయా సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు ప్రజావాణికి మొత్తం 126 దరఖాస్తులు వచ్చాయి.రెవెన్యూ శాఖకు 37, హౌసింగ్ శాఖకు 20, డీఆర్డీఓకు 10, జిల్లా విద్యాధికారికి 9, మున్సిపల్ కమిషనర్ సిరిసిల్ల, జిల్లా ఉపాధి కల్పన అధికారికి 7 చొప్పున, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి 5, ఎస్డీసీ, ఎస్పీ ఆఫీస్ కు 4 చొప్పున, జిల్లా పంచాయతీ అధికారి, సెస్ కార్యాలయానికి 3 చొప్పున, జిల్లా వ్యవసాయ అధికారి, జిల్లా నీటి పారుదల శాఖ అధికారి, ఎస్సీ కార్పొరేషన్, ఏ డీ ఎస్ ఎల్ ఆర్, జిల్లా ఉద్యానవన అధికారికి రెండు చొప్పున, జిల్లా వైద్యాధికారి, ఈఈ మిషన్ భగీరథ, సబ్ రిజిస్టర్ సిరిసిల్ల, ఈఈ పీఆర్, డిస్ట్రిక్ట్ మైనార్టీ ఆఫీస్, ఎంపీడీఓ తంగళ్ళపల్లి, ఇల్లంతకుంటకు ఒకటి చొప్పున వచ్చాయి.కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) గడ్డం నగేష్, సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు, వేములవాడ ఆర్డీవో రాధాభాయ్, జడ్పీ సీఈవో వినోద్ కుమార్, డీఆర్డీఓ శేషాద్రి, జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ శేషు కుమారి




**అమీర్పేట్ ( ప్రజాబలం ప్రతినిధి ) సెప్టెంబర్ 1** బల్కంపేట్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వెలసిన శ్రీ విఘ్నేశ్వరుడి సన్నిధిలో జరిగిన అన్నదాన ప్రసాద వితరణ శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న అమీర్ పేట్ డివిజన్ మాజీ కార్పొరేటర్ నామన శేషు కుమారి పాల్గొన్నారు, వారికి మండపం నిర్వాహకులు కొత్తపల్లి శంకర్ గౌడ్ పూజ కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా వారిని ఘనంగా సన్మానించి స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేశారు ఈ కార్యక్రమంలో వారితోపాటు బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు ఎం.హనుమంతరావు, సంక్షేమ సంఘం సభ్యులు, అశోక్ యాదవ్, ప్రభు గౌడ్, వనం శ్రీనివాస్, తాళ్ల రజినీకాంత్ గౌడ్, కొమ్ము రవి, కట్ట బలరాం, గోవింద్ రాజ్, నవీన్ కుమార్, బిక్షపతి గౌడ్, కొత్తపల్లి రాజు గౌడ్, శ్రీనివాస్ యాదవ్, గౌలికర్ మహేష్, తదితరులు పాల్గొన్నా

# మట్టి తరలింపు కు అవసరమైన అనుమతులు పొందాలి - జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ

### రైల్వే లైన్ నిర్మాణ పనులకు అవసరమైన మట్టి అనుమతుల పై సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్



**రాజన్న సిరిసిల్ల జిల్లా , సెప్టెంబర్-01 (ప్రజాబలం ప్రతినిధి)** జిల్లా లో రైల్వే లైన్ నిర్మాణానికి మట్టి తరలింపు అవసరమైన అనుమతులు పకడ్బందీగా పొందాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు.సోమవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో రైల్వే లైన్ నిర్మాణ పనులకు అవసరమైన మట్టి అనుమతుల పై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, రైల్వే లైన్ నిర్మాణం కోసం తంగళ్ళపల్లి మండలం అంకుసాపూర్ గ్రామం చంద్రవాగు చెరువు నుంచి లక్ష క్యూబిక్ మీటర్ల మట్టి కేటాయింపు చేయగా ఇప్పటి వరకు 90 వేల 672 క్యూబిక్ మీటర్ల మట్టి తరలింపు జరిగిందని అన్నారు.

సిరిసిల్ల లో రైల్వే స్టేషన్ నిర్మాణం, రైల్వే లైన్ నిర్మాణం కోసం సమీపంలో గల పాయింట్ నుంచి అవసరమైన మట్టి తరలింపు కేటాయింపు చేయాలని, దీనికి తగిన విధంగా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మట్టి తరలింపు కు తగిన విధంగా సినరేజి చార్జిలు వసూలు చేయాలని అన్నారు. నిర్దేశిత కేటాయింపుల మేరకు మాత్రమే మట్టి తరలింపు జరగాలని, అదనంగా మట్టి తరలించడానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ సమావేశంలో రైల్వే శాఖ ఇంజనీరింగ్ అధికారి మూర్తి కలెక్టరేట్ పర్యవేక్షకులు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి , కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

### సిరిసిల్లలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆకస్మిక తనిఖీ
### విద్యాలయం పరిసరాలు పరిశుభ్రం చేయించాలని ఆదేశాలు



**రాజన్న సిరిసిల్ల జిల్లా, సెప్టెంబర్ - 01 (ప్రజాబలం ప్రతినిధి)** ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఉపాధ్యాయులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సోమవారం ఉదయం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనం సిద్ధం చేసే గదికి వెళ్లారు. ఆహార పదార్థాలు సిద్ధం చేస్తుండగా, పరిశీలించారు. అనంతరం 6 నుంచి 10 తరగతి గదుల్లోని విద్యార్థుల ను పలు ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు. విద్యార్థులకు ఉపాధ్యాయులు పాఠ్యాంశాలు బోధిస్తుండగా, పరిశీలించారు. 10 వ తరగతి విద్యార్థులకు ఫిజిక్స్ పాఠాలు బోధించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడారు. ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, అన్ని సబ్జెక్టుల పాఠ్యాంశాలు నిత్యం చదివించాలని, రాయించాలని సాధన చేయించాలని సూచించారు. విద్యాలయం ఆవరణ నిత్యం పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని ఆదేశించారు. ఆవరణ అంతా మున్సిపల్ సిబ్బందితో శుభ్రం చేయించాలని సూచించారు.

# మంచిర్యాల అగ్రి ఎంప్లాయిస్ యూనియన్,ఫర్టిలైజర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్న ప్రసాద కార్యక్రమం







**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 01** : మంచిర్యాల జిల్లాలోని మంచిర్యాల పట్టణంలో మంచిర్యాల అగ్రి ఎంప్లాయిస్ యూనియన్,ఫర్టిలైజర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయకుని మండపం వద్ద అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించారు.సోమవారం ఈ అన్న ప్రసాద కార్యక్రమాన్ని సుమారు 1,000 పైగా ప్రసాదం స్వీకరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా మంచిర్యాల జిల్లా హిందూ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు చుంచు రాజ్ కిరణ్,మరియు జిల్లా కమిటీ నాయకులు,కార్యకర్తలు కలిసి అవటం జరిగింది.ఈ కార్యక్రమం మంచిర్యాల ఫర్టిలైజర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పాలకుర్తి నగేష్,ప్రధాన కార్యదర్శి రేణికుంట్ల శ్రీధర్,మరియు కమిటీ సభ్యులు,జిల్లాలోని ఫర్టిలైజర్ యజమాన్యులు,మంచిర్యాల అగ్రి ఎంప్లాయిస్ యూనియన్ అసోసియేషన్ అధ్యక్షుడు సదానందం,ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ ప్రోగ్రాం ఆర్గనైజేషన్ శ్రీధర్ వివిధ కంపెనీ ప్రతినిధిలు,అగ్రి ఎంప్లాయిస్ యూనియన్ సభ్యులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## కస్తూర్బా గాంధీ విద్యాలయంలో వాచ్మెన్ లేక ఇక్కట్లు




**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి( సెప్టెంబర్ 1 ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా :** ఆందోల్ కస్తూర్బా గాంధీ హాస్టల్లో గేటు దగ్గర వాచ్మెన్ లేదు, ఆదివారం వచ్చిందంటే విద్యార్థి తల్లిదండ్రులు, వాళ్ల పిల్లల దగ్గరికి చూడడానికి వస్తుంటారు, పిల్లలకు అన్ని సౌకర్యాలు ఉన్నాయనే ఉద్దేశంతోనే మా పిల్లలను హాస్టల్ లో చేర్పించామని, విద్యార్థినుల తల్లిదండ్రులు అంటున్నారు, కానీ ఇక్కడ గేటు దగ్గర వాచ్మెన్ కనబడడం లేదు, ఎవరైనా బయట వ్యక్తులు వచ్చి మా పిల్లలను తీసుకొని పోతే ఎవరి బాధ్యులని వారు తమ ఆవేదన వ్యక్తం చేశారు, కస్తూర్బా గాంధీ విద్యాలయం హాస్టల్ ప్రిన్సిపల్ వెంటనే గేటు దగ్గర వాచ్మెన్ ను పెట్టాలని పిల్లల తల్లిదండ్రులు అంటున్నారు, ఇక్కడ వాచ్మెన్ను పెట్టని యెడల,మాపిల్లలకు ఏమైనా జరిగిన, ప్రిన్సిపాల్ పూర్తిబాధ్యత వహించాలని వారు అన్నారు, సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండి పిల్లలకు డెంగు, మలేరియా, విష జ్వరాల బారిన పడకుండా తగు జాగ్రత్తలు పిల్లలకు సూచించాలని పిల్లల తల్లిదండ్రులు కోరుతున్నారు....

## ఉస్మానియా విశ్వవిద్యాలయం, యు సి @ & ఎస్ ఎస్,బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్పర్సన్గా : ప్రొఫెసర్ బి. లావణ్య

హైదరాబాద్, సెప్టెంబర్ 1(భారత్ సమాచార్)ఉస్మానియా విశ్వవిద్యాలయం, చరిత్ర విభాగం, యు సి ఏ & ఎస్ ఎస్,బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్పర్సన్గా చరిత్ర విభాగం నుండి ప్రొఫెసర్ బి. లావణ్య నియమితులయ్యారు. మరొక క్రమంలో, డైరెక్టరేట్ ఆఫ్ అడ్మిషన్, .ఓ . యు జాయింట్ డైరెక్టర్ డాక్టర్ మొహమ్మద్ అఖ్తర్ అలీ పదవీకాలాన్ని పొడిగించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం గౌరవనీయ వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ కుమార్ మోలుగారం నుండి ఇద్దరు అధ్యాపక సభ్యులకు అధికారిక నియామక ఉత్తర్వులు అందాయి.

ఉస్మానియా యూనివర్సిటీ అడ్మిషన్ డైరెక్టరేట్ సోమవారం లో జ్యాయెంటెడ్ డైరెక్టర్ గా కొనసాగడానికి నాకు పొడిగింపు ఇచ్చినందుకు చాలా ధన్యవాదాలు తెలిపినారు

# బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే కార్యక్రమం.




**రాజన్న సిరిసిల్ల జిల్లా, సెప్టెంబర్ 1 (ప్రజాబలం ప్రతినిధి)**లిగ్రీవెన్స్ డే కార్యక్రమంలో 32 ఫిర్యాదులు స్వీకరణ:జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ మహేష్. బి.గితే ఐపీఎస్., తెలిపారు,ఈరోజు నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 32 ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.....

ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

# సింగూర్ కు తగ్గని వరద ఉధృతి
## ఇన్ ఫ్లో 76736, క్యూసెక్కులు
## కొన్యాల వంతెన పైనుంచి వరద నీరు


సింగూరు ప్రాజెక్టు దృశ్యం

**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి సెప్టెంబర్ 01 (ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా :** ఉమ్మడి మెదక్ జిల్లాలోని అతిపెద్ద ప్రాజెక్టు అయినా బాగారెడ్డి సింగూరు ప్రాజెక్టుకు వరద ఉధృతి తగ్గడం లేదు, ప్రాజెక్టుకు ఎగువన ఉన్న కర్ణాటక మహారాష్ట్ర ప్రాంతాల నుంచి భారీగా వరద నీరు సింగూరు ప్రాజెక్టులోకి వచ్చి చేరుతుంది, ఆదివారం సాయంత్రం 6 గంటల వరకు, ప్రాజెక్టులోకి ఇన్ ఫ్లో 76736, క్యూసెక్కులు ఔట్ ఫ్లో 76088, క్యూసెక్కులుగా నమోదయింది, ప్రాజెక్టులోకి నీటి వరద ఉధృతంగా వస్తుండడంతో, ప్రాజెక్టు 7, గేట్లు ఎత్తి నీటిని దిగువకు వదులుతున్నారు, మంజీరా జలాశయం వద్ద, ఆరు గేట్లు ఎత్తి ఘనపురం ఆనకట్టకు వదులుతుండడంతో, మంజీరా నది ఉప్పొంగి ప్రవహిస్తోంది, చౌటకూర్ సమీపంలోని మాజీ రా నదిపై కొన్యాల వద్ద నిర్మించిన వంతెన పై నుంచి వరద నీరు ప్రవహిస్తుంది, దీంతో చౌటకూర్, ఆందోల్, హత్నూర, మండలాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి, ఇదిలా ఉండగా మంజీర నది తీరా ప్రాంతా శివారు భూముల్లో సాగవుతున్న పంటలు నీటమునిగాయి....

# పారిశుద్య కార్మికులకు ప్రత్యేక ఆరోగ్య శిబిరం



**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి సెప్టెంబర్ 1** రాష్ట్ర మున్సిపల్ శాఖ ఆదేశాల మేరకు 100 రోజుల ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ ఆదేశాల మేరకు సోమవారం పాత మున్సిపల్ కార్యాలయంలో పారిశుధ్య కార్మికులకు ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి డిప్యూటీ డీఎంఅండ్ హెచ్ వో చందు, మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి లు హాజరు అయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎండ, వాన, చలి అని లేకుండా నిరంతరం మున్సిపల్ ప్రజల ప్రాణాలను కాపాడుతున్న వారు పారిశుధ్య కార్మికులు అని, వారికి ఎటువంటి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా, వారి ఆరోగ్య రీత్యా ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్ళాలని పలు సూచనలు చేశారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల అవగాహన కలిగి ఉండాలని సమగ్ర వ్యాధి నిర్ధారణ




పరీక్షలు హెచ్ఐవి, హెపటైటిస్ బి, టి బి, షుగర్ పరీక్షలు విధిగా ప్రతి ఒక్కరూ చేసుకోవాలని,సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని బీపీ,షుగర్ మందులు ప్రభుత్వం అందించే మందులనే వాడాలని తద్వారా ఆర్థికంగా భారం తగ్గించుకోవచ్చు అని మలేరియా,డెంగ్యూ,చికెన్ గునియా మొదలగు వ్యాధులు వ్యాపించు విధానం తీసుకోవలసిన జాగ్రత్తల గురించి,వ్యక్తిగత పరిశుభ్రత,పరిసరాల పరిశుభ్రత, ప్రత్యేకత గురించి వారు వివరించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వరుణ, వైద్యులు చందన, ఫార్హనోద్దిన్ మహాముత పటేల్, సంధ్య రాణి, ఝాన్సీ, మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్లు మహేష్, సదానందం, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి పంజాల ప్రతాప్ గౌడ్, సూపర్ వైజర్లు అరుణ, సదానందం, ఆరోగ్య శాఖ సిబ్బంది రామకృష్ణ, నరేందర్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.

# వేములవాడలో మహా గర్జన సన్నాహక సదస్సు.
## ముఖ్యఅతిథిగా హాజరైన పద్మశ్రీ మందకృష్ణ మాదిగ.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం),** సోమవారం రోజున వేములవాడ పట్టణంలోని భీమేశ్వర గార్డెన్లో మహాగర్జన సన్నాక సదస్సు జరిగింది. సడిమెల శోభారాణి వికలాంగుల హక్కుల పోరాట కమిటీ జిల్లా కన్వీనర్ ఆధ్వర్యంలో నిర్వహించిన సన్నాహక సదస్సుకు ముఖ్యఅతిథిగా పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పాల్గొని వికలాంగులకు పెన్షన్ 6000/- వృద్ధులకు, వితంతువులకు, ఒంటరి మహిళలకు, నేత కార్మికులకు, గీత కార్మికులకు, బీడీ కార్మికులకు, డయాలసిస్ రోగులకు పెన్షన్ 4000 ఇవ్వాలని, కండరాల క్షీణత కలిగిన వారికి నెలకు 15000 ఇవ్వాలని గతంలో కోరడం జరిగిందన్నారు. తెలంగాణ శాసనసభ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే తప్పకుండా పెన్షన్ పెంచుతామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే 20 నెలలు గడుస్తున్న పెన్షన్లు పెంచకుండా నేటికీ 40 లక్షల పెన్షన్ దారులను మోసం చేస్తున్నారని, ఎన్నికల సమయంలో హామీ ఇచ్చి మాట తప్పుతున్న కాంగ్రెస్ పార్టీని నిందించవలసిన ప్రతిపక్ష నేత కేసీఆర్ మౌనంగా ఉంటున్నాడు అంటే దొరకు పెన్షన్ దారుల సమస్యలు అక్కర్లేదన్నట్లు ఫామ్ హౌస్ లో ఉంటూ కేసీఆర్ దొంగ వ్యవహారాన్ని 40 లక్షల పెన్షన్ దారులు గమనిస్తున్నారని అన్నారు. హైదరాబాదులో నిర్వహించే మహాగర్జన సభలో వేములవాడ నియోజక వర్గం నుండి పెన్షన్ దారులందరూ పెద్ద ఎత్తున పాల్గొని ప్రభుత్వాన్ని నిలదీసి మరి ఇచ్చిన మాటను నిలబెట్టుకునే విధంగా మహాగర్జన సభను విజయవంతం చేయవలసిందిగా ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పుట్ట రవి మాదిగ, ఖానాపురం లక్ష్మణ్ మాదిగ, గుండా తామస్ మాదిగ, ఆవు నూరి ప్రభాకర్ మాదిగ, ఎనుగందుల బిక్షపతి మాదిగ, జింక శ్రీధర్ మాదిగ, సామర్ల ప్రతాప్ మాదిగ, సాహిత్య, దేవ రాములు, దెయ్యాల నారాయణ మాదిగ, వికలాంగులు, వితంతువులు, బీడీ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కాళేశ్వరం నీళ్లతో ఆనాడు తెలంగాణ కలకలలాడింది.
## వేములవాడలో గోదావరి నది జలాలతో తెలంగాణ తల్లికి జలాభిషేకం.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టుతో వేల ఎకరాలకు సాగునీరు అందించి, రైతన్న ముఖంలో సంతోషాన్ని నింపిన కేసీఆర్ పై కాళేశ్వరం కమిషన్ విచారణ పేరిట తప్పుడు నోటీసులు పంపిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంకు త్వరలోనే తగిన గుణపాఠం చెప్తామని బీఆర్ఎస్ విద్యార్థి, యువజన విభాగం నాయకులు పేర్కొన్నారు. బి ఆర్ ఎస్ ఆధ్వర్యంలో వేములవాడ పట్టణంలోని తెలంగాణ చౌక్ లో తెలంగాణ తల్లి విగ్రహానికి కాళేశ్వరం నది జలాలతో జలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బి.ఆర్.ఎస్ శ్రేణులు మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టుతో వేల ఎకరాలకు సాగునీరు అందించిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ది అని, 60 సంవత్సరాల కాంగ్రెస్ ప్రభుత్వంలో తెలంగాణ ప్రజలు వ్యవసాయానికి, త్రాగునీటికి, సాగునీరు లేక దుబాయ్, బొంబాయి, బొగ్గు బాయిలకు వెళ్లిన రోజులు ఇప్పటికీ తెలంగాణ ప్రజలు మర్చిపోలేక ఉన్నారని, రైతుల సమస్యకు పూర్తి పరిష్కారమని ఆలోచన చేసి కాళేశ్వరం ప్రాజెక్టు కట్టడం జరిగిందని, కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా ఎన్నో లక్షల ఎకరాలు సాగులోకి వచ్చాయని, ఈ ఘనత కేసిఆర్ ది అని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ సీనియర్ నాయకులు వెంగళ, శ్రీకాంత్ గౌడ్, టిఆర్ఎస్ యువజన విభాగం నియోజకవర్గ ఇంచార్జ్ ఈర్లపల్లి రాజు, వేములవాడ మాజీ సెస్ డైరెక్టర్ రామతీర్థపు రాజు, మాజీ కౌన్సిలర్లు నిమ్మిశెట్టి విజయ్, నీరటి మల్లేశం, పోతూ అనిల్ కుమార్, కొమిర వెంకట సాయి, మంతె సందీప్, ప్రేమ్ చారి, పర్వేజ్, అంజాద్ భాషా, ఉమర్, మహమ్మద్ వకీల్, మేడిపల్లి రాజు, ఆదిత్య, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎస్ రద్దు చేయాలి
## అఖిల భారత ఉద్యోగ సంఘాల సమాఖ్య రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డా.ఎస్ ఓదెలు కుమార్



**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి సెప్టెంబరు ఒకటి** రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సిపిఎస్ పెన్షన్ ను రద్దు చేయాలని అఖిల భారత ఉద్యోగ సంఘాల సమాఖ్య రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డా.ఎస్.ఓదెలు కుమార్ అన్నారు. జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది భోజన విరామ సమయంలో నల్లబ్యాడ్జీలను ధరించి కళాశాల ఎదుట నిరసన వ్యక్తం చేశారు. సిపిఎస్ పెన్షన్ ను వెంటనే రద్దుచేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా అఖిల భారత ఉద్యోగ సంఘాల సమాఖ్య రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డా. ఎస్. ఓదెలు కుమార్ మాట్లాడుతూ సిపిఎస్ ను వెంటనే రద్దు చేసి, ఓ పి ఎస్ ను పునరుద్ధరణ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.బి. రమేష్, స్టాఫ్ సెక్రెటరీ జి. గణేష్, అకాడమిక్ కో-ఆర్డినేటర్ డా.కే రాజేంద్రం, మహిళా స్టాఫ్ సెక్రెటరీ డా. కే. మాధవి, ఉమాకిరణ్, రాజకుమార్, కిరణ్ కుమార్, డా. ఎంబాడి రవి, ఎల్. రవీందర్, పి. శ్రీనివాస్ రెడ్డి, తిరుపతి, రఘు, మహేందర్, ప్రశాంతి, శ్రీలత, గౌరమ్మ, రమాదేవి, పి. సుష్మా, పి. రవి ప్రకాశ్, ప్రశాంత్, శివకృష్ణ, సాయికుమార్, అరుణ్ రాజ్, శ్రీనివాస్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# మృత్యువును జయించిన కూలీ

నిర్మల్ ఖానాపూర్ మండలంలోని గోదావరి పరిసర ప్రాంతలోకి ఎవరు వెళ్ళకూడదని జిల్లా కలెక్టర్ అభిలాష్ అభినవ్, జిల్లా ఎస్పీ జానకి షర్మిల ఆదేశాల మేరకు ఖానాపూర్ సి ఐ అజయ్ ప్రజలకు హెచ్చరికలు జారిచేసిన అవి ఏమాత్రం పట్టించుకోవడం లేదు.. ఖానాపూర్ మండలం బాదన్ కుర్తి గ్రామానికి చెందిన ఓ కూలి ఉగ్రరూపంలో ఉన్న గోదావరి నదిలో పడి కొట్టుకపోయినా, చివరికి ఎలాగోలా బయట పడ్డాడు.. ×నిర్మల్ జిల్లా కడెం మండలం లోని ధర్మాజిపేట్ గ్రామానికి× చెందిన మాదస్తు మల్లయ్య గత 20 సంవత్సరాల క్రితం ఖానాపూర్ మండలం లోని బాధనకుర్తి గ్రామానికి కూలి పనికోసం వలస వచ్చి ఈ గ్రామంలో నివాసం వుంటున్నాడు. మల్లయ్య గ్రామానికి పక్కన ఉన్న గోదావరి మేకల రేవు, స్మశాన వాటిక ప్రాంతంలో గోదావరి నదిని చూడటానికి వెళ్లిన ఆయన ప్రమాదవస్తు ఉధృతంగా ప్రవహిస్తున్న నదిలో పడి ఆ ప్రవాహానికి కొట్టుకు పోయాడు.. అక్కడే వున్న కొందరు ఆయనను ఒడ్డుక రా అని కేకలు వేయగా, గోదావరి ప్రవాహానికి కొట్టుకపోతున్న ఆయన నది మలుపు ప్రాంతంలో ఒడ్డు ప్రాంతానికి చేరుకున్నాడు. ఎట్టకేలకు ఒడ్డుకు చేరుకొని మృత్యువుని జయించాడు....

# వేములవాడ లో యూరియా కొరత.

## యూరియా కోసం లైన్లో నిలుచున్న రైతన్నల బాధలను చూసి నిరసన చేపట్టిన బీ ఆర్ఎస్ శ్రేణులు.



వేములవాడ టౌన్, ( ప్రజాబలం ), సోమవారం రోజున రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో యూరియా కోసం రైతన్నలు ఉదయం నుంచి భారీగా క్యూ కట్టారు. గత కొన్ని రోజులుగా యూరియా కోసం ఇబ్బందులు పడుతున్నామని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చొరవ తీసుకొని రైతులకు యూరియా కొరత లేకుండా చూడాలని రైతన్నలు వేడుకుంటున్నారు. వేములవాడ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం సమీపంలో పలు ఫర్టిలైజర్ షాప్ లో వద్ద రైతన్నలు క్యూలైన్లో గంటల తరబడి యూరియా కోసం వేచి చూసిన సందర్భం కనబడింది. వేములవాడ పట్టణ మరియు రూరల్ రైతులు క్యూ లైన్ లో ఉండి నీరసపడిన మహిళా రైతులకు బి ఆర్ ఎస్ శ్రేణులు వాటర్ బాటిల్స్ అందించి రైతులకు సంఘీభావంగా రైతుల పక్షాన, బి ఆర్ ఎస్ శ్రేణులు నిరసన చేశారు. సంఘటన స్థలానికి వేములవాడ పట్టణ పోలీసులు చేరుకొని బి ఆర్ సి శ్రేణులను సముదాయించారు. ఈ ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ కౌన్సిలర్ నిమశెట్టి విజయ్, మాజీ వేములవాడ సెక్స్ డైరెక్టర్ రామతీర్థపు రాజులు మాట్లాడుతూ రైతులకు ఇందిరమ్మ రాజ్యం తెస్తానని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రైతులు ఏ గోసపడ్డారో ఆ విధంగానే నీళ్ల కోసం, కరెంటు కోసం, ఇప్పుడు యూరియా కోసం ఆనాటి రోజులు తెచ్చాడని ఎద్దేవా చేశారు. రైతు ఏడ్చిన రాజ్యం, ఎద్దు ఏడ్చిన ఏవుసం వల్ల ప్రభుత్వం ఎక్కువ కాలం నిలబడదని విమర్శించారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, స్థానిక కాంగ్రెస్ నాయకులు లైన్లో నిలుచున్న వ్యక్తులు రైతులు కారని, కావాలని చేస్తున్నారని మాట్లాడడం సిగ్గుచేటు అని, కండ్లు ఉండి చూడలేని స్థితిలో కాంగ్రెస్ పార్టీ ఉందని అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో యూరియా కొరత లేదని అజ్ఞానంతో మాట్లాడుతున్నారని విమర్శించారు. మొన్న స్థానిక ఎమ్మెల్యే స్వంత గ్రామం రుద్రంగిలో, నిన్న మొన్న చందుర్తిలో, ఎల్లారెడ్డిపేటలో, సోమవారం రోజున వేములవాడ నియోజకవర్గ కేంద్రంలో యూరియా కోసం బారులు తీరారని, క్యూలైన్లో నిల్చున్న రైతులే స్వయాన 10 ఏళ్లలో ఎప్పుడు క్యూలో నిల్చోలేదని అంటున్నారని తెలిపారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం యూరియా కొరత సృష్టించి రైతులను అరికోస పెడుతున్నారని మండిపడ్డారు. ఇకనైనా ప్రభుత్వం మేల్కొని సకాలంలో రైతులకు యూరియా సర్వాలు చేయాలని బి ఆర్ ఎస్ పార్టీ తరపున డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గోస్కుల రవి, సీనియర్ నాయకులు ఈర్లపల్లి రాజు, మారం కుమార్, వెంగళ శ్రీకాంత్ గౌడ్, నీరటి మల్లేశం, సయ్యద్ అమ్జద్ పాషా, మంతె సందీప్, అసద్, పోతు అనిల్ కుమార్, షాహిద్, కొమిర వెంకట సాయి, ఉమర్, రాజు తదితర బి ఆర్ ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా కూతురు శారీ ఫంక్షన్ చేయలేదని మనస్థాపంతో తల్లి ఆత్మహత్య.



ఎల్లారెడ్డిపేట, ( ప్రజాబలం ), తన కూతురు శారీ ఫంక్షన్ ఘనంగా చేయకుండా గృహప్రవేశం ఘనంగా చేశాడని క్షణికావేశంలో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన ఎల్లారెడ్డిపేట మండలం గొల్లపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. ఎల్లారెడ్డిపేట ఎస్సై రాహుల్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం ఏనుగందుల భాస్కర్ కు సిరిసిల్ల పట్టణానికి చెందిన లావణ్య తో (40)2010 సంవత్సరంలో వివాహం జరిపించారు. వారికి కూతురు సాన్వి (13) కుమారుడు రిషిక్ జన్మించారు. ఇదే నెలలో జరిగిన సాన్వి సారీ ఫంక్షన్ కు ఘనంగా చేద్దామని లావణ్య తన భర్త భాస్కర్ తో చెప్పగా నూతన గృహప్రవేశ కార్యక్రమం ఉన్నందున, దాన్ని ఘనంగా చేద్దామని భార్యతో చెప్పాడు. శాన్వి సారీ ఫంక్షన్ చిన్నగా చేసి గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా జరిపించాడు. దీంతో మనస్థాపం చెందిన లావణ్య కుటుంబ సభ్యులతో మాట్లాడడం మానేసింది. భాస్కర్ శనివారం మధ్యాహ్నం భోజనం చేసి ఎప్పటిలాగే తను నిర్వహిస్తున్న షాప్ కు వెళ్ళిపోయాడు. సాయంత్రం స్కూల్ నుండి ఇంటికి వచ్చిన శాన్వి, రిషిక్ తమ తల్లిదండ్రులు ఉంటున్న గదికి తాళం వేసి ఉండడం చూసి పిలిచారు. ఎలాంటి స్పందన రాకపోవడంతో భాస్కర్ కు సమాచారం అందించగా ఇంటికి చేరుకున్నాడు. బయట నుంచి అద్దం పగలగొట్టి లోపల చూడగా అప్పటికే ఫ్యాన్ కు ఉరివేసుకొని వేలాడుతుంది. వెంటనే తలుపు గడియ తీసి లావణ్యను దింపేసరికి మృతి చెంది ఉంది. మృతురాలి తల్లి వడిమెట్ల శ్యామల పోలీస్ స్టేషన్లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాహుల్ రెడ్డి తెలిపారు.

# విద్యుత్ షాక్ తో పాడి గేదె మృతి, నష్టపరిహారం అందించిన సెస్ డైరెక్టర్.



బోయినపల్లి, ( ప్రజాబలం ), సోమవారం రోజున రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం కోరెం గ్రామానికి చెందిన రోమాల అంజయ్య అనే రైతుకు సంబంధించిన పాడి గేదే నెల రోజుల క్రితం విద్యుత్ ట్రాన్స్ఫారం వద్ద షార్ట్ సర్క్యూట్ తో మృతి చెందడం జరిగింది. ఇట్టి పాడి గేదె మృతికి గాను పంచనామ ధ్రువ పత్రం తీసుకొని విద్యుత్ శాఖ నిబంధనల ప్రకారం మృతి చెందిన పాడి గేదకు నష్టపరిహారం కింద రోమల అంజయ్య అనే రైతుకు 40,000/- రూపాయల చెక్కును అందజేయడం జరిగిందని బోయినపల్లి సెస్ డైరెక్టర్ కొట్టే పెళ్లి సుధాకర్ తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా సెస్ డైరెక్టర్ మాట్లాడుతూ విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ల వద్ద కానీ విద్యుత్ వైర్లు ఉన్న వద్ద కానీ, స్తంభాల పక్క గాని పశువులను కట్టి వేయరాదని, రైతులు నష్టం జరగకముందే జాగ్రత్తగా ఉండాలని బోయినపల్లి మండల రైతులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కోరేం సొసైటీ చైర్మన్ తీపి రెడ్డి కిషన్ రెడ్డి, నాయకులు గడ్డం తిరుపతిరెడ్డి, డబ్బు వెంకట్ రెడ్డి, తిరుపతి రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## మాదాపూర్ లోని ఫిజిక్స్ వాలా కాలేజీ లో విద్యార్థుల ఆందోళన

హైదరాబాద్ మాదాపూర్ లోని ఫిజిక్స్ వాలా కాలేజీ లో విద్యార్థులు ఆందోళనకు దిగారు. గత నెల రోజులుగా ఫుడ్ పాయిజాన్ అయిన పట్టించుకోవడం లేదని విద్యార్థుల ఆవేదన. ఇప్పటికే పలువురికి హాస్పిటల్ లో ట్రీట్మెంట్ తీసుకుంటున్నారు. ఈ విషయాల్నీ కాలేజీ యాజమాన్యం గొప్యంగా ఉంచుతోంది. మాదాపూర్ లోని హాస్టల్ క్యాంపస్ లో నవ తెలంగాణ విద్యార్థి సంఘం ఆందోళనకు దిగింది. ఆగష్టు 13న సెకండ్ ఇయర్ విద్యార్థి వీరేందర్ వాంతులు, వీరేచనలతో ట్రీట్మెంట్ పొందెతూ మృతి చెందాడు. విరేందర్ మహారాష్ట్ర కు చెందిన విద్యార్థి. మరో విద్యార్థి సూర్య సైతం సూసైడ్ చేసుకొని మృతి చెందాడు. ఫుడ్ లో జంతువుల దంతాలువచ్చిన పట్టించివడం లేదని విద్యార్థుల ఆవేదన.ఫిజిక్స్ వాలా కాలేజీ పై వెంటనే చర్యలు తీసుకోవాలి విద్యార్థుల, విద్యార్థి సంఘాల డిమాండ్. ఒక రోజు వండిన ఆహారం మరో రోజు కూడా వడ్డిస్తున్నారని ఆరోపించారు.

## ఆదిని విమర్శించే స్థాయి బిఆర్ఎస్ నేతలకు లేదు.

## వేములవాడ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్.



వేములవాడ టౌన్, ( ప్రజాబలం ), వేములవాడ నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి బి ఆర్ ఎస్ నేతలకు కనిపించడం లేదు అని, 10 సంవత్సరాలలో జరగని అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజలకు అందిస్తున్న తమ నేత వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చేస్తున్న అభివృద్ధి పనులను చూసి ఓర్వలేక విపరీత ఆరోపణలు చేస్తున్నారని, వేములవాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్ విమర్శించారు, వేములవాడ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వేములవాడ డివిజన్ అధ్యక్షుడు సాగర వెంకటస్వామి, వేములవాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్ తో కలిసి ఆయన మాట్లాడుతూ కనీసం వార్డు మెంబర్ గా కూడా గెలుపొందని వ్యక్తులు చౌక బారు ఆరోపణలు చేస్తుంటే కాంగ్రెస్ పార్టీ చూస్తూ ఊరుకోదు అని హెచ్చరించారు. వేములవాడలో జరుగుతున్న అభివృద్ధిపై ఎమ్మెల్యే మాట్లాడాలని డిమాండ్ చేస్తున్న గులాబీ నేతలకు అభివృద్ధి కనిపించడం లేదా అని ఆయన ఎదురు ప్రశ్నించారు. మరోసారి ఇలాంటి ఆరోపణలు చేస్తే ఊరుకోమని ఆయన తీవ్రంగా హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో సంఘ స్వామి యాదవ్, తోట రాజు, జగదంబ గణేష్, పులి రాంబాబు గౌడ్, కట్కూరి శ్రీనివాస్, ముప్పిడి శ్రీధర్, పుల్కం రాజు, సాయిని అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

# 4 మోకాలు మార్పిడి ఆపరేషన్లు నిర్వహించిన వేములవాడ ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు.

## ఆసుపత్రి డాక్టర్లను అభినందించిన ప్రభుత్వ విప్.



వేములవాడ టౌన్,( ప్రజాబలం ), వేములవాడ పట్టణంలోని ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిలో ఒకేరోజు నలుగురికి మోకాలు మార్పిడి ఆపరేషన్లను వైద్యులు దిగ్విజయంగా పూర్తి చేశారు. వేములవాడ ప్రాంతీయ ఆసుపత్రిలో ఇప్పటివరకు 48 మంది కి మోకాలు మార్పిడి ఆపరేషన్లు నిర్వహించామని, మోకాలు మార్పిడి ఆపరేషన్లకు వేములవాడ ప్రాంత ప్రజలే కాకుండా ఇతర ప్రాంతాల నుంచి కూడా ఈ ఆపరేషన్ల కోసం వేములవాడ ప్రాంతీయ ఆసుపత్రికి వస్తున్నారని, దాదాపు ఇంకా 100 మంది ఆపరేషన్ల కోసం ఎదురుచూస్తున్నారని, ఇకనుండి క్రమం తప్పకుండా ప్రతి వారం మోకాలు మార్పిడి ఆపరేషన్లు చేయడం జరుగుతుందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు తెలిపారు.

ప్రాంతీయ ప్రభుత్వ ఆసుపత్రిలో ఒకేరోజు నలుగురికి మోకాలు మార్పిడి ఆపరేషన్లు నిర్వహించిన ప్రభుత్వ డాక్టర్లను వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అభినందించారు. రాబోవు కాలంలో వేములవాడ నియోజకవర్గ ప్రజలకు అన్ని రకాల వైద్య సదుపాయాలు అందుబాటులోకి తీసుకురావడానికి సాయశక్తుల కృషి చేస్తానని, వేములవాడ నియోజకవర్గ ప్రజలు ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రి సేవలను వినియోగించుకోవాలని ఆయన కోరారు.

# ఎన్టీఆర్ నగర్లో వరసిద్ధి వినాయక యూత్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు



కూకట్ పల్లి (ప్రజాబలం) సెప్టెంబర్ 01: ఎన్టీఆర్ నగర్ హనుమాన్ దేవాలయం వద్ద వరసిద్ధి వినాయక యూత్ ఆధ్వర్యంలో సోమవారం ప్రత్యేక పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన మహేందర్ గౌడ్ ఆధ్వర్యంలో వినాయకుడికి ప్రత్యేక పూజలు, హారతులు నిర్వహించగా అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు స్థానిక భక్తులు ఈ వేడుకలో విస్తృతంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యత, భక్తి భావాలను పెంపొందించడంలో ఎంతో కీలకమని అన్నారు. యూత్ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## హిందు సేన యూత్ అసోసియేషన్ గణేష్ కమిటీ ఆహ్వానం మేరకు గణనాధుని దర్శించుకున్న...

## -బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి



కూకట్పల్లి (ప్రజాబలం) సెప్టెంబర్ 01:కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట్ డివిజన్ మూస్కీపేట్ లో హిందు సేన యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా ముఖ్య అతిథిగా "హిందు సేన" యూత్ అసోసియేషన్ గణేష్ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు పూజా కార్యక్రమంలో పాల్గొన్న. బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి, రాష్ట్ర కార్మిక నాయకుడు రవి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్య అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని గణనాధుని కోరడం జరిగింది.అలాగే తగు జాగ్రత్తలు తీసుకుంటూ నిమజ్జనం చేసుకొన వలసిందిగా సూచించడం జరిగింది.ఈ కార్యక్రమంలో హిందు సేన యూత్ అసోసియేషన్ కమిటీ సభ్యులు, అమీర్, జగదీష్, సాయి, సతీష్ , కమిటీ సభ్యులు కలిసి శాలవతో సత్కరించి ఆహ్వానం పలికారు.ఈ కార్యక్రమంలో అనిల్ సుదర్శన్, జగన్, కిరణ్, కాలనీ వాసులు, కమిటీ సభ్యులు, భక్తులు, తదితరులు పాల్గొనడం జరిగింది.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com